


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM




విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

28-6-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 148, పేజీలు : 12 వెల : 6.50

చదువులే పిల్లలకు మనం ఇవ్వగలిగే ఆస్తి..
చదువులకు చేసే ఖర్చంతా రాష్ట్రంలోని పిల్లల భవిష్యత్తుకు పెట్టుబడే..
పిల్లలను మీరు బడులకు పంపండి.. వారిని చదివించే బాధ్యత నాది.. - మీ ముఖ్యమంత్రి

వరుసగా నాలుగో ఏడాది... 2022-23 విద్యా సంవత్సరానికి..

## జగనన్న అమ్మ ఒడి

...బతుకులు మార్చే గుడి

10 రోజులపాటు పండుగ వాతావరణంలో రాష్ట్రవ్యాప్తంగా 42,61,965 మంది తల్లుల ఖాతాల్లో రూ. 6,392.94 కోట్లు జమ..
తద్వారా1 నుండి ఇంటర్ వరకు చదువుతున్న 83,15,341 మంది విద్యార్థులకు లబ్ధి ..
నేడే పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం లో బటన్ నొక్కి జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి..

1
పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ఏటా రూ.15,000 ఆర్థిక సాయం.. 1 నుండి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా జమ..

2
నేడు అందిస్తున్న రూ.6,392.94 కోట్లతో కలిపి ఇప్పటివరకు కేవలం "జగనన్న అమ్మఒడి" అనే ఈ పథకం క్రింద మాత్రమే జగనన్న ప్రభుత్వం అందించిన లబ్ధి రూ.26,067.28 కోట్లు..



3
పేదరికమే అర్హతగా కుల, మత, ప్రాంత, పార్టీ, వర్గాలకు అతీతంగా ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్, ఏ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకైనా పారదర్శకంగా, లంచాలకు, వివక్షకు తావులేకుండా నూటికి నూరు శాతం సంతృప్త స్థాయిలో లబ్ధి..

4
అదే రాష్ట్ర బడ్జెట్, అదే అధికార యంత్రాంగం.. మారిందల్లా పాలకుడే.. నాయకుడు చిత్తశుద్ధి కలవాడైతే పాలన ఎంత మెరుగ్గా ఉంటుందో నిరూపిస్తూ.. ఒక్క విద్యా రంగంలో కేవలం ఆ విద్యా సంస్కరణలపై మాత్రమే జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో చేసిన వ్యయం అక్షరాలా రూ. 66,722.36 కోట్లు..

5
పాఠశాలల్లో డ్రాపౌట్స్ సంఖ్యను గణనీయంగా తగ్గించాలనే మంచి ఉద్దేశ్యంతో అమ్మ ఒడి పథకానికి కనీసం 75% అటెండెన్స్ ఉండేలా నిబంధన.. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపి, కనీసం 75% హాజరు ఉండేలా తల్లులు బాధ్యత తీసుకోవాలి.. అప్పుడే విద్యా రంగంలో మన ప్రభుత్వం అమలు చేస్తున్న మంచి కార్యక్రమాల లక్ష్యం నెరవేరుతుంది..

6
2018లో ప్రాథమిక విద్యా స్థాయిలో జీఈఆర్ జాతీయ సగటు 99.21 శాతంగా ఉంటే ఆంధ్రప్రదేశ్ లో ఇది 84.48 శాతానికి పరిమితమైన దుస్థితి.. అప్పుడు దేశంలోని 29 రాష్ట్రాలలో అట్టడుగు స్థానం మనది.. అయితే నాలుగేళ్లలో జగనన్న ప్రభుత్వం విద్యారంగంలో తెచ్చిన సంస్కరణల వల్ల 84.48 శాతంగా ఉన్న జీఈఆర్ 100.8 శాతానికి చేరింది. 10 -12వ తరగతిలో ఉత్తీర్ణత సాధించని వారు తిరిగి క్లాసులకు అటెండ్ అయ్యే అవకాశం కల్పిస్తూ వారికి సైతం అమ్మఒడి అందించేందుకు నిర్ణయం.. తద్వారా జీఈఆర్ మరింత మెరుగుపడే అవకాశం..

మన బడి "నాడు-నేడు" ద్వారా కల్పిస్తున్న సౌకర్యాలు చిరకాలం విద్యార్థులకు అందాలన్న తపనతో... A stitch in time saves nine - అన్న సామెతను స్ఫూర్తిగా తీసుకొని ఏవైనా చిన్న రిపేర్లు సమయానికి వెంటనే పట్టించుకోకపోతే మరింత పెద్దవై కల్పించిన మంచి సౌకర్యాలు పనికిరాకుండా పోతాయని, ఆ పరిస్థితి రాకుండా అప్పటికప్పుడే సరిచేయాలనే సదుద్దేశ్యంతో అమ్మ ఒడి నిధుల నుండి నాడు-నేడులో అభివృద్ధి చెందిన ఆ తల్లుల పిల్లలు వెళ్లే స్కూళ్ల బాగుకోసం "స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్" (SMF) కు రూ.1,000 జమ చేస్తున్నాం..





స్కూళ్లలో మంచి టాయిలెట్స్ లేక ఆడపిల్లలు బడులు మానేసే దుస్థితి మారుస్తూ.. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్యానికి పెద్దపీట వేస్తూ "నాడు-నేడు" ద్వారా నిర్మించిన బాలికల ప్రత్యేక టాయిలెట్‌లు, ఇతర టాయిలెట్ల మెయింటెనెన్స్ కొరకు.. డ్రాపౌట్స్‌ను తగ్గించడంతో పాటు విద్యార్థినీ, విద్యార్థుల ఆత్మ గౌరవం నిలబెట్టాలనే మంచి ఉద్దేశ్యంతో అమ్మ ఒడి పథకం నిధుల నుండి మన పిల్లలు చదివే మన బడుల "టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్" (TMF) కు రూ.1,000 జమ చేస్తున్నాం.. ఈ టాయిలెట్లు ఎప్పుడూ ఇదే విధంగా మెయింటెన్ అయ్యేలా ఉండాలన్న తపనతో..

..నిర్వహణలో ఏవైనా లోపాలుంటే హక్కుగా అడిగే పరిస్థితులను తల్లులకు కల్పిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో జవాబుదారీతనం పెరిగేలా "స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్", "టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్"ల నిర్వహణ బాధ్యత కూడా హెడ్ మాస్టర్లు, పేరెంట్స్ కమిటీలకే అప్పగింత..

"జగనన్న అమ్మ ఒడి" లబ్ధి అందుకోవడంలో ఏమైనా ఇబ్బందులుంటే
జగనన్నకు చెబుదాం
1902
టోల్ ఫ్రీ నంబర్

మరిన్ని వివరాల కోసం త్రిప్పి చూడండి →

దేశానికే దిక్సూచిగా విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు అమలు చేస్తున్న జగనన్న ప్రభుత్వం.. / శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నాలుగో విడత "జగనన్న అమ్మ ఒడి" నిధులను విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని 28 జూన్, 2023 ఉదయం 10 గంటలకు కురుపాంలో బటన్ నొక్కి ప్రారంభిస్తారు.ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# దేశంలో ఎక్కడా లేని విధంగా, దేశానికే దిక్సూచిగా విద్యారంగంలో జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మక సంస్కరణలు..



## కార్పొరేట్ స్కూళ్లే ప్రభుత్వ బడులతో పోటీపడేలా.. మన విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేలా..

## డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ..

**బైజూస్ కంటెంట్‌తో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ (IFP), స్మార్ట్ టీవీలు..**



- డిజిటల్ విధానంలో బోధన దిశగా నాడు- నేడు ద్వారా ఇప్పటికే అభివృద్ధి చేసిన /చేస్తున్న పాఠశాలల్లో 6వ తరగతి, ఆపైన ప్రతి తరగతికి ఆన్‌లైన్‌లోనే కాకుండా ఆఫ్‌లైన్‌లో కూడా పని చేసేలా, బైజూస్ కంటెంట్ తో కూడిన 62,000 పైచిలుకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ తో డిజిటల్ క్లాస్ రూమ్స్.. ఇంగ్లీష్ ల్యాబ్‌లు నిర్మిస్తూ, 1-5 తరగతులకు ప్రతి స్కూల్లో ఉండేలా 3 దశల్లో దాదాపు 45 వేల స్మార్ట్ టీవీలు కూడా ఏర్పాటు దిశగా అడుగులు..



**ఉచిత టాబ్‌లు, బైజూస్ కంటెంట్ తో..**

- పేద విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దే లక్ష్యంతో, డిజిటల్ విధానంలో పాఠ్యాంశాలు మరింత సులభంగా అర్థమయ్యేలా, ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతిలో అడుగు పెట్టిన ప్రతి విద్యార్థికి ఆన్‌లైన్‌లోనే కాకుండా ఆఫ్ లైన్‌లో కూడా పని చేసేలా బైజూస్ కంటెంట్ తో కూడిన ఉచిత టాబ్ ల పంపిణీ.. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 4,59,564 మంది విద్యార్థులు, 59,176 మంది ఉపాధ్యాయులకు రూ. 685.87 కోట్ల ఖర్చుతో 5,18,740 టాబ్ ల పంపిణీ.. ప్రతి సంవత్సరం డిసెంబర్ 21న..
- 4 నుంచి 10వ తరగతి వరకు ఉచితంగా బైజూస్ కంటెంట్.. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా బైజూస్ కంటెంట్.. బీఎస్ఎన్ఎల్, ఏపీ ఫైబర్ నెట్ ద్వారా 45,000 పాఠశాలల్లో ఇంటర్‌నెట్ అందించేందుకు చర్యలు..

**టోఫెల్ సర్టిఫికెట్లు..**




- ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్ లో నైపుణ్యం సాధించేలా ఈ ఏడాది నుండే ప్రతి స్కూల్లో దీన్ని ప్రవేశపెడుతూ తర్ఫీదు ఇస్తూ టోఫెల్ ప్రైమరీ, టోఫెల్ జూనియర్, ఇంటర్ లో టోఫెల్ సీనియర్ పరీక్షలు కూడా నిర్వహించి ఆ అమెరికన్ సర్టిఫికెట్ అందజేత.. ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ఇచ్చేలా అమెరికన్ సంస్థ ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీసెస్ (ఈటీఎస్) తో ఒప్పందం..

### ఇంగ్లీషు మీడియం విద్య

**CBSE సిలబస్ తో అనుసంధానం**



పేద విద్యార్థులు కూడా ఉన్నత వర్గాల పిల్లలతో సమానంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు, వారిని గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేందుకు వీలుగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుండి ఇంగ్లీషు మీడియంలో విద్యా బోధన.. సీబీఎస్ఈ తో సిలబస్ అనుసంధానం..
ఇంగ్లీష్ ల్యాబ్స్ ఏర్పాటు..
బైలింగువల్ టెక్స్ట్ బుక్స్ (ఒక పేజీలో తెలుగు, మరో పేజీలో ఇంగ్లీష్),
ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు - తెలుగు డిక్షనరీ..

### 3వ తరగతి నుండి సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్ ..

గతంలో 1 నుండి 5వ తరగతి వరకు 18 సబ్జెక్టులు ఒకే టీచర్ బోధించే దుస్థితి..
1 నుండి 5 తరగతుల వరకు చదివే అందరు పిల్లలని ఒకే దగ్గర కూర్చోబెట్టి పాఠాలు చెప్పే పరిస్థితి..
నేడు ఆ పరిస్థితిని సమూలంగా మారుస్తూ పిల్లల శారీరక, మానసిక వికాసం కోసం
3వ తరగతి నుండే ప్రతి సబ్జెక్టును ప్రత్యేక టీచర్ బోధించే విధంగా ఏర్పాటు..

# తేడా గమనించండి !!

| ఇది కేవలం విద్యా రంగంలో సంస్కరణలపై మాత్రమే జగనన్న ప్రభుత్వం ఈ 4 ఏళ్లలో చేసిన వ్యయం... | | | ఇదీ గత ప్రభుత్వ 5 ఏళ్ళలో విద్యా రంగ దుస్థితి.. |
|---|---|---|---|
| పథకం పేరు | లబ్ధిదారుల సంఖ్య | అందించిన మొత్తం రూ. కోట్లలో | పథకం వివరాలు |
| **జగనన్న అమ్మ ఒడి** పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ఏటా రూ. 15,000 | 44,48,865 | 26,067.28 | లేదు |
| **జగనన్న విద్యా కానుక** ఏటా రూ.1,080 కోట్ల ఖర్చుతో- ప్రతి విద్యార్థికి ఉచితంగా 3 జతల యూనిఫాం క్లాత్ కుట్టుకూలితో సహా, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, స్కూలు బ్యాగు, బైలింగువల్ టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ తో పాటు అదనంగా ఆక్స్ ఫర్డ్ ఇంగ్లీష్- తెలుగు డిక్షనరీ కూడా బడులు తెరిచిన రోజు నుండే అందజేత. | 43,10,165 | 3,366.53 | స్కూల్స్ తెరిచిన 6-7 నెలలకు కూడా యూనిఫాం సంగతి దేవుడెరుగు కనీసం టెక్స్ట్ బుక్స్ కూడా అందించలేని దుస్థితి.. అందించినవి కూడా అరకొరగా కొద్ది మందికే.. ఇతర వస్తువుల ఊసే లేదు.. |
| **జగనన్న గోరు ముద్ద** (ప్రతి రోజూ మెనూ మార్చి మెరుగైన, నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్న భోజనం..) సంవత్సరానికి దాదాపు రూ.1,800 కోట్ల ఖర్చుతో మొత్తం 15 రకాల ఐటమ్స్.. ప్రతి రోజూ గుడ్డు, వారానికి 3 రోజులు చిక్కీ మరో 3 రోజులు రాగి జావ | 43,26,782 | 3,590.00 | నాసిరకం ఆహారం, అరకొర కేటాయింపులు, ఆయాల జీతాలు, సరకుల బిల్లులు సైతం 8-9 నెలలు పెండింగ్‌లోనే.. ఖర్చు చేసింది ఏటా సగటున కేవలం రూ. 450 కోట్లు మాత్రమే.. రాగి జావ, చిక్కీ ఊసే లేదు.. |
| **పాఠశాలల్లో "నాడు-నేడు" మొదటి దశ / రెండో దశ** మూడు దశల్లో రూ.17,805 కోట్ల వ్యయంతో రక్షిత త్రాగునీరు, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, మంచి ఫర్నిచర్, పెయింటింగ్, మరమ్మతులు, ఫినిషింగ్, గ్రీన్ చాక్ బోర్డు, కిచెన్, ప్రహరీగోడలు, ఇంగ్లీష్ ల్యాబ్, అదనపు తరగతి గదులు, డిజిటల్ క్లాస్ రూం వంటి మౌలిక వసతుల కల్పన.. | 15,715 (స్కూల్స్) 22,344 (స్కూల్స్) | 3,669.00 8,000.00 | శిథిలావస్థలో బడులు.. సౌకర్యాల లేమి.. |
| **వైఎస్సార్ సంపూర్ణ పోషణ** ఏటా రూ.1,800 కోట్ల వ్యయంతో గర్భిణులు, బాలింతలు, 6 నెలల నుండి 6 ఏళ్ల వయస్సు పిల్లలకు సంపూర్ణ పౌష్టికాహారం.. | 35,70,675 | 6,141.34 | నామమాత్రంగా పౌష్టికాహారం.. అదీ కొందరికే పరిమితం.. ఏటా సగటున ఖర్చు చేసింది కేవలం రూ. 500 కోట్లు మాత్రమే.. |
| **స్వేచ్ఛ (శానిటరీ నాప్‌కిన్స్)** ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో 7 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినులకు బ్రాండెడ్ శానిటరీ నాప్ కిన్లు ఉచితంగా పంపిణీ.. | 10,01,860 | 32.00 | లేదు |
| **డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ...** 8వ తరగతి విద్యార్థులు, టీచర్లకు ఉచితంగా బైజూస్ కంటెంట్ తో టాబ్‌లు.. | 5,18,740 | 685.87 | లేదు |
| పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం.. కుటుంబంలో ఎంత మంది పిల్లలుంటే అందరికీ **జగనన్న విద్యా దీవెన** పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్.. ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే.. | 26,98,728 | 10,636.67 | ఇచ్చినవే అరకొర ఫీజులు - అవీ ఏళ్ల తరబడి పెండింగులు.. గత ప్రభుత్వం పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.1,778 కోట్లు కూడా జగనన్న ప్రభుత్వమే చెల్లించింది.. ఫీజు రీయింబర్స్‌మెంట్ దుస్థితి ఇదయితే ఇక వసతిదీవెన సంగతి దేవుడికెరుక.. |
| **జగనన్న వసతి దీవెన** వసతి, భోజన ఖర్చుల కోసం ఏటా రూ. 20వేల వరకు..2 విడతల్లో .. | 25,17,245 | 4,275.76 | |
| **జగనన్న విదేశీ విద్యా దీవెన** వరల్డ్ QS, TIMES ర్యాంకుల ప్రకారం 21 ఫ్యాకల్టీలలో టాప్ 50 ర్యాంక్‌లో ఉన్న 320కి పైగా కాలేజీల్లో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు గరిష్టంగా రూ.1.25 కోట్ల వరకు నూరు శాతం ఫీజు రీయింబర్స్ మెంట్.. | 1,858 | 132.41 | ఇచ్చింది అరకొర.. అదీ తమవారికే..! కాలేజీల ఎంపికలో కొరవడిన ప్రమాణాలు.. ఫీజుల చెల్లింపులో పెద్ద ఎత్తున బకాయిలు.. 2016-17 నుండి పథకాన్ని రద్దు చేసి రూ. 318 కోట్ల ఫీజు బకాయిలు పెట్టిన దుస్థితి.. |
| **వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా** చదువును ప్రోత్సహించేలా వధూవరులిద్దరికీ 10వ తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి.. | 16,668 | 125.50 | ఇచ్చిందే తక్కువ.. వివిధ వర్గాలకు జగనన్న ప్రభుత్వం ఇచ్చిన దాంట్లో సగం కూడా లేదు.. బీసీలకు ఇచ్చింది కేవలం ఒక సంవత్సరమే.. అది కూడా 2018 అక్టోబర్ నుండి ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసిన దుస్థితి.. రూ. 68.68 కోట్ల వివాహ ప్రోత్సాహకాలను చెల్లించకుండా ఎగ్గొట్టిన పరిస్థితి.. |
| **మొత్తం** | రూ. 66,722.36 కోట్లు | | |

శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-6-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 148, పేజీలు : 12 వెల : 6.50

ఢిల్లీ సిఎం భవనం ఖర్చుపై కాగ్ ప్రత్యేక దర్యాప్తు 9లో

దీపావళిని సెలవుదినంగా ప్రకటించిన న్యూయార్క్

# పిల్లల ఆరోగ్యానికి ప్రాధాన్యం

## పసిపిల్లల్లో ప్రాణాంతక వ్యాధుల నియంత్రణకు కార్యాచరణ

## తొమ్మిది వ్యాక్సిన్‌లకు మరొకటి అదనం

## న్యుమోనియా నుండి రక్షణకు చర్యలు: సీఎం జగన్



**విజయవాడ,జూన్27, ప్రభాతవార్తప్రతినిధి:** చిన్న పిల్లల్లో ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వం పూర్తి స్థాయి కార్యచరణ చేపట్టింది.విలేజీ క్లినిక్‌లనుంచి పిల్లలకు టీకా మందులు అందించేందుకు క్రమ పద్దతులు పాటిస్తుంది.అప్పుడే పుట్టిన శిశువుకు సైతం రోగనిరోధకశక్తిని వృద్దిత చేసేందుకు చర్యలు తీసుకుం టుంది.ఈ కార్యక్రమం ఆరోగ్యకార్యకర్తలు,ఇతర నిర్దేశిత సిబ్బంది అంకితభావంతో నిర్వహించాలని సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు. ముఖ్యంగా ఇటీవల పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తున్న న్యూ మోనియా నియంత్రణపై దృష్టి పెట్టాలని సీఎం జగన్ ఆదేశించారు.ఈ సమస్య తలెత్తకుండా పిల్లలకు నిర్దేశిత చార్ట్‌ను అందించేందుకు వ్యాక్సిన్ అందించాలని సీఎం జగన్ అధికారులకు సూచనలు జారీ చేసారు. పిల్లలకు పుట్టిన వెంటనే అందించే వ్యాక్సిన్ దగ్గర నుంచి క్రమ తప్పకుండా ఆయా ఆరోగ్య సమ స్యలు, జబ్బులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.పిల్లలకు ముందుస్తుగానే నియంత్రించే వ్యాక్సిషన్ ప్రక్రియను క్రమపద్దతిలో నిర్వహించేందుకు ప్రణాళికను అమలు చేయాలని ఏపీ పభుత్వం నిర్ణయించింది.ఇప్పటికే అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి నిర్దిష్ట వయ స్సులోపలే తొమ్మిది వ్యాక్సిన్‌లు అందిస్తున్నారు.అయితే ఈ ప్రక్రియను పూర్తిస్థాయిలో పిల్లలకు అందుబాటులోకి తీసుకుని రావాలని సీఎం వైద్యఆరోగ్య శాఖను ఆదేశించారు. వీటితో పాటుగా పిల్లల్లో న్యూమోనియా మరణాల నివారణకు 10వ వ్యాక్సినేషన్ అందజేయాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్యఆరోగ్యశాఖ అధికారులు ఆదేశించారు.పిల్లల్లో న్యుమోనియా నివారణకు ఇకపై న్యూమోకోకల్ కాంజ్యుగట్ వ్యాక్సిన్‌ను (పిసివి) ఇవ్వనున్నట్లు అధికారులు గతంలో ఇచ్చిన నివేదికల అనంతర ప్రగతిని సీఎం అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ఈ వ్యాక్సిన్ ఇచ్చేందుకు తీసుకుంటున్న చర్యల శాస్త్రీయంగా అమలు చేయాలన్నారు.ఇప్పటి వరకు పిల్లలకు 9రకాల వ్యాక్సిన్లు అందిస్తున్న వాటికి కొత్తగా న్యూమోకోకట్‌తో కలిపి మొత్తంగా 10 రకాల వ్యాక్సిన్లు అందించాలన్నారు, కొత్తగా న్యూమోకోకల్‌తో కలిపి మొత్తంగా 10 రకాల వ్యాక్సిన్ కచ్చితంగా పిల్లలకు ఇవ్వాలన్నారు. వ్యాక్సినేషన్ కోసం గ్రామ, వార్డు సచివాలయాలను వినియోగించుకోవాల్సిందిగా సిఎం జగన్ సూచించారు. విలేజ్, వార్డు క్లీనిక్‌లు ఏర్పాటైన తర్వాత అక్కడి నుంచి పిల్లలకు సమర్ధవంతంగా వ్యాక్సినేషన్ అందించాలని ఆదేశించారు. ఆస్పత్రుల్లో నాడు-నేడు పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు,పీడియాట్రిక్ సింప్టమ్స్(పిల్లల్లో కరోనా లక్షణాలు)ను గుర్తించడానికి ఆశావర్కర్లు. ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణను ఇవ్వాలన్నారు.ఇందుకు అనుగుణంగా తక్షణం చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో అన్ని బోధనాస్పత్రు(టీచింగ్ హాస్పిటల్స్)లో పిల్లల వైద్యచికిత్సను అందించేందుకు ప్రత్యేకంగా వార్డులు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు.పిల్ల లకు అత్యుత్తమ వైద్యం అందించే విధంగా వాటిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.జాతీయ ప్రమాణాలను అనుసరించి పీడియాట్రిక్ వార్డులను ఏర్పాటు చేయాలన్నారు.ప్రాథమిక,సామాజిక,ప్రాంతీయ వైద్యకేంద్రాలను పరిశీలించి అవకాశం ఉన్నచోట పిల్లలకుచికిత్సను అందించాలన్నారు.పాఠశాలలు తెరిచిన నేపథ్యంలో ఉపాధ్యాయులం ≫11



మంగళవారం మధ్యప్రదేశ్‌లోని రాణికమలాపతి రైల్వేస్టేషన్‌లో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించి విద్యార్థులతో ముచ్చటిస్తున్న ప్రధాని మోడీ

# రెండు చట్టాలతో ఒకదేశం నడవదు

## ఉమ్మడి శిక్షాస్మృతిపై ప్రధాని మోడీ 11లో

## ముస్లిందేశాలే ట్రిపుల్ తలాక్‌ను నిషేధించాయి



కృష్ణానదిలో ప్రయాణిస్తున్న మంత్రులు సురేష్, అంబటి రాంబాబు

# నల్లమల సాగర్‌కు త్వరలో నీళ్లు

## రాష్ట్ర జలవనరుల మంత్రి అంబటి

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం సాధ్యమైనంత వరకు పూర్తి చేసి త్వరలోనే నల్లమల సాగర్‌కు నీళ్లు అందిస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఇంజీనీరింగ్ చీఫ్ సి.నారాయణరెడ్డిలతో కలిసి సాహసోపేతంగా శ్రీశైలం డ్యాం కృష్ణానదిలో ప్రయాణించి కొల్లం వాగు ఒడ్డుకు చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా వెలిగొండ ప్రాజెక్టు హెడ్‌రెగ్యులేటర్ వద్ద మొదటి సొరంగంలోపల నుంచి పెద్దదోర్నాల మండలం కొత్తూరు మొదటి టన్నలన ఎగ్జిట్ పాయింట్ నుండి బయటకు వచ్చారు. దీంతో 18.8 కిలోమీటర్లు సొరంగాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి రాంబాబు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞం పథకంలో వెలిగొండ ప్రాజెక్టును ఎంతో ప్రతిష్మాత్మకంగా చేపట్టారని ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ≫11

### 5 రోజుల పనిదినాలు

# యేడాది పొడిగింపు

## ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

**విజయవాడ,జూన్27, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ప్రాంత పరిధిలో రాష్ట్ర సచివాలయం,శాఖాధిపతుల కార్యాలయాలు, కార్పొరేషన్లు, ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం మంచి కబురు తెలిపింది. వారికి ఇప్పుడు అమలవుతున్న పని దినాలు వారానికి ఐదు రోజులను మరో యేడాది పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.హైకోర్టు,అసెంబ్లీ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి. ఎప్పటి మాదిరిగానే విధుల సమయం ఉదయం 10గంట నుంచి సాయంత్రం 5,30గంటల వరకు ఉంటాయని ఈ ఉత్తర్వుల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి స్పష్టం చేసారు.ఐదు రోజుల పనివిధానాన్ని యధావిధిగా కొనసాగించాలని ఉద్యోగుల సంఘం వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో సిఎం జగన్‌ను ఆయన కార్యాలయానికి వెళ్ళి ఇటీవల అభ్యర్థిం చారు. అందుకు సీఎం సూత్రప్రాయంగా అంగీకరించారు.వాస్తవానికి ప్రస్తుతం అమ లులో ఉన్న ఈ విధానం నేటి అంటే మం గళవారంతో ముగుస్తోంది.ప్రభుత్వ ఉత్తర్వు లను అనుసరించి బుధవారం నుం చి మరోయేడాది వరకు ఉద్యోగులకు ≫11

# ఆలయ పాలనలో సంస్కరణలు

## కొత్త ఆలయాల నిర్మాణం సిజిఎఫ్ నిధులతో

## ప్రిఆడిట్ విధానం ద్వారా అవినీతి ఆరోపణలకు చెక్

## మూడు నెలలకోసారి ఆలయ సిబ్బంది అంతర్గత బదలీలు

## రూ.120కోట్లతో ఇంద్రకీలాద్రి అభివృద్ధి

## డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ



**విజయవాడ,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఆలయాల పాలనా వ్యవహారాల్లో పలు కీలక సంస్కరణలను చేసినట్లు ఏపీ ఉప ముఖ్యమంత్రి(దేవాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ తెలిపారు.ప్రీ ఆడిట్ విధానం ద్వారా అవినీతి ఆరోపణలకి చెక్ పెట్టామన్నారు.మంగళవారం ఆయన ఏపీ పబ్లిసిటీ పాయింట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆలయాల్లో ప్రతీ మూడు నెలలకు సిబ్బంది అంతర్గత బదిలీలు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.ఆలయాల్లో ఆభరణాలపై రూ.450 కోట్లు సీజీఎఫ్ నిధులతో గత నాలుగేళ్ళగా కొత్త ఆలయాల నిర్మాణాలకు, పురాతన ఆలయాల పునరుద్దరణ చేపట్టామన్నారు.తాను మంత్రిత్వ బాధ్యతలు స్వీకరించిన గత ఏడాది కాలంలో పురాతన ఆలయాల పునరుద్దరణ, కొత్త ఆలయాల నిర్మాణాల కోసం రూ.270 కట్ల సీజీఎఫ్ నిధులు విడుదల చేసామన్నారు.శ్రీవాణి ట్రస్టు నిధులతో 1917 ఆలయాలు మంజూరు చేసామన్నారు. దేవాదాయ శాఖకు సంబంధించి అధికారులతో కీలక సమీక్షను నిర్వహించా మన్నారు. ఈ సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను అనుసరించి విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీకనకదుర్గమ్మ ఆలయాభివృద్ధికి మంజూరు చేసిన రూ.70 కోట్లుతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.ప్రధాన కార్యాచరణ ప్రణాళికకు అనుగుణంగా విజయవాడ ఇంద్రకీలాద్రి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రసాదం పోటు తయారీ, ప్రసాద కౌంటరు, స్టాక్ పాయింట్‌ను రూ.27 కోట్లుతో ఒకే భవనంగా నిర్మిస్తున్నా మన్నారు. రూ.30 కోట్లతో అన్నదాన భవనాన్ని నిర్మిస్తున్నా మన్నారు.రెండు ఫ్లోర్లుగా అన్నదాన భవనం, ఒకే సారి 1500 నుంచి 1800 మంది అన్న ప్రసాదం స్వీకరించే విధంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. భక్తుల రద్దీని తట్టుకునేలా రూ.20కోట్ల అంచనాలతో అదనంగా క్యూలైన్ల కాంప్లెక్స్ ఎక్‌టెన్షన్ నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ వారంలో టెండర్లు పిలుస్తున్నామని రూ.28 కోట్లతో స్టెయిర్ కేస్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. అమ్మవారికి కుంకుమ పూజ ప్రత్యేకంగా నిర్వహించడానికి వీలుగా రూ.6కోట్లతో పూజామండపం ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఇందు కోసం జూలై రెండవ వారంలో టెండర్లు పిలుస్తున్నామన్నారు. విజయవాడలోనే అమ్మవారి దేవాలయంలో ఒక మెగా వాట్ సోలార్ ప్లాంట్‌ను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు.సీఎం జగన్ మంజూరు చేసిన రూ.70కోట్లలో ఇప్పటికే దాదాపు రూ.14.70కోట్ల పనులు పూర్తయినట్లు తెలిపారు. రూ.120 కోట్లు ఆలయ నిధులతో విజయవాడ ఇంద్రకీలాద్రిని అభివృద్ధి చేస్తున్నామన్నారు.శ్రీశైలంలో రూ.75కోట్లుతో క్యూకాంప్లెక్స్ నిర్మాణం, రూ.35 కోట్లుతో శ్రీశైలం మాడవీధులలో 750 మీటర్లు పొడువుతో సాల మండపాలు నిర్మాణం, శ్రీకృష్ణదేవరాయల కాలంలో సాల మండపాల నిర్మాణాలు జరిగాయన్నారు మళ్ళీ సీఎం జగన్ హయంలో నిర్మించబోతున్నామన్నారు. కాణిపాకంలో రూ.3.60 కోట్లతో అన్నదానం కాంప్లెక్స్,రూ.4 కోట్లుతో క్యూ కాంప్లెక్స్ నిర్మాణాలు, శ్రీవాణి ట్రస్టుపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ట్రస్టుపై వచ్చిన నిధులని ధర్మ ప్రచారం, ఆలయాల నిర్మాణానికి ఉపయోగిస్తున్నామని తెలిపారు.

**పవన్ వైఖరి ఉన్మాదానికి ఎక్కువ, పిచ్చికి తక్కువ**

జనసేన నేత పవన్ కల్యాణ్ వైఖరి ఉన్మాదానికి ఎక్కువ, పిచ్చికి తక్కువగా ఉం దని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారా ≫11

## హైకోర్టు విచారణకు హాజరైన ఉన్నత విద్యామండలి చైర్మన్

**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** బీఈడీ కాలేజీల్లో ర్యాటిఫికేషన్ పెనాల్టీపై వివరణను ఇచ్చేందుకు ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి హైకోర్టుకు హజరయ్యారు.న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా కోర్టు వచ్చిన ఉన్నత విద్యామండలి చైర్మన్ బీఈడీ కాలేజీల్లో ర్యాటిఫికేషన్ పెనాల్టీపై వివరణ ఇచ్చారు.నిర్దిష్ట గడువులోగా బీఈడీ స్పాట్ అడ్మిషన్లును ర్యాటిఫికేషన్ చేయించుకుంటే ఒక్కోవిద్యార్ధి రూ.రెండు వేలు చెల్లించాలనే అంశంపై స్పష్టతను ఇచ్చారు.బీఈడీ కాలేజీల యాజమాన్యాలలో క్రమశిక్షణ తీసుకొచ్చేందుకు ఈ నిబంధన తీసుకొచ్చామన్నారు. గడువులోగా ర్యాటిఫికేషన్ చేయించకుంటే ఒక్కో విద్యార్ధి తరపున రూ.రెండు వేలు చెల్లించాలని సంబంధిత కాలేజీలకు స్పష్టం చేసామన్నారు.ఇందుకు హైకోర్టు న్యాయమూర్తి నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు స్పందిస్తూ ఉన్నత విద్యామండలి ఇచ్చిన ప్రొసీడింగ్స్‌లో స్పష్టతలేదని వ్యాఖ్యానించారు.వీటిని పరిశీలిస్తే విద్యార్ధులే జరిమానా చెల్లించాలనే అర్ధంవస్తుందన్నారు.దాంతో యాజమాన్యాలు విద్యార్ధుల నుంచి పెనాల్టీ సొమ్ము వసూలు చేసే ప్రమాదం ఉందన్నారు. సంబంధిత ప్రొసీడింగ్స్‌ని సవరించాలని ఉన్నత విద్యామండలికి సూచించారు. బీఈడీ కాలేజీల్లో ర్యాటిఫికేషన్‌పై యాజమాన్యాలు విద్యార్ధులను ఇబ్బంది పెడుతున్నాయని అభియోగిస్తూ ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.ఈఅంశంపై ఏపీఉన్నత విద్యామండలి చైర్మన్ నేరుగా హైకోర్టుకు హజరై వివరణ ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది.

# వైఎస్సార్సీ సర్కార్‌కు చరమాంకం



మంగళవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో మాలల ఆత్మీయ సమావేశంలో అచ్చెన్నాయుడును సత్కరించిన నేతలు, కార్యకర్తలు

## నాలుగేళ్లుగా మాలలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి..

## టిడిపితోనే బడుగు, బలహీన వర్గాలకు ఆత్మగౌరవం: అచ్చెన్నాయుడు

**గుంటూరు, జూన్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:** దివంగత ఎన్టీఆర్ తెదేపాను స్థాపించిన తర్వాతే బడుగు, బలహీనవర్గాలకు ఆత్మగౌరవం, మర్యాద దక్కిందని ఎపి తెదేపా అధక్షుడు కె.అచ్చెన్నాయుడు అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మనకు హక్కులను కల్పించారని, కానీ స్వాతంత్ర్య వచ్చాన 35 ఏళ్ల దేశంలో రాజ్యాంగం సరిగా అమలు కాలేదన్నారు. రాజ్యాంగం రాసిన అంబేద్కర్‌కు కూడ గతంలోగౌరవం దక్కని పరిస్థితి అన్నారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా ఉన్నపుడు అంబేద్కర్‌కి భారతరత్న ఇచ్చి గౌరవించారని అన్నారు.మంగళవారం తెదేపా కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ మాలల ఆత్మీయ సమావేశంలో అచ్చెన్నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రెండు గ్లాసుల సిద్ధాంతాన్ని వ్యతిరేకించి అంటరాని తనాన్ని నిర్మూలించిన ఘనత చంద్రబాబుడు నాయుడుకే దక్కిందన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ వేసి 18 సిఫార్సులు అమలు చేసిన ఘనత చంద్రబాబుదే అన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుచ ఏసి దళితులకు విద్యనందించిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. కాగా రాష్ట్రంలోని అన్నికులాలు, వర్గాలను గౌరవించే పార్టీ తెదేపా అని చెబుతూ, జనాభా ప్రాతిపదికన దళిత వర్గాలకు ఆర్థికంగా, సామాజికంగా , రాజకీయంగా సమాన అవకాశం కల్పించాలని చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నామన్నారు. తెదేపా నిజాయితీని నిరూపించుకుంటామని అచ్చెన్నాయుడు తెలిపారు.గత ఎన్నికల్లో దళితులు గంపగుత్తగా జగన్‌కు ఓట్లు వేసి గెలిపించారని, ఇపుడు కూడ ఆవర్గాలు తనకే ఓట్లు వేస్తాయన్న భావనలో జగన్ ఉన్నారన్నారు. దళితుల్లో చైతన్యం పెరిగిందని, జగన్‌ను ఎపుడు గద్దెదించుదామా? అని ఎదురుచూస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని ≫11

## ఆధ్యాత్మికనగరంలో సుందరంగా రేణిగుంట బిటిరోడ్డు 10లో



ఆసుపత్రిలో గాయపడిన వారిని పరామర్శిస్తున్న టిడిపి నేత మాలేపాటి

# కావలి ఉద్రిక్తం

## రెండు పార్టీల మధ్య ఘర్షణలు

## మారణాయుధాలతో దాడులు

## ఏడుగురికి తీవ్ర గాయాలు

## వెంగయ్యగారిపాలెంలో పోలీసు పికెట్

**కావలి(నెల్లూరు) జూన్27 ప్రభాతవార్త:** టిడిపి సానుభూతిపరులపై మారణాయుధాలతో వైసిపి నేతలు చేసిన దాడులు తీవ్రసంచలనం సృష్టించింది. ఈ దాడుల్లో పదమూడు మంది గాయాలపాలు కాగా ఏడుమందికి తలలు పగిలాయి. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా కావలి మున్సిపాలిటి పరిధిలోని వెంగయ్యగారిపాలెంలో సోమవారంరాత్రి జరిగిన మారణాయుధాలతోదాడి కావలి ప్రాంతంలో భయానక వాతావరణంతోపాటు తీవ్ర సంచలనం సృష్టించింది. ఒక్కసారిగా వెంగయ్యగారిపాలెం బాధితుల ఆర్త నాదాలతో దద్దరిల్లింది. దాడుల్లో గాయపడ్డవారందరిని కావలి ఏరియా వైద్యశాలకు, నెల్లూరుకు తరలించారు. కావలి ఏరియా వైద్యశాల బాధితులతో వెంగయ్యగారిపాలెం జనంతో కిక్కిరిసిపోయింది.వెంగయ్యగారిపాలెంలో పోలీసు పికెట్‌నుఏర్పాటు చేశారు.శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు ≫11

మేధ అనేది నది వంటిది. నది ఎంత లోతుగా ఉంటే అది అంత గంభీరంగా సాగిపోతుంది.

-హాలిఫాక్స్

# సూత్రధారులే మూలం!

చట్టాలకు సామాన్యులు లోకువ, సమర్థులకు చట్టాలు లోకువంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారో కానీ మారిన కాలమాన పరిస్థితుల్లో ఇది అక్షరాల నిజం అనిపిస్తుంది. ఆర్థిక, అంగ, అధికార, రాజకీయ బలం ఉన్నవారు తప్పుచేస్తే చర్యల సంగతటుంచి వేలెత్తిచూపడానికి కూడా జంకే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. మిగిలిన విషయాలు ఎలాఉన్నా మానవ జాతిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల నియంత్రణలో అటు పాలకులు కానీ, ఇటు అధికార యంత్రాంగంకానీ సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నదేమోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగా ఎంతో పోలీసు సిబ్బందిఉంది. ఎన్నో నిఘా వ్యవస్థలున్నాయి. ఏకంగా నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో ఉంది. ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ లాంటి విభాగాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం నిఘా పెడుతున్నారు. అయినా దేశంలోకి ఒకటి, రెండుకాదు వేలాది టన్నుల మాదక ద్రవ్యాలు తరలిరావడం ఆందోళన కలిగిస్తున్నాయి. మత్తుపదార్థాలు నిత్యం పట్టుబడుతున్నా, ఎంతో హడావుడి చేసి కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నా, అవేమీ ఆగడంలేదు. సరఫరా అవుతున్న దాంట్లో వందోవంతు కూడా పట్టుబడడం లేదనేది కాదనలేని వాస్తవం. తాజాగా హైదరాబాద్‌లో హాలివుడ్ నిర్మాత ఎస్‌కెపి చౌదరిపట్టుబడ్డాడు. ఈ నెల పధ్నాలుగున హైదరాబాద్ శివారులోని కిస్మత్‌పూర్ ప్రాంతంలో దాదాపు ఎనభైగ్రాములకుపైగా కొకైన్ తోసహా పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఆయనవద్ద నుంచి రెండు లక్షల రూపాయల నగదు, నాలుగు సెల్‌ఫోన్లతో పాటు కారును స్వాధీనం చేసుకున్నారు. సెల్‌ఫోన్ మొబైల్ డేటాలో లభ్యమైన సమాచారం ఆధారంగా సినీ, రాజకీయ క్రీడారంగానికి చెందిన పలువురితో ఉన్న సంబంధాలు దర్యాప్తులో వెలుగుచూసినట్లు సమాచారం. ఇప్పటివరకు ఆ టెలిఫోన్‌కు సంబంధించి 200 మందికిపైగా పేర్లు ఉన్నట్లు దర్యాప్తులో వెలుగుచూడగా డజన్ మందికిపైగా ఆయన డ్రగ్స్ అమ్మినట్లు దర్యాప్తు అధికారులు కనుగొన్నట్లు చెప్తున్నారు. ఈ సందర్భంగా కొందరు సినీ నటీనటుల పేర్లు వెల్లడికావడంతో వారు పత్రికాముఖంగా ఆ వార్తలను ఖండించారు. హైదరాబాద్‌లో ఇలా పట్టుబడడం ఇది మొదటిసారి కాదు. గతంలో ఎన్నోసార్లు పట్టుబడింది. ఒక్కసారి అయితే అప్పటి పోలీసు కమిషనర్ ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి కొందరి ప్రముఖుల పేర్లున్నాయని, ఆధారాలు లభించగానే వెల్లడిస్తామని ప్రకటించారు. కానీ ఆ తర్వాత ఆకేసు ఏమైందో తెలియదు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డ్రగ్‌కేసుకు సంబంధించి సినీ ప్రముఖులను తమ కార్యాలయాలకు పిలిపించి ఎక్సైజ్ అధికారులు దర్యాప్తు చేశారు. పెద్దఎత్తున ప్రచారం జరిగింది. కానీ ఆకేసు కూడా ఏమైందో తెలియదు. ఒక్క తెలంగాణలోనే కాదు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా మాదక ద్రవ్యాలు చాపకింద నీరులా విస్తరిస్తున్నాయి. గత యేడాది చెన్నై, ఢిల్లీ, ముంబాయి, బెంగళూరు తదితర నగరాల్లోని విమానాశ్రయాల్లో పట్టుబడిన హెరాయిన్ విలువ దాదాపు ఏడెనిమిది వందల కోట్లు ఉండవచ్చునని అధికారవర్గాలే చెపుతున్నాయి. అంతకుముందు యేడాది ఏప్రిల్ నెలలో కేరళ సమీపంలోని అరేబియా సముద్రంలో నౌకాదళం స్వాధీనంచేసుకున్న మాదకద్రవ్యాల విలువ అంతర్జాతీయ మార్కెట్లో దాదాపు నాలుగు వేలకోట్ల రూపాయలకుపైగా ఉంటుందని అంచనా వేశారు. ఏదో వ్యూహం ప్రకారం వలపన్ని పట్టుకున్నదికాదు. నావికాదళానికి చెందిన అధికారులు చేస్తున్న తనిఖీల్లో బయటపడింది. అలాగే విమానాశ్రయాల్లో పట్టుబడుతున్నది కస్టమ్స్ అధికారుల తనిఖీల్లో కనుగొన్నదే. ఆహార సరఫరా ముసుగులో మత్తుపదార్థాల రవాణాపంపిణీ చేస్తున బాగోతం ఇటీవల అసోంలో వెలుగు చూసింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, పంజాబ్‌లాంటి రాష్ట్రాల్లో మత్తుపదార్థాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్న విషయం అధికారవర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. ముంబాయి వంటి మహానగరం కొకైన్‌కు కేంద్రంగా మారింది. ఇక అధికారుల కళ్లుగప్పి ఎన్నివందల టన్నుల మాదకద్రవ్యాలు తరలి వస్తున్నాయో అంచనాలకే అందవు. గంజాయి సాగులో దేశంలోనే తెలుగురాష్ట్రాలు అగ్రస్థానంలోఉన్నాయి. అప్పుడప్పుడు ఎక్సైజ్‌శాఖ అధికారులు దాడులుచేసి గంజాయి పంటను ధ్వంసం చేస్తున్నా మళ్లీ రెండు, మూడు నెలల్లో ముఖ్యంగా వర్షాకాలంలో విస్తృతంగా సాగు చేస్తున్నారు. అడవుల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఈ సాగు చేసే స్మగ్లర్లు పట్టుబడగానే అదృశ్యమైపోతున్నారు. కేవలం ఆ ప్రాంతంలోఉన్న అమాయక ముఖ్యంగా గిరిజన రైతు కూలీలపై కేసులు పెడుతున్నారు. ఇటు గంజాయి కానీ, అటు అత్యంతవిలువైన మాదకద్రవ్యాల రవాణా వ్యాపారంలో పట్టుబడుతున్నది కేవలం పాత్రధారులే. వారి వెనుక ఉండే సూత్రధారులను పట్టుకోలేకపోతున్నారు. అందుకే పాత్రధారులు పట్టుబడి అరెస్టు అయినా సూత్రధారులు మాత్రం తమ వ్యాపారాన్ని యధాతథంగా కొనసాగించుకుంటున్నారు. ఈ మహమ్మారి దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్నది. స్మగ్లర్లు తమ సామ్రాజ్యాన్ని పెంచుకుంటూపోతున్నారు. మత్తు వల్ల జరిగే కష్టనష్టాల గూర్చి మూడురోజులపాటు హైదరాబాద్‌లో జరిగిన సదస్సులో విద్యార్థులు ఈవైపు మొగ్గ చూపుతున్నారని అందులో విద్యార్థినీలు అధికశాతం ఉన్నట్లు ఉన్నత పోలీసుఅధికారి ఈ సదస్సులో వెల్లడించడం మరింతగా ఆందోళన కలిగించే అంశం. మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి. పాత్రధారులతోపాటు వారి వెనుక ఉన్న సూత్రధారులను పట్టుకోవాలి.

మానవ మేధాశక్తి విజ్ఞానానికి సంబంధించిన సమస్యలన్నింటినీ పరిష్కరించగలదు. కాని అది మానవతా విలువల విషయంలో ఎదుర్కొనే సమస్యలకు మాత్రం సమాధానం ఇవ్వలేదు.




జిడ్డు కృష్ణమూర్తి

శాస్త్రంలో అపార పరిజ్ఞానంగల మేధావి కఠిన పదాలను అతి తక్కువగా ప్రయోగిస్తాడు. అల్పజ్ఞాని మాత్రం అలాంటి పదాలపై ఎక్కువ మక్కువ చూపుతాడు.



హెర్మన్ మెల్‌విల్

## ప్రజావాక్కు



### ఉచిత సీట్లు కేటాయించాలి

ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో 20 శాతం ఉచిత సీట్లు ఎటువంటి రుసుము తీసుకోకుండా విద్యార్థులకు కేటాయించాలని విద్యాహక్కుచట్టం 2009చెప్తోంది. ఇందులో పేద, మధ్య తరగతి, బడుగు బలహీన వర్గాలనే తారతమ్యం లేకుండా ఈ సీట్లు కేటాయించాలి. దాన్ని సమగ్రంగా అమలుపరిచి పిల్లలకు 20శాతంసీట్లు కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. తద్వారా చట్టంపరిరక్షించడం, పిల్లలకు విద్యను అందించినట్లు అవుతుంది. అయితే విద్యాచట్టాన్ని రాష్ట్రంలోని ఆయా ప్రైవేట్, కార్పొరేట్‌స్కూళ్లు ఏమాత్రం అమలు చేసిన దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు. చట్టంలోని అంశాలు, నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై చర్యలు తీసుకునే అధికారం విద్యాశాఖకు ఉంది. అందులో భాగంగా చట్టాన్ని అమలుపరచని ఆయా స్కూళ్ల అనుమతులు రద్దు చేయాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### ఆల్ ఈజ్ వెల్

ఆల్ ఈజ్ వెల్ అనేది అందమైన అబద్ధం. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో అందరూ ఆనందంగా ఉన్నారు అని ఇస్తున్న సర్వేల్లో నిజాయితీ నిబద్ధత ఉండదు. మాట తప్పను మడమ తిప్పను అన్నమాట ప్రకారం ఉద్యోగుల సిపిఎస్ బదులుగాజిపిఎస్ ప్రవేశపెట్టాలని ఆలోచన. హెచ్‌ఆర్‌ఏ తగ్గించడం, డిఏలు ఇవ్వకపోవడం రెగ్యులర్ పోస్టులలో రిటైర్మెంట్ వేకెన్సీలో ఉద్యోగులను నియమించకుండా త్రిశంకుస్వర్గంలాంటి విలేజ్‌వార్డ్ సెక్రటరీలు వలంటీర్‌వ్యవస్థ గందరగోళాన్ని అయోమయాన్ని తెచ్చిపెడుతూ ఉన్నది. భజనదారుల భజంత్రీల వల్ల నిజాలు పాలకులకు తెలియకుండాపోతాయా?. ముఖ్యంగా ఉద్యోగులు చాలా అసంతృప్తితో ఉన్నారు. విద్యావ్యవస్థ మరీ దారుణంగా ఉంది. వైయస్ రాజశేఖర్‌రెడ్డి గారు ఇచ్చిన హామీలను కూడా నిలబెట్టలేదు.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### దేశానికి సేవ చేయాలి

ఇటీవల కాలంలో మనదేశంలో యువతీయువకులు ఉన్నత చదువులు చదివి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా మొదలైన దేశాలకువెళ్లి ఉద్యోగాలు చేస్తూ అక్కడే ఉంటున్నారు. మనదేశంలో పుట్టి విదేశాలకు సేవ చేయడం సబబేనా? ఆరోజు స్వాతంత్ర్య పోరాటయోధులు బ్రిటిష్ వారిని వెళ్లగొట్టడానికి స్వాతంత్ర్య పోరాటం చేసి దేశం కోసం తన ధన, మానప్రాణాలు పోగొట్టుకున్నారు. దేశ పాలకులు ఈ విషయాన్ని గుర్తించి విచ్చలవిడిగా వీసాలు, పాస్‌పోర్టులు మంజూరు చేయడం ఆపివేయాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### ఉద్యోగాల విప్లవం ఎక్కడ?

2021జూన్ నెలలో ఉద్యోగాల విప్లవం పేరిట ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ని విడుదల చేసింది. ఇందుకోసం కోట్లు ఖర్చుపెట్టి ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ద్వారా ఎంతో ఆర్భాటంగా ప్రచారం చేయించింది. ప్రభుత్వంఎంతో ఆర్భాటంగా విడుదల చేసిన ఆ జాబ్ క్యాలెండర్ చూసిన నిరుద్యోగులు నిర్ఘాంతపోయారు. ఉద్యోగాలువేలల్లో ఉంటాయనుకున్నారు. కనీసం పదుల సంఖ్యలో కూడా ఆ జాబ్ ఉద్యోగాలులేవు. అది ఒక జాబ్‌లెస్ క్యాలెండర్‌గా మిగిలిపోయింది. నేటికీ ఆ జాబ్ క్యాలెండర్‌లో ఉన్న ఉద్యోగాలు విడుదల చేయలేదు. గ్రూప్ 2 ఉద్యోగాలు 2021 సంవత్సరం ఆగస్టులోనే విడుదల కావాలి. కానీ ఇప్పటివరకు కూడా అవి విడుదలకాలేదు. కానీ ప్రభుత్వంమాత్రం ఆరు లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు అసెంబ్లీలో ప్రకటించుకుంది.

-పాలేగార్ శ్రీరాములనాయుడు, కర్నూల్

### అన్నదాతకు నకిలీ విత్తనాల భయం

రాష్ట్రంలో వాతావరణం చల్లబడింది. నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. పలు జిల్లాల్లో వర్షం కురుస్తోంది. వేసవిలోనే దుక్కులు దున్నివిత్తనాలు నాటేందుకు రైతన్నలు సిద్ధంగా ఉన్నారు. అదునుచూసి నాటేవిత్తనాలు మొలకెత్తడం జరుగుతోంది. ఇప్పుడు అన్నదాతలకునకిలీ పత్తివిత్తనాల భయం మొదలైంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పలు గ్రామాల్లో ఏజెంట్ల ద్వారా నకిలీ పత్తివిత్తనాలు అంటగట్టే ప్రయత్నాలు మొదలయ్యాయనే విమర్శలు వస్తూఉన్నాయి. పోలీసులు, టాస్క్‌ఫోర్స్ అధికారులు యేటా నకిలీవిత్తనాల దందాపై నిఘా పెడుతున్నా అక్రమార్కులు పొరుగురాష్ట్రాల నుంచి వివిధ జిల్లాలోని గ్రామాలకు ఏజెంట్ల ద్వారా చేరుస్తూనే ఉన్నారనే ఆరోపణలున్నాయి. నకిలీ విత్తనాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### సమస్యకు పరిష్కారమెప్పుడు?

అన్యాయానికి గురైనప్పుడు న్యాయంకోసం అభ్యర్థిస్తుంటే ఆ సమస్యను పట్టించుకునే నాధుడే కరవయ్యాడు. అదే 2003 డియస్సీ అభ్యర్థులు ఫలితాలొచ్చినా రాజకీయంగా ఆలస్యమై నియామకాలు రెండుసంవత్సరాలు ఆలస్యంగా ఇవ్వడం వలన పాత పెన్షన్‌కోల్పోయి అన్యాయంగా నూతన పెన్షన్‌లోకి నెట్టేయడం జరిగింది. ఇట్టి విషయమై సుప్రీంకోర్టు ఈ మధ్య రాజకీయకారణాలతో ఫలితాలొచ్చినా నియామకాలు ఆలస్యమైన వారికి పాతపెన్షన్ వర్తింపచేయాలని చాలా స్పష్టమైన తీర్పునిచ్చింది. ఇది న్యాయపరమైన అంశం. ఇట్టి విషయాన్ని ఎవరికి చెప్పాలోతెలిసినా చేతకానితనం వెంటాడుతుంది.

-సి.శేఖర్, పాలమూరు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విపక్షాల ఐక్యత సాధ్యమేనా?

**దేశవ్యాప్తంగా ప్రస్తుతం బిజెపి ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లలోనే బలంగా కనిపిస్తుంది. మిగతా అన్నిరాష్ట్రాలలో బిజెపి విజయానికి విపక్షాలు అడ్డుకట్టవేయగలిగే స్థితిలోనే ఉన్నాయి. కాంగ్రెస్ వ్యవహారశైలిపైనే పట్టువిడుపులపైనే విపక్షాల ఐక్యత అంశం ఆధారపడిఉంది. 2024లోక్‌సభ ఎన్నికలు విపక్షాల ఐక్యతకేకాదు కాంగ్రెస్‌పార్టీ మనుగడకి కూడా పరీక్ష పెట్టబోతున్నాయి. అలాకాకుండా మరొకసారి నరేంద్రమోడీ లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధిస్తే జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడుసార్లు గెలిచి భారత ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండవ వ్యక్తిగా మోడీ రికార్డులకెక్కుతాడు.**



డాక్టర్ తిరుణహరిశేషు

మరొక 11 నెలలో 18వ లోక్‌సభకు ఎన్నికలు జరగబోతున్నాయి. వరుసగా రెండు పర్యాయాలు లోక్‌సభ ఎన్నికలలో విజయం సాధించిన భారతీయ జనతాపార్టీని మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించకుండా అడ్డుకోడానికి యూపిఏ భాగస్వామ్య పక్షాల తోపాటు భావ సారూప్యత మరికొన్ని విపక్షాలు ఒక కూటమిగా ఏర్పడాలనే రాజకీయ వ్యూహాలను రూపొందిస్తున్నట్లుగా కనపడుతుంది. 2024 లోక్‌సభ ఎన్నికలలో బిజెపిని ఎదుర్కోవడానికి బలమైన జాతీయ ప్రత్యామ్నాయ కూటమిని ఏర్పాటు చేయడానికి గత కొంతకాలంగా బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నాలలో భాగంగా నితీష్‌కుమార్ అధ్యక్షతన పాట్నాలో ఏర్పాటు చేసిన విపక్షాల సమావేశానికి ఆరుగురు ముఖ్యమంత్రులతోపాటు 17 పార్టీలకు చెందిన 32మంది నాయకులు హాజరై భవిష్యత్తు ప్రణాళికలపై బిజెపిని ఎదుర్కొనే రాజకీయ వ్యూహాలపై చర్చించారు. ఈ సమావేశంలో చిన్న చిన్న బేధాభిప్రాయాలు వ్యక్తమైనా బిజెపిని కలిసికట్టుగా ఎదుర్కొని ఓడించాలనే విషయంలో ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. మూడోసారి మోడీ అధికారంలోకి వస్తే విపక్షాల అస్తిత్వానికి ప్రమాదం ఉందనే విషయం విపక్ష పార్టీలకు కూడా తెలుసు. కాబట్టి ఎలాగైనా కలిసికట్టుగా మోడీని ఎదుర్కొని విజయం సాధించాలనే అంశంపై ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. మోడీ అమెరికన్ కాంగ్రెస్‌లో ప్రసంగిస్తున్న సమయంలోనే దేశంలోని 17పార్టీలకు చెందిన విపక్ష నేతలు పాట్నాలో మోడీని ఓడించడానికి ఐక్యతారాగం వినిపించడం రాజకీయంగా పెద్ద దుమారాన్నే లేపింది అనిచెప్పాలి. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు తెలంగాణ, మిజోరం, మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు జరగబోతున్నాయి. కాబట్టి ఈ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో గెలిచిన పార్టీకి లోక్‌సభ ఎన్నికలలో రాజకీయంగా కలిసివస్తుంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ చత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్, బిజెపిలు ముఖాముఖి తలపడుతుంటే తెలంగాణ మిజోరంలలో మాత్రం అధికారంలో ఉన్న టిఆర్‌ఎస్ మిజో నేషనల్ ఫ్రంట్ లాంటి ప్రాంతీయ పార్టీలతో జాతీయ పార్టీలు పోటీ పడుతున్నాయి. ఐదు రాష్ట్రాలలో కాంగ్రెస్ బలమైన పార్టీగా ఉన్నది కాబట్టి గతంలో గెలిచిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లను నిలబెట్టుకుని తెలంగాణలో గెలిస్తే కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా బలపడి లోక్‌సభ ఎన్నికల నాటికి తన బలాన్ని పెంచుకోగలుగుతుంది. అదే సమయంలో బిజెపికి ఆ మేరకు నష్టం జరిగే అవకాశం లేకపోలేదు. 2019 లోక్‌సభ ఎన్నికలలో ఈ రాష్ట్రాలలో 82 లోక్‌సభ స్థానాలు ఉంటే 65 లోక్‌సభ స్థానాలలో బిజెపినే విజయం సాధించింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో 2019లో జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. కానీ లోక్‌సభ ఎన్నికల నాటికి ఈ మూడు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ఘోరమైన ఓటమిని చవిచూసింది.

ఈ మూడు రాష్ట్రాలలో 65 లోక్‌సభ స్థానాలు ఉంటే బిజెపి 61 లోక్‌సభ స్థానాలు గెలిచింది. కాంగ్రెస్‌ఈ రాష్ట్రాలలో అధికారంలో ఉండి కూడా లోక్‌సభ ఎన్నికలలో దారుణమైన ఓటమిని చవిచూసింది. కాబట్టి ఈ రాష్ట్రాలలో రాబోయే శాసనసభ లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ గెలిస్తే కాంగ్రెస్ బలపడి బిజెపి బలహీనపడుతుంది. 13 కోట్ల సభ్యత్వాలతో ప్రపంచంలోనే బలమైన పార్టీగా బిజెపి అత్యంత ప్రభావంతమైన వ్యక్తిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఓడించడం అంత తేలికైన విషయం కాదని బిజెపిని వ్యతిరేకిస్తున్న పార్టీలకు కూడా తెలుసు. కానీ గట్టిగా పోరాడితే బిజెపి అజేయ శక్తి ఏమీకాదని బెంగాల్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక శాసనసభ ఎన్నికలు నిరూపించాయి. బలమైన మోడీని బిజెపిని ఎదుర్కోవడానికి విపక్షాల ఐక్యత సాధ్యమేనా? ఒకవేళ సాధ్యమైతే విపక్ష కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారు అనే



చర్చ దేశవ్యాప్తంగా జరుగుతుంది. నూతన పార్లమెంటు భవనాన్ని రాష్ట్రపతికి బదులుగా ప్రధాని ప్రారంభించటాన్ని దేశంలోని 20 రాజకీయ పార్టీలు సంయుక్తంగా వ్యతిరేకించాయి. అలాగే రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేసిన సందర్భంలో హిండెన్‌బర్గ్ నివేదిక సందర్భంగా అదానీపై వచ్చిన ఆరోపణల సందర్భంగా పార్లమెంటులో జరిగిన పరిణామాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని కాదని ఢిల్లీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా లెఫ్టినెంట్ గవర్నర్‌కి అధికారాలు దాఖలు చేసే ఆర్డినెన్స్‌ని కేంద్రం తీసుకురావడం లాంటి అంశాలు కూడా విపక్షాల ఐక్యతకు దారితీసాయి. బిజెపికి వ్యతిరేకంగా జాతీయ ప్రత్యామ్నాయ ఏర్పాటు విషయంలో మొదట తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు చొరవ తీసుకున్నా పెద్దగా స్పందన రాలేదు. కానీ బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఎన్డీయే నుండి వేరుపడి యుపిఏ పక్షాలతో జతకలిసిన తర్వాత విపక్షాల ఐక్యతకు నితీష్ చేస్తున్న ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తున్నట్లుగానే కనిపిస్తుంది. విపక్షాల ఐక్య కూటమికి నితీష్‌కుమార్‌ని కన్వీనర్‌గా నియమించడానికి అన్ని పక్షాలు అంగీకరించే అవకాశాలే కనిపిస్తున్నాయి. నితీష్ నాయకత్వం పట్ల కాంగ్రెస్ పార్టీకి కూడా పెద్దగా అభ్యంతరాలు ఉండకపోవచ్చు. అందుకే పాట్నాలో నితీష్ అధ్యక్షతన నిర్వహించిన విపక్షాల కూటమి సమావేశానికి 17 పార్టీలు హాజరైనాయి. సిమ్లాలో జరగబోయే రెండవ సమావేశానికి విపక్షాల ఐక్యతపై అజెండాపై కొంతమేరకు స్పష్టత వచ్చే అవకాశంఉంది. నేషనల్ ఫ్రంట్ యునైటెడ్ ఫ్రంట్‌ల తర్వాత మరొకసారి జాతీయ రాజకీయాలలో బలమైన ఫ్రంట్ ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ లేకుండా కూటమి సాధ్యంకాదు. ఒకవేళ ఏర్పడినా అది బలహీనంగా కనిపిస్తుంది అని మమతా బెనర్జీ అఖిలేష్ యాదవ్, కేజ్రీవాల్ లాంటి వాళ్లను ఒప్పించడంలో నితీష్ సఫలీకృతులైనారు. ఎన్నికల తర్వాత ఎన్ని కల నాటికి మరికొన్ని పార్టీలను విపక్ష కూటమికి చేర్చే రాజకీయ చాణిక్యం నితీష్‌కుమార్‌కి ఉంది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల తర్వాతకూటమి భాగస్వామ్య పక్షాలపై కెసిఆర్ జాతీయ రాజకీయాలలో పోషించబోయే పాత్రపై మరింత స్పష్టత వచ్చే అవకా శం లేకపోలేదు. భారతీయ జనతాపార్టీ మూడోసారి గెలుపు కోసం మోడీ చరిష్మానే నమ్ముకున్నట్లుగా కనిపిస్తుంది. మోడీ బ్రాండ్ ఇమేజ్ బిజెపిని గెలుపు తీరాలకు చేరుస్తుందని ఆ పార్టీ నాయకులు విశ్వసిస్తున్నారు. అంతర్జాతీయ వేదికలపై మోడీకి లభిస్తున్న ఆదరణ ఇటీవల మోడీ ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా ఆదేశ ప్రధాని మోడీని ది బాస్ అనిపొగడ్తలతో ముంచెత్తటం, దేశంలో మోడీకి దీటైన నాయకుడు విపక్షాలకు లేకపోవడం, ఇప్పటికే దేశంలో 60 శాతానికిపైగా ప్రజలుమోడీ ప్రధానమంత్రిగా సరైనవ్యక్తి అని భావి స్తున్నారని సర్వేసంస్థలు చెప్పడం బిజెపి గెలుపునకు అనుకూలించే అంశాలే. ప్రపంచంలో అత్యంత ప్రభావంతమైన వ్యక్తులలో మోడీ మొదటిస్థానంలో ఉన్నారనిమార్నింగ్ కన్సల్ట్ లాంటి సంస్థలుచెప్పున్నాయి. గుజరాత్‌లో బిజెపిని గెలి పించిన మోడీ చరిష్మా కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో పనిచేయ లేదు. కర్ణాటక ఎన్నికలలో బిజెపి గెలుపుకోసం మోడీ విస్తృతంగా ప్రచారం చేసినా బిజెపి ఓటమిని అడ్డుకోలేకపోయారు. దేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టడానికి నాకు మరొక అవకాశం ఇవ్వండి అని మోడీప్రజల మనసులు గెలవడానికి ప్రయత్నించే అవకాశాలే స్పష్టంగా కనపడుతున్నాయి. గత రెండు లోక్‌సభ ఎన్నికలలో సునాయాసంగా గెలిచిన బిజెపికి మూడోసారి గెలుపు అంత సులభం కాదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న 17నుండి20 పార్టీలు ఒక కూటమిగా ఏర్పడి 450లోక్‌సభ స్థానాలలో ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టగలిగితే బిజెపి విజయాన్ని అడుకునే అవకాశం లేకపోలేదు. కాంగ్రెస్ నితీష్‌కుమార్, మమతా బెనర్జీ స్టాలిన్ తేజస్వి యాదవ్ అఖిలేష్ యాదవ్ శరత్‌పవార్, ఉద్ధథాకరేలు కలిసి 2024 లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కొంటే బిజెపికి రాజకీయంగా ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతుంది. కాంగ్రెస్‌పార్టీ 100కిపైగా లోక్‌సభ స్థానాలు గెలవ గలిగితే అఖిలేష్ యాదవ్‌యూపిలో బిజెపి విజయాన్ని అడ్డుకోగలిగితే బిజెపి హ్యాట్రిక్ విజయానికి దూరం జరిగినట్లే. దేశవ్యాప్తంగా ప్రస్తుతం బిజెపి ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లలోనే బలంగా కనిపిస్తుంది. మిగతా అన్ని రాష్ట్రాలలో బిజెపి విజయానికి విపక్షాలు అడ్డుకట్ట వేయగలిగే స్థితిలోనే ఉన్నాయి. కాంగ్రెస్ వ్యవహారశైలిపైనే పట్టు విడుపులపైనే విపక్షాల ఐక్యత అంశం ఆధార పడి ఉంది. 2024 లోక్‌సభ ఎన్నికలు విపక్షాల ఐక్యతకే కాదు కాంగ్రెస్‌పార్టీ మనుగడకి కూడా పరీక్ష పెట్టబోతున్నాయి. అలా కాకుండా మరొకసారి నరేంద్రమోడీ లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధిస్తే జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడుసార్లు గెలిచి భారత ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండవ వ్యక్తిగా మోడీ రికార్డులకెక్కుతాడు. ●

# మెరుగుపడుతున్న జీవన ప్రమాణాలు


బి.మధు

ప్రపంచవ్యాప్తంగా 173 దేశాల్లో నెలకొన్న ప్రజారోగ్య వసతులు, పర్యావరణ పరిరక్షణ, సాంస్కృతిక/వినోదాత్మక సంపదలు, విద్య, స్థిరత్వ ప్రజాపాలన, మౌలిక వనరుల కల్పన వంటి అంశాల్లో 173 దేశాల ప్రపంచ నగరాల నివాసయోగ్యత, దేశాల జీవన ప్రమాణాలను అధ్యయనం చేసిన 'ఎకానమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్, ఈఐయూ' సంస్థ గ్లోబల్ లివబిలిటీ ఇండెక్స్ లేదా ప్రపంచ నివాసయోగ్య సూచిక 2023' అనబడే నివేదికను ఇటీవల విడుదల చేసింది. కరోనా నిబంధనలు తొలగి, కల్లోల వాతావరణం సమసిపోవడంతో ప్రజాజీవితాలు పూర్వపు స్థితికిరావడం, విద్యాలయాలు వడివడిగా తెరుచుకోవడంతో ప్రజల జీవన ప్రమాణాలు, నివాస యోగ్యతలు కొంతమేరకు మెరుగుపడినట్లు నివేదిక స్పష్టం చేసింది. అత్యంత నివాసయోగ్యమైన 173 విశ్వనగరాల జాబితాలో వియన్నా (ఆస్ట్రియా) నగరం 'సిటీ ఆఫ్ డ్రీమ్స్'గా పిలువబడుతూ ప్రథమ స్థానం దక్కించుకోగా తరువాత 2,3 స్థానాలకు కోపెన్‌హాగన్ (డెన్మార్క్), మెల్బర్న్ (ఆస్ట్రేలియా), సిడ్నీ ( ఆస్ట్రేలియా) నగరాలు దక్కించుకున్నాయి. తొలి 10 నివాసయోగ్య నగరాల జాబితాలో కెనడాకు చెందిన మూడు నగరాలు (7వస్థానంలో కాల్గరీ, 5వస్థానంలో వాంకోవర్, 9వ స్థానంలో టొరంటో) స్విస్‌కు చెందిన 2 నగరాలు (6వస్థానంలో జూరిచ్, 7వస్థానంలో జెనీవా) ఒసాకా (జపాన్)తోపాటు అక్లాండ్ (న్యూజిలాండ్) నగరాలు 10వస్థానంలో నిలిచాయి. నివాసయోగ్య జాబితాలో చివరన డమాస్కస్ (సిరియా), ట్రిపోలీ (లిబియా), అల్జియర్స్ (అల్జీరియా) నగరాలు 173, 172, 171 వరుస స్థానాల్లో నిలిచాయి. ఈ నగరాల్లో ప్రజాసంక్షోభాలు, తీవ్రవాదం, అశాంతియుత వాతావరణాల కారణంగా జీవన ప్రమాణాలు, నివాసయోగ్యతలో చిట్టచివరగా నిలిచాయనిస్పష్టం అవుతున్నది. యుద్ధం కారణంగా ఉక్రెయిన్ రాజధాని నగరం కీవ్‌కు 165వ స్థానం, కరాచీ (పాకిస్థాన్)కు 169వ స్థానం, డాకా (బంగ్లాదేశ్)కు 166వస్థానం దక్కాయి. ప్రపంచవ్యాప్త 173 దేశాల నివాసయోగ్యత సూచిక జాబితాలో ఇండియా54వస్థానం దక్కించుకోవడం కొంత ఊరటనిస్తున్నప్పటికీ మనదేశంలోని ఐదు మహానగరాలైన న్యూఢిల్లీ (141 ర్యాంకు) ముంబాయి (141 ర్యాంకు), అహ్మదాబాదు (147 ర్యాంకు) చెన్నై (144 ర్యాంకు) బెంగళూరు (148 ర్యాంకు) జాబితాలో కొంతవరకు చివరి ర్యాంకులను పొందడం అసంతృప్తికి కారణం అవుతున్నది. మన మహానగరాల్లో నెలకొని ఉన్న గాలి కాలుష్యం, వాహన రద్దీ, రోడ్డు వసతులు, ప్రజారవాణా లాంటి అంశాలు మన స్థానాలను చివరికి చేర్చుతున్నాయని అర్థం అవుతున్నది. అత్యంత ఉత్తమ జీవన ప్రమాణాలు కలిగిన 84 దేశాల జాబితాలో నెదర్లాండ్, డెన్మార్క్, స్విస్, లాక్జెంబర్గ్, ఫిన్‌లాండ్, ఐస్‌లాండ్, ఆస్ట్రియా, ఓమెన్, ఆస్ట్రేలియా, నార్వేదేశాలు తొలి 10 స్థానాలను దక్కించుకున్నాయి. ఇదే జాబితాలో జపాన్ (13వస్థానం), యూఎస్ (17), కెనడా (25), సింగపూర్ (28), ఫ్రాన్స్ (30) స్థానాల్లో నిలిచి ఇతర దేశాలకు ఆదర్శంగా వెలుగుతున్నాయి. ఇండియాకు 54వ స్థానం దక్కగా చివరన 84వ స్థానంలో నైజీరియా, 83వ స్థానంలో బంగ్లాదేశ్, 81వస్థానంలో శ్రీలంక, 67వ స్థానంలో పాకిస్థాన్, 66వస్థానంలో రష్యా, 65వస్థానంలో చైనా, 59వస్థానంలో ఉక్రెయిన్ దేశాలు చోటు పొందాయి. ప్రపంచ ఇన్నోవేషన్ ఇండెక్స్ 2023లో 42వ స్థానం, క్లైమేట్ ఛేంజ్ ఫెర్ఫార్మెన్స్ ఇండెక్స్‌లో 8వస్థానం, యూఏఈ పాస్‌పోర్ట్ ఇండెక్స్‌లో 144వస్థానం, హెన్లీ ఇండెక్స్‌లో 84వస్థానం, వరల్డ్ హాపీనెస్ రిపోర్ట్‌లో 126వ స్థానం, ఎలక్టోరల్ డెమక్రసీ ఇండెక్స్‌లో 108వ స్థానం, గ్లోబల్ టెర్రరిజమ్ ఇండెక్స్‌లో 13వస్థానం, గ్లోబల్ ఫైర్ పవర్ ఇండెక్స్‌లో 4వస్థానం, జీవన వ్యయ సూచికలో 138వస్థానం, ప్రపంచ క్రైమ్‌సూచికలో 77వస్థానం, హెల్త్‌కేర్ సూచికలో 45వస్థానం, కాలుష్య సూచికలో 31వస్థానం, స్థిరాస్తి సూచికలో 80వస్థానం, ట్రాఫిక్ ఇండెక్స్‌లో 8వస్థానం పొందాయని మనకు తెలుస్తున్నది. ప్రపంచంలోనే అత్యంత జనాభా కలిగిన భారతంలో పేదరికం, నిరక్షరాస్యత, అసమానతలు, అవినీతి, కాలుష్యం, లింగ అసమానతలు, తీవ్రవాదం, కుల మత, విభేదాలు, ప్రాంతీయ భావనలు, నిరుద్యోగం, డ్రగ్స్, ఆల్కహాల్ దురలవాట్లు లాంటివి అనేకం ఉన్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వ ఆలోచనలకు గొడుగులు పట్టి ప్రపంచ దేశాల ముందు సగర్వంగానే నిలుస్తున్నట్లు విదితం అవుతున్నది. ●

# పర్యావరణంపై ఇ-వ్యర్థాల ప్రభావం

డి.జె.మోహనరావు


మానవుడు మొదటిసారిగా తయారు చేసిన గొడ్డలి నుండి తన మేధస్సుతో ఎన్నో ఆవిష్కరణలు చేసి పారిశ్రామిక యుగానికి రావడానికి చాలా ఏళ్లు పట్టింది. కానీ అప్పటి నుండి చాలా తక్కువ కాలంలోనే ఇప్పుడున్న కంప్యూటర్ యుగానికి వచ్చేశాడు. ఇంతవేగంగా రావడానికి కారణం ఎలక్ట్రానిక్స్ రంగంలో వచ్చిన అనేక నూతన ఆవిష్కరణలు. 1948 సంవత్సరంలో ట్రాన్సిస్టర్ అనే చిన్నఎలక్ట్రానిక్ పరికరాన్ని కొనుగొన్న తరువాత వెనక్కిచూడలేదు. ఇప్పుడు మనం ఉపయోగిస్తున్న ప్రతీ ఎలక్ట్రానిక్ పరికరంలో ప్రాసెసర్ ఉంటుంది. అందులో లక్షల సంఖ్యలో ట్రాన్సిస్టర్లు ఉంటాయి. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఉపకరణాలు మానవ జీవన విధానాన్ని సుఖమయం చేశాయి. ఈ పరికరాలు, ఉపకరణాలు అన్నింటికీ కొంత జీవిత కాలం మాత్రమే ఉంటుంది. తరువాత వీటిని బయటపడేయవలసిందే. గృహవినోద పరికరాలు, సెల్‌ఫోన్లు, స్మార్ట్‌ఫోన్లు, డెస్క్‌టాప్ కంప్యూటర్లు, మెడికల్ యంత్రాలు, లాప్‌టాప్‌లు, స్మార్ట్ టి.విలు, జిరాక్స్ యంత్రాలు, డి.వి.డి.లు, బ్లూరేలు, రిమోట్‌లు, స్మార్ట్‌వాచీలు, చార్జర్లు, మొదలైన ఉపకరణాలు వాటి జీవితకాలం పూర్తి అయిపోయిన తరువాత బయటకు పారవేయవలసిందే. కాలం పూర్తయి మధ్యలో చెడిపోయిన, విరిగిపోయిన, పాడైపోయిన, పనిచేయకుండా ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలు లేదా ఉపకరణాలను ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలు అంటారు. ఈ వ్యర్థాలలో మనకు హాని కలిగించని రాగి, బంగారం, వెండి, ప్లాటినం, పల్లాడియం వంటి లోహాలు, హాని కలిగించే సీసం, పాదరసం, కాడ్మియం, సెలీనియం, క్రోమియం వంటి అత్యంత విషపూరిత మూలకాలు ఉంటాయి. ఇ-వ్యర్థాలు సరైన యాజమాన్య నిర్వహణ పద్ధతిలో శుద్ధి చేయకపోతే మానవునికి, పర్యావరణానికి ఎంతో హాని కలిగిస్తాయి. ఐక్యరాజ్యసమితికి సంబంధించిన గ్లోబల్ ఇ-వేస్ట్ మానిటర్ 2020 నివేదిక ప్రకారం 2019 సంవత్సరంలో 53.6 మిలియన్ టన్నులు ఉన్న ఇ-వ్యర్థాలు 2030 నాటికి 74.7 మిలియన్ టన్నులు చేరుకుంటాయి. సగటున ప్రతీ సంవత్సరం 2.5 మిలియన్ టన్నులు పెరుగుతున్నాయి. ఈ నివేదిక ప్రకారం భారతదేశం 2019లో 3.2 మిలియన్ టన్నుల ఇ-వ్యర్థాలను ఉత్పత్తి చేసింది. చైనా (10.1 మిలియన్ టన్నులు) యునైటెడ్ స్టేట్స్ (6.9 మిలియన్ టన్నులు) ఉత్పత్తి చేసింది. 2018-19లో దేశంలో ఉత్పత్తి చేయబడిన ఇ-వ్యర్థాలలో కేవలం పది శాతం 2017-18లో ఉత్పత్తి చేయబడిన వాటిలో 3.5శాతం మాత్రమే భారతదేశం సేకరించిందని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఇటీవలి



నివేదికలో పేర్కొంది. ఫ్రాస్ట్ అండ్ సులివన్ అంచనాల ప్రకారం భారతదేశంలో మొత్తం ఇ-వ్యర్థాల పరిమాణం 2025 నాటికి కనీసం 11.5 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని అంచనా వేయబడింది. భారతదేశంలో దాదాపు 450 రిజిస్టర్డ్ ఇ-వేస్ట్ రీసైక్లర్‌లు ఉన్నాయి. ఇ-వేస్ట్ మేనేజ్‌మెంట్ రంగం 2025వరకు ఆదాయంలో 14శాతం వరకు సమ్మేళనం వార్షిక వృద్ధిరేటుతో వృద్ధి చెందే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. యునైటెడ్ స్టేట్స్ చైనా తర్వాత భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఇ-వేస్ట్ ఉత్పత్తిదారుగా ఉంది. సంవత్సరానికి 3.23 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేస్తుంది. మనదేశంలో ఒక సంవత్సర కాలంలో సుమారుగా కంప్యూటర్ పరికరాల నుండి 70 శాతం, స్మార్ట్ ఫోన్లు, ఇతర టెలికాం పరికరాల నుండి 12శాతం, విద్యుత్ పరికరాల నుండి 7 శాతం, వైద్యపరికరాల నుండి 8 శాతం, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల నుండి 3శాతం ఇ-వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. 2020-2021లో భారతదేశం 3.4లక్షల టన్నుల ఇ-వ్యర్థాలను ఉత్పత్తి చేసింది. ఇ-వ్యర్థాలు 2018-19లో మొత్తం 7.1 లక్షల టన్నులు. 2019-20లో 10.14 లక్షల టన్నులు ఉత్పత్తి చేయబడ్డాయి. ప్రతి సంవత్సరంలో సుమారు 31శాతం పెరుగుదల నమోదవుతుంది. రాష్ట్రాలపరంగా చూస్తే మొదటి మూడు స్థానాలలో మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లున్నాయి. నగరాలలో ముంబాయి తొలిస్థానంలో ఉండగా ఢిల్లీ, బెంగళూరు తరువాత రెండు, మూడు స్థానాలలో నిలుస్తున్నాయి. ఇ-చెత్త వల్ల మానవ శరీరంపై దుష్ప్రభావాలు చూపుతాయి. లెడ్ (సీసం) మూత్రపిండాలు, నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. చిన్నారుల ఎదుగుదలను అడ్డుకుంటుంది. బేరియం మెదడువాపు వ్యాధికి దారితీస్తుంది. కణజాలాన్ని నాశనం చేస్తుంది. గుండె, కాలేయాన్ని దెబ్బతీస్తుంది. హెక్సా వాలెంట్ క్రోమియం డి.ఎన్.ఎ వ్యవస్థను నాశనం చేస్తుంది. ఫాస్ఫరస్ జ్ఞాపకశక్తిని నశింపచేస్తుంది. బెరీలియం కేన్సర్ వ్యాధికి దారితీస్తుందని ఇటీవలి పరిశోధనల్లో వెల్లడైంది. మెర్క్యూరీ మెదడు, మూత్రపిండాలపై తీవ్రప్రభావం చూపిస్తుంది. మహిళల్లో పిల్లల్నికనే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. ఇ-వ్యర్థాలు వేడెక్కినప్పుడు అందులో ఉండే విషపూరితరసాయనాలు వాతావరణంలోకి విడుదలవుతాయి. ఎలక్ట్రానిక్ వ్యర్థాలలోకనిపించే సీసం, జింక్, బేరియం మొదలైనవి మానవ ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అలాగే ఇ-వ్యర్థాలు పల్లపు ప్రదేశాలను కలిసినప్పుడు విషపూరిత రసాయనాలు నేల, నీటిలోకి ప్రవేశిస్తాయి. ఇది భూగర్భ జల కాలుష్యానికి దారితీస్తుంది. కావున వీటిశుద్ధికి సాధారణ చెత్తకి పాటిస్తున్న పద్ధతులలో కాకుండా జాతీయ కాలుష్య నియంత్రణా మండలి సూచించే పద్ధతులని పాటించాలి. సాధారణ ప్రజలకు వీటి శుద్ధిగురించి పెద్దగా తెలియదు. కావున సంబంధిత అధికారులు తెలియచేయాలి. ప్రజలు కూడా వారికి సహకరించాలి. ●

## తెదేపా స్థాపన తర్వాతే బడుగు, బలహీన వర్గాలకు దక్కిన

# ఆత్మగౌరవం, మర్యాద





మంగళవారం తెదేపా కేంద్ర కార్యాలయంలో మాలల ఆత్మీయ సమావేశంలో అచ్చెన్నాయుడును సత్కరించిన నేతలు, కార్యకర్తలు

**గుంటూరు, జూన్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:** దివంగత ఎన్టీఆర్ తెదేపాను స్థాపించిన తర్వాతే బడుగు, బలహీనవరా ్గలకు ఆత్మగౌరవం, మర్యాద దక్కిందని ఎపి తెదేపా అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మనకు హక్కులను కల్పించారని, కానీ స్వాతంత్ర్య వచ్చాన 35 ఏళ్ల దేశంలో రాజ్యాంగం సరిగా అమలు కాలేదన్నారు. రాజ్యాంగం రాసిన అంబేద్కర్‌కు కూడ గతంలోగౌరవం దక్కని పరిస్థితి అన్నారు.. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా ఉన్నపుడు అంబేద్కర్‌కి భారతరత్న ఇచ్చి గౌరవించారని అన్నారు.

మెయిన్‌లో

## పెండింగ్ కేసులను త్వరగా దర్యాప్తు పూర్తిచేయాలి

**- నేర సమీక్షలో ఎస్పీ ఆరిఫ్ హఫీజ్**

**గుంటూరు క్రైమ్, జూన్ 27, ప్రభాతవార్త :** జిల్లా పోలీసు కార్యాలయంలో అధికారులతో ఉన్న కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం నేర సమీక్షా సమావేశం జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ నిర్వహించారు.సమావేశంలో లాంగ్ పెండింగ్ కేసులు,వాటికి సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకొని సాధ్యమైనంత త్వరగా దర్యాప్తు పూర్తిచేయాలని అధికారులకు ఎస్పీఆదేశాలు జారీచేశారు.జిల్లాలో ప్రతిపోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉండాలని వారికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని అధికారులను



ఆదేశించారు.29వ తేదిన బక్రీద్ పండుగను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రత్యేకదృష్టి సారించాలని,టీమ్‌లతో కలసి ఇరువురు సమన్వయంతో పనిచేసి ఎలాంటి సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. పోక్సోయాక్ట్ కేసులు,మహిళలకు సంబంధించిన కేసులు ,రోడ్డు ప్రమాదాల కేసులు ప్రాపర్టీ కేసులు,మిస్సింగ్ కేసులు మొదలైన కేసులు అరికట్టే విధంగా ప్రతి అధికారి పనిచేయాని



సూచించారు.జిల్లాలో పనిచేస్తున్న ప్రతిపోలీస్,అధికారులు,సిబ్బంది పారదర్శకంగా పనిచేయడం,నిజాయితీగా విధులు నిర్వహించాలని ఎట్టి పరిస్థితుల్లో అవినీతిని ఉపేక్షించేది లేదని ఎస్పీ తెలిపారు.గంజాయి రవాణా,గంజాయి విక్రయాలను సమూలంగా అరికట్టడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు.జిల్లాలో ఇప్పటికే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని గురి ్తంచి పిడి చట్టం ద్వారా రాజమండ్రి సెంట్రల్ జైల్‌కి పంపామని ఇంకా ఎవరైనా అలాంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని గుర్తించాలని,ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు.కోర్టులో నిందితులకు జైలు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకున్నప్పుడే బాధితులకు సరైన న్యాయం చేసినట్లు అవుతుందన్నారు.జిల్లాలో వివిధ కేసుల్లో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు,సిబ్బందిని అభినందించి వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు.జైలు నుండి విడుదలైన పాత నేరస్తులపై నిఘా ఉంచాలని,వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు.దొంగతనం జరిగిన వెంటనే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని నేరస్థుడు వదిలిన సాక్ష్యాదారాలు,సిసి కెమెరాల పుటేజీలను క్రోడీకరించి ముద్దాయిలను పట్టుకొని వారి వద్ద నుండి పూర్తిమొత్తంలో దొంగిలించబడిన సొమ్ము రికవరీ చేయాలన్నారు.మహిళలు,బాలికలు,చిన్నారుల అదృశ్యం అయినట్లు ఫిర్యాదు అందిన వేంటనే ఏ విధమైన అలసత్వం చూపించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.స్టేషన్ పరిధిలో గస్తీ నిర్వహించే సిబ్బందికి సంబంధిత స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ బ్రీఫింగ్ నిర ్వహించి పంపాలన్నారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీతోపాటు క్రైమ్ అడిషనల్ ఎసీ ్ప శ్రీనివాసరావు,అడ్మిన్ అదనపు ఎస్పీ సుప్రజ,ఎఆర్ అదనపు ఎస్పీ కోటేశ్వరరావు,స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ సుభాష్,తుళ్ళూరు డిఎస్పీ పోతురాజు,వెస్ట్ డిఎస్పీ ఉమామహేశ్వరరెడ్డి ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

## పోలవరం పోరుకాక మహాపాదయాత్రకు గిరిజన సంఘం సంఘీభావం

**ఎ కొండూరు, జూన్ 27, ప్రభాతవార్త :**

పోలవరం పోరుకాక మహా పాదయాత్రలో భాగంగా రాజమహేంద్రవరం నిర్వాసితుల పోరాటానికి అడవి వెంకన్నగూడెం, సున్నంవారి గూడెంలో జరుగుతున్న యాత్ర గిరిజన సంఘం రాష్ట్ర



కార్యదర్శి బి.గోపిరాజు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గోపిరాజు సోమవారం ప్రభాత'వార్త'తో మాట్లాడుతూ 3 లక్షల మంది ఆదివాసులను గోదావరిలో ముంచే హక్కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎవరిచ్చారని గోపిరాజు ప్రశ్నించారు. ఆదివాసి చట్టాలను పోలవరం ప్రాజెక్ట్‌లో సమాధి చేయడం దారుణమని ఈ మహా పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణ, మద్దతును చూసైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచన చేయాలని గోపిరాజు కోరారు.

## షవోమి ఇండియా నూతన విడుదల

**విజయవాడ, జూన్ 27, ప్రభాతవార్త :** దేశంలోనే అత్యంత విశ్వసనీయ స్మార్ట్‌ఫోన్, ఏఐఓటి బ్రాండ్ షవోమి ఇండియా తన అత్యంత ప్రతిష్టాత్మకమైన టాబ్లెట్ షవోమి ప్యాడ్ 6ని విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. అత్యంత అధునాత వైర్‌లెస్ ఇయర్‌బడ్‌లు రెడ్‌మి బడ్స్-4 యాక్టివ్ విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ప్యాడ్ 6 రెండు వేరియంట్ 6 జిబి, 128జిబి, 8జిబి, 256జిబి స్టోరేజ్‌ల్లో అందుబాటులో ఉంటుందన్నారు.

# విజయవాడ వార్త

## ఎన్నారై కళాశాలలో మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన

**మేడికొండూరు, జూన్ 27, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని విశదల అడ్డరోడ్డు వద్ద ఉన్న ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మేడికొండూరు సిఐ వాసు,యూత్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ మరియు స్పోర్ట్ ్స అధారిటి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పల్లవి హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా పల్లవి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు లేని ప్రపంచాన్ని సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తుందన్నారు. జిల్లా పిల్లల రక్షణ అధికారి వాసంతి,కళాశాల ప్రిన్సిపాల్ కోటా శ్రీనివాసరావు,పి రవికుమార్,సీతారామయ్య,వివిధ శాఖాధిపతులు, బోధన,భోదనేతర సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న బిల్డింగ్ ఇనస్పెక్టర్ పోస్టులను సత్వరమే భర్తీ చేయాలి

**- మునిపిపల్ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీలక్ష్మికి వినతి - అక్రమ కట్టడాల నిర్మూలనకు ప్రత్యేక దళాన్ని ఏర్పాటు చేయాలి**

**విజయవాడ,జూన్ 27,ప్రభాతవార్త**ఖాళీగా ఉన్న బిల్డింగ్ ఇనస్పెక్టర్ పోస్టులను సత్వరమే భర్తీ చేయాలని పట్టణ ప్రణాళికా సంఘ ఉద్యోగ సంఘాల నాయకులు పురపాలక సంఘ ప్రత్యేక కార్యదర్శి శ్రీలక్ష్మికి మంగళవారం వినతిపత్రాన్ని సమర్పించారు. ఉద్యోగుల సమస్యలను సత్వరంగా పరిష్కరించే చర్యల్లో భాగంగా ఈ రోజున పురపాలక ప్రత్యేక ముఖ్య కార్యదర్శి శ్రీలక్ష్మి అధ్యక్షతన సచివాలయంలో ఉద్యోగ సంఘాల నాయకుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో పట్టణ ప్రణాళికా విభాగం ఉద్యోగ సంఘ ప్రతినిధులు హాజరై తమ సమస్యలను వివరించారు. ప్రణాళికా విభాగంలో అక్రమ కట్టడాల ప్రత్యేక నిర్మూళనా ప్రత్యేక దళం, ఆధునిక యంత్ర సామాగ్రి ఆవశ్యకతను వివరించారు.ఖాళీగా ఉన్న బిల్డింగ్ ఇనస్పెక్టర్ పోస్టులను సత్వరమే భర్తీ చేయాలని కోరారు. వార్డ్ ప్లానింగ్ సెక్రటరీలను బిల్డింగ్ ఇనస్పెక్టరుగా ఎడ్‌హాక్ పదోన్నతి కల్పించాలని,ఉద్యోగస్థులపై వివిధ కేసులను సత్వరమే విచారించి తగు చర్యలు తీసుకోవాలని,పట్టణ,నగరపాలక సంస్థలలో తనిఖీలు జరిగినపుడు ఏదైనా తేడాలుంటే దానికి సంబంధించిన అధికారిపై మాత్రమే విచారణ జరపాలని విన్నవించారు. అంతేకాక పట్టణాభివృధజ్ఞ సంస్థలల్లో పోస్టులను సత్వరమే మంజూరు చేయాలని,లేకపోతే అక్కడ పనిచేసే సిబ్బంది జీతభత్యాలకు ఆటంకం కల్గుతోందని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు 151,218,223లను అనుసరించి ఉద్యోగుల నియామకాలను వివిధ పురపాలక,నగరపాలక సంస్థలందు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. సమావేశంలో డిటిసిపి విద్యుల్లత,అదనపు డైరెక్టర్ శ్రీనివాసులు,ఎఓ మునిరెడ్డి,ఉద్యోగ సంఘ ప్రతినిథులైన అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి పి.మోహనబాబు,జోనల్ ప్రెసిడెంట్ వసీం బేగ్,ట్రెజరర్ వెంకట కృష్ణలు పాల్గొన్నారు.



పురపాలక సంఘ ప్రత్యేక కార్యదర్శి శ్రీలక్ష్మికి వినతిపత్రాన్నిస్తున్న దృశ్యం

## సామాన్యుడికి అందని టమాటా ధర

**కారంపూడి, జూన్ 27 ప్రభాతవార్త:** ప్రతి కూరలో మహిళలు టమాటా వినియోగించడం ఆనవాయితి. అలాంటి టమాటా ధర నేడు భగ్గుమంటుంది. కేజీ టమాటా ధర రూ. 110లు పలకడంతో కూరగాయలపై సామాన్య, మధ్య తరగతి కుటుంబాల ప్రజల నిరాశకు



గురవుతున్నారు. గత కొద్ది రోజుల క్రితం స్థానికంగా రైతులు తమ పొలాల్లో టమాటా, మిర్చి పంటలను సాగు చేశారు. టమాటా రూ. 2లు, మిర్చి రూ. 15కే ఇచ్చిన దాఖలాలు ఉన్నాయి. కానీ నేడు ఆ పరిస్థితి కనబడడం లేదు. నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా రావడం, పలు ప్రాంతాల్లో వర్షాలు తక్కువగా నమోదు కావడంతో ధరలు పెరిగినట్లు తెలుస్తోంది. గత యేడాదితో పోల్చితే ఈ యేడాది టమాటా సాగు తక్కువగా ఉన్నట్లు కూరగాయల వ్యాపారులు తెలుపుతున్నారు. ఇతర ప్రాంతాల్లో సాగు చేసిన టమాటాలను తీసుకొచ్చి వ్యాపారులు అమ్మకాలు చేస్తున్నారు. టమాటాలో కూడా నాణ్యత కనిపించడం లేదని మహిళలు తెలుపుతున్నారు. వర్షాభావ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. సామాన్య, మధ్య తరగతి కుటుంబాల ప్రజలు పూటగడిస్తే చాలనే విధంగా ఉన్నారు.

## యార్డుకు 37వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు, జూన్ 27,ప్రభాతవార్త :** గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 37,400 బస్తాల మిర్చి మంగళవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 38,969 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 13,072 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.9,000నుంచి 23,300వరకు,ఐదవ నంబర్ రకం రూ.16,500నుంచి 19,000 వరకు, 273 నంబర్ రకం రూ.12,000 నుంచి రూ.22,000 వరకు, 341 నంబర్ రకం రూ.11,000 నుంచి 20,000 వరకు, తేజ రకం రూ.9,000నుంచి రూ.24,500వరకు, బాడిగి రూ.10,000 నుంచి 25,000వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.14,000 వరకు ధరపలికింది.

## నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయండి

**-మునిసిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్,జూన్ 27,ప్రభాతవార్త** నిర్ణీత గడువు లోగా అంబేద్కర్ స్మృతి వనం పనులు పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన అంబేద్కర్ స్మృతివనంలో 125 అడుగుల విగ్రహం ముఖం,తల రాజ్యాంగ పుస్తకం ఇతర బాగాల వర్క్‌షాప్‌ల నుండి సైట్‌కి వచ్చాయి. స్టెయిన్‌లెస్ స్టీల్ ఆర్మేచర్



ఫ్రేమ్‌వర్క్ తర్వాత ఇన్‌స్టాల్ చేయబడి భాగాలను కార్మికులు ప్యాచ్ చేస్తున్న వర్క్‌ను ఆయన పరిశీలించారు. సంబంధించిన పనులు నిర్ణీత గడుతు లోగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. త్వరగా ఆయన స్థలాన్ని పరిశీలిస్తు న్నారు. మంగళవారం ఆయన అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. ముఖం,ఇతర భాగాలను పరిశీలించారు. విగ్రహం ఉద్యానవన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. పనుల నాణ్యతా ప్రమాణాలను క్వాలిటీ కంట్రోల్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. గ్రానైట్ పుట్పాత్ ల్యాండ్ స్కేప్,కాంపౌండ్ నిర్మాణం తుది దశకు చేరుకుంటున్న పనులను ఆయన పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## రహదారి ఆక్రమణలతో ఎన్‌హెచ్-30పై ప్రమాదాలు

**ఎ కొండూరు, జూన్ 27, ప్రభాతవార్త:**ఇబ్రహీంపట్నం జగదల్‌పూర్ జాతీయ రహదారి-30పై ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో అనేక గ్రామాల్లో ఆక్రమణదారులతో కుచించుకుపోయి ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత విజయవాడ ఎన్‌హెచ్-30 ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ మండలంలోని రామచంద్రాపురం మలుపులో రోడ్డు విస్తరణ పనులు నిలిపివేసి 10ఏళ్లు కావస్తున్నా నేటికి నిర్వాసితులను తొలగించి రహదారి విస్తరణ పనులు పూర్తి చేయలేదు. అలాగే చీమలపాడు ఎ కొండూరు క్రాస్ రోడ్, కంభంపాడు గ్రామాల్లో అనేక మంది వ్యాపారులు, ఇంకా ఇతర వర్గాల ప్రజలు ఆక్రమించుకొని అద్దెలకు షాపులు ఇస్తున్నా అధికారులు చర్యలు తీసుకోకుండా ఆక్రమణ దారులకు వత్తాసు పలుకుతున్నారని, దీనివల్ల రహదారి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఈ జాతీయ రహదారి ప్రమాదాల నివారణకు ఎన్‌హెచ్ విజయవాడ అధికారులు ఎటువంటి హైవేపై వేగం అదుపు చేసే స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోకుండా మైలవరం మండలం బాడవ టోల్‌ప్లాజా ఎన్‌హెచ్-30 అధికారులు టోల్ ఫీ, ఫాస్ట్ ట్రాక్ కింద వేలాది రూపాయలు ప్రతిరోజు వసూలు చేయడం తప్ప జాతీయ రహదారి-30 అభివృద్ధికి గాని, నిర్వాహణకు గాని ఒకపైసా ఖర్చుపెట్టడం లేదని, జాతీయ రహదారిపై గేదెలు ప్రమాదాల వల్ల మృతి చెందుతున్నా వాటి కళేబరాలను తొలగించకపోవడంతో దుర్గంధం వెదజల్లుతుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా ఈ ఎన్‌హెచ్-30 ఉన్నతాధికారులపై తగు చర్యలు తీసుకొని అభివృద్ధి నిర్వాహణ, ఆక్రమణదారుల తొలగింపు చేపట్టి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.

## 'పొన్నూరు రోడ్డు పాపం ఎమ్మెల్యేదే'

**గుంటూరు, జూన్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు సిటీ ప్రధాన రహదారిగా ఉన్న పొన్నూరు రోడ్డు దుస్థితికి కారణం ఎమ్మెల్యే ముస్తఫా చేతగానితనమే నిదర్శనమని తూర్పుతెదెపా ఇన్‌చార్జి మొహమ్మద్ నజీర్ ఆరోపించారు. పొన్నూరురోడ్డును వెంటనే అభివృద్ధి చేయాలని గత నాలుగేళ్ల నుంచి ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు, ఎన్నిసార్లు



మంత్రులకు చెప్పినప్పటికీ, అధికారులను సంప్రదించినప్పటికీ తట్టెడు మట్టి కూడ వేయలేదన్నారు. ఈమేరకు మంగళవారం పొన్నూరు రోడ్డువద్ద నిరసన వ్యక్తం చేశారు. రాజ్యసభసభ్యుడు అయోధ్య రామిరెడ్డికి తెలియజేయాలని నజీర్ వేచిఉండగా, తమపై ఎమ్మెల్యే ముస్తఫా పోలీసులతో తమపై దురుసుగా వ్యవహరి ంచేలా చేశారన్నారని దుస్తులు చింపి పోలీసు జీపు ఎక్కించారని నజీర్ దుయ్యబట్టారు. అనంతరం వీరిని పాతగుంటూరు పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా నజీర్ మాట్లాడుతూ, పొన్నూరు రోడ్డును అభివృద్ధి చేయాలని ప్రభుత్వ పెద్దలకు తెలియచెప్పేందుకు ప్రయత్నించటమే నేరంగా ప్రభుత్వం భావిస్తోందని ఆరోపించారు.

## సీఐ వాసుకు ప్రశంసాపత్రం

**మేడికొండూరు, జూన్ 27, ప్రభాతవార్త :** జిల్లా పరిధిలోని మేడికొండూరు పోలీస్‌స్టేషన్‌లో సీఐగా విధులు నిర్వహిస్తున్న వాసుకు గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ మంగళవారం ప్రశంసాపత్రంతో అభినందించారు.ఈనెల 13న పేరేచర్ల జగనన్న అర్బన్ లే అవుట్లలో జరిగిన హత్య కేసులో నిందితులను చాకచక్యంగా పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచినందుకు ఈ ప్రశంసాపత్రం అందించినట్లు తెలిపారు.

## ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్‌తో నూరుశాతం ఉపాధి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్26, ప్రభాతవార్త:** వర్సిటీలో 2005లో ఏర్పాటుచేసిన ఎంబీఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సుతో విద్యార్థులకు నూరు శాతం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన కోర్సు కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ ఈ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు హెల్త్‌కేర్ ఇండస్ట్రీ, కార్పోరేట్ హాస్పటల్స్, వైద్య విద్య కళాశాలలు, ఫార్మశీ, సప్లయి చైన్ మేనేజ్‌మెంట్ రంగంలో విస్తృత అవకాశాలున్నాయన్నారు. దేశ విదేశాల్లో ఉన్నతశ్రేణి వేతనాలతో ఉద్యోగాలు, పదోన్నతులతో కూడిన అవకాశాలు వస్తాయన్నారు. రాష్ట్రంలో ఈకోర్సును అందిస్తున్న ఏకైక యూనివర్సిటీగా ఏఎన్‌యు నిలిచిందన్నారు. నిష్ణాతులైన అధ్యాపకులతో, పూర్తి మౌలిక వసతులతో , ఆధునిక కంప్యూటల్ ల్యాబ్, లైబ్రరీ, స్మార్ట్ క్లాస్‌రూమ్స్‌తో విభాగం నూతన విద్యార్థులను ఆహ్వానిస్తుందన్నారు. విభాగాధిపతి డాక్టర్ బట్టు నాగరాజు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ కొలాబిరేషన్‌తో సంయుక్తంగా కోర్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఐసెట్ 2023లో ర్యాంకు సాధించిన అభ్యర్థులు కౌన్సెలింగ్ ద్వారా కోర్సులో ప్రవేశాలు పొందవచ్చునన్నారు. కోర్సుకు ఉన్న డిమాండ్‌తో సీట్లు పెంచి మరొక సెక్షన్ ఏర్పాటుచేశామన్నారు. ఈ సెక్షన్ సెల్ఫ్ సపోర్టింగ్ విధానంలో నిర్వహిస్తామన్నారు. కోర్సులో ఉద్యోగాలకు అనేక కార్పోరేట్ కంపెనీలతో ఎంఒయులు చేసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఇంజనీరింగ్ కళాశాల డీన్ ఆచార్య శ్రీనివాసరెడ్డి, పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఉదయకుమార్, రీసెర్చ్‌సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్మయి, విభాగం అధ్యాపకులు డాక్టర్ పి.శ్రీనివాసరావు, డాక్టర్ సాధిఖ్, డాక్టర్ శ్రీధర్, దేవిడ్‌రాజు, డాక్టర్ ప్రసాద్, అంబేద్కర్ చైర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అబ్రహాం లింకన్ తదితరులు పాల్గొన్నారు.



## వైకాపా పాలనలో పూర్తిగా దెబ్బతిన్న ఆర్థిక రంగం

**గుంటూరు క్రైమ్, జూన్ 27, ప్రభాతవార్త :** వైసీపీ అధికారం చేపట్టిన నాలుగు సంవత్సరాల్లో రాష్ట్రం ఆర్థికంగా తీవ్రస్థాయిలో దెబ్బతిందని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ ఆరోపించారు.మంగళవారం అర్బన్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ప్రభాకర్ మాట్లాడారు.జగన్‌రెడ్డి అరాచక పాలన వలన ధరల పెరుగుదల,విద్యుత్ చార్జీలు,పన్నులు,నిరుద్యోగం, వ్యాపారాల్లో నష్టం వంటి సమస్యలు రాష్ట్ర ప్రజలను ముఖ్యంగా పేదలను భాదిస్తూనే ఉన్నారని మండిపడ్డారు.వైసీపీ తమ చేతకాని విధానాల వ ల్ల అసమర్థత పరిపాలన వల్ల రాష్ట్రంలోని పేద ప్రజలు పేదలుగానే ఉండిపోయారన్నారు.ఈ నాలుగున్నర సంవత ్సరాల్లో జగన్‌రెడ్డిమొదలుపెట్టి, పూర్తిచేసిన ఏ ఒక్క ప్రాజెక్ట్ అయిన ఉందా అని ప్రశ్నించారు. కాగా భవిష్యత్తుకు గ్యారంటీ మినీ మేనిఫెస్టో ద్వారా తెదేపా మహిళలకు,యువతకు,అన్నదాతకు పేదలకు,ఎంతోమేలు జరుగుతుందన్నారు ..రైతన్న ఆత్మహత్యలు,నేరాలు,ధరల పెరుగుదల,మారక ద్రవ్యాల సమస్య (డ్రగ్స్ గంజాయి) రాష్ట్రంలో విపరీతంగా పెరిగిపోయారన్నారు.రానున్న ఎన్నికలు చారిత్రాత్మకం కానున్నాయి.భారతదేశంలో అత్యంత అవినీతి పని ఏదైనా ఉందంటే అది వైసీపీ అని చెప్పుకోవచ్చని ఎందుకంటే భారతదేశంలో ఉన్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఎలా అయ్యాడని ప్రశ్నించారు.



## ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే సిఎం జగన్

**మేడికొండూరు, జూన్ 27, ప్రభాతవార్త :**

ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు.మేడికొండూరు మండలం సిరిపురం గ్రామంలో



జగనన్న సురక్ష కార్యక్రమం గ్రామ నాయకులు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కత్తెర సురేష్‌కుమార్ హాజరై కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ సంక్షేమం అందేలా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చర్యలు తీసుకున్నారని,ఎవరికైనా అందకుంటే వారికి అందేలా జగనన్న సురక్ష పథకం ప్రవేశపెట్టారని చెప్పారు. సిరిపురం గ్రామ సర్పంచ్ కుంభ త్రివేణి,కంకణాల పరమేశ్వరరావు,వైస్ సర్పంచ్ సాంబశివరావు,గ్రామ ప్రెసిడెంట్ వైసీపీ శౌరెడ్డి,విజయమ్మ ఎంపిపి మన్నవ స్వప్న,మండల వైస్ ఎంపిపి భవనం రాజశేఖర్‌రెడ్డి,జెడ్పీటీసీ కందుల సిద్దయ్య పలువురు వైసీపీ నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

# పేద బాలికలకు సైకిళ్ళ పంపిణీ

**తాడేపల్లి, జూన్ 27, ప్రభాతవార్త :** రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో పెదవడ్లపూడి విజేత హైస్కూల్ ఆవరణలో పాఠశాలకు వెళ్ళే 36మంది పేద బాలికలకు సైకిళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు త్రిపురమల్లు సతీష్ మాట్లాడుతూ బాలికల విద్యను ప్రోత్సహించడం, లింగ వివక్షను అరికట్టాలన్న ప్రధానోద్దేశ్యంతో రూ.2,16,000లతో ఈ తరహా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల్లో 8,9,10తరగతులకు చెందిన 36 మంది బాలికలకు ముఖ్యఅతిధి, రోటరీ క్లబ్ ట్రైనర్ యిసునూరు అనిల్‌చక్రవర్త చేతుల మీదుగా సైకిళ్ళు పంపిణీ చేశారు. సైకిళ్ళు పొందిన బాలికలు ఆనందం వ్యక్తంచేశారు. స్కూల్‌కి వెళ్ళడానికి చాలా అసరాగా ఉంటుందని రోటరీ క్లబ్ వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ అందే మురళీ, కోశాధికారి గాజుల శ్రీనివాసరావు, విజేత హైస్కూల్ కరస్పాండెంట్ శాఖమూరి ఉమామహేశ్వరరావు, సభ్యులు మాదాల రమేష్‌బాబు, డైరెక్టర్స్ ధనలక్ష్మి, నిరంజన్ గుప్తా, భిక్షారావు, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.



# యువగళం పాదమాత్రలో లోకేష్‌బాబు వెంట నడవటం లభించిన అదృష్టం

## రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి పాలడుగు ప్రణీత్

**తెనాలి, జూన్ 27, ప్రభాత వార్త :** రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలన కారణంగా యువత జీవితాలు నిర్వీర్యం అయిపోతున్నాయని, చైతన్యం కోల్పోయి మాదక ద్రవ్యాలకు బానిసలై యువత తమ భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్న తరుణంలో వారిలో భరోసా నింపేదిశగా తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్రలో 1800కిలో మీటర్ల మైలు రాయి వరకు ఆయన వెంట నడటం అదృష్టంగా భావిస్తున్నాని తెనాలికి చెందిన రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి పాలడుగు ప్రణీత్ అన్నారు. మంగళవారం లోకేష్‌బాబు యువగళం పాదయాత్ర 1800కిలో మీటర్లు చేరుకోవడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రారంభం నుండి లోకేష్‌బాబుతో అడుగులో అడుగేస్తూ పాదయాత్రలో పాల్గొన్న అనుభవాలను ప్రణీత్ మీడియాతో పంచుకున్నారు.



# ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలం

## మాజీమంత్రి..టీడీపీ సీనియర్ నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్

**కొల్లివర, జూన్ 27 ప్రభాతవార్త:** ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని మాజీమంత్రి..టీడీపీ సీనియర్ నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శిరిపురంలో నిర్వహించిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆలపాటి మాట్లాడుతూ ఇసుక..సిమ్మెంట్.ఇనుము ధరలు ఆకాశాన్నంటాయని దీంతో పేద ప్రజలు గృహనిర్మాణాలు చేపట్టలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. టీడీపీ పాలనలో గృహ నిర్మాణాలకు రూ.2 లక్షల 50 వేలు ఇవ్వటం జరిగిందన్నారు. నవరత్నాల పేరుతో పేద ప్రజలను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రాభివృద్ధి శూన్యమన్నారు. కల్తీ మద్యం వలన ప్రజలు ఆనారోగ్యానికి గురవుతున్నారన్నారు. వైసీపీపాలనలో ప్రజలు ఆనందంగా లేరన్నారు. టీడీపీని అధికారంలోకి తీసుకురావటానికి ప్రతి కార్యకర్త సైనికునిగా పనిచేయాలన్నారు. టీడీపీ పాలనలో పేదలకు మౌళిక వసతులు కల్పించామన్నారు. మాజీ సర్పంచ్ పోపూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో మన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. సమావేశంలో టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి, మాజీ సర్పంచ్ నంగళం సత్యవతి, నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి, కోటా మార్కండేయులు, దర్శి జీవరత్నం, కనపాల రవి, పోపూరి రామలింగేశ్వరరావు, తుమాటి రాజశేఖర్, దాసరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# శివలూరులో రూ.38.26 లక్షలతో పూడికతీత పనులు

## ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**కొల్లివర. జూన్ 27 ప్రభాతవార్త:** ఇరిగేషన్ శాఖ ద్వారా రూ.38.26 లక్షలతో శివలూరులో డ్రైనేజి, పంటకాల్వల పూడికతీత పనులను చేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు, మంగళవారం మండల పరిధిలోని శివలూరులో స్థానిక నాయకులతో కలసి శివకుమార్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన దృష్ట్యా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా పూడికతీత పనులు త్వతితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించటం జరిగిందన్నారు. శివలూరు వంతెన నుండి కాల్వపనులను..స్మశానం వద్ద రోడ్డు పనులను రెండు మూడురోజుల్లో ప్రారంభించి నెలరోజుల్లోగా పూర్తిచేయనున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి, సర్పంచ్ బొంతు వేణుగోపాలరెడ్డి, ఇరిగేషన్ ఈఈ పులిపాక వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ కారుమంచి పృధ్వికుమార్, మాజీ సర్పంచ్ బొమ్ము సాంబిరెడ్డి, నాయకులు భీమవరపు సంజీవరెడ్డి, కొల్లి రాఘవారెడ్డి, భీమవరపు శివకోటిరెడ్డి, పిల్లి గంగాధర్, జొన్నల వీరారెడ్డి, దాది సుబ్బారావు, బొంతు వెంకటరెడ్డి, దాది ప్రభాకర్, పచ్చవ రమేష్, తమ్మా కృష్ణారెడ్డి, బాదం సురేష్, దర్శి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



# కుష్టువ్యాధిని తొలిదశలో గుర్తిస్తే సత్వర చికిత్స

**కొల్లివర, జూన్ 27 ప్రభాతవార్త:** కుష్టువ్యాధిని తొలిదశలో గుర్తిస్తే సత్వర చికిత్స ద్వారా నయం చేయవచ్చని మండల వైద్యాధికారి లక్ష్మీసుధ పేర్కొన్నారు. మంగళ వారం జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండల గ్రామాల్లోని ఆరోగ్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆషా కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి సర్వే నిర్వహించి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భ:గా లక్ష్మీసుధ మాట్లాడుతూ కుష్టువ్యాధి నిర్ధారణ విషయంలో ఆరోగ్య సిబ్బందికి మండల ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో లెప్రసీ డిప్యూటి పారా మెడికల్ ఆఫీసర్ శ్యామ్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విజ్ఞాన్స్ లారా ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు బీ సర్టిఫికెట్స్ ప్రధానం

**పొన్నూరు, జూన్ 27, ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 30మంది ఎన్‌సీసీ విద్యార్థులకు గుంటూరులోని 10 ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్‌కు చెందిన హవల్దార్ తేజేంద్రకుమార్, సుబేదార్ గురవింద్ సింగ్‌లు సోమవారం బీ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పణీంద్రకుమార్ మాట్లాడుతూ రాతపరీక్ష, ప్రాక్టికల్ పరీక్షలకు హాజరైన 30మంది విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణతతో సర్టిఫికెట్లను సాధించారని చెప్పారు. వీరిలో సీఎస్ఈ 16, ఈసీఈ 8, ఈఈఈ 3, ఐటీ విభాగం నుంచి ఒక విద్యార్థి ఉన్నారని వెల్లడించారు. అనంతరం విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాల లోని 10 ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్‌కు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు వడ్లమూడి గ్రామంలో టేక్ ఏ స్టాండ్ బీ డ్రగ్ ఫ్రీ అనే నినాదంతో మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. యువత మత్తును ఆస్వాదించేందుకు బానిసలు కాకూడదన్నారు. వాటి వాడకం వల్ల మెదడుపై మానసిక ఒత్తిడి, శరీరంలోని అంతర్గత అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. డ్రగ్స్ సేవించడం మొదలుపెడితే దాని నుంచి బయటపడటం అంత సులువు కాదన్నారు. ఎన్‌సీసీ బీ సర్టిఫికెట్స్‌ను సాధించిన విద్యార్థులను విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

## - జాయింట్ కలెక్టర్ గనియ రాజకుమారి

**పొన్నూరు, జూన్ 27, ప్రభాతవార్త:** అర్హులందరి చేత తప్పని సరిగా దరఖాస్తు చేయించి పథకాలను అందించే విధంగా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు, కన్వీనర్లు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ గనియ రాజకుమారి ఆదేశించారు. మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామంలో మంగళవారం జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి జగనన్న సురక్ష కార్యక్రమ పనితీరును పరిశీలించారు. ఇంటింటికి తిరిగి వివరాలను నమోదు చేస్తున్నారా..?లేదా.? అనే విషయాలను అడిగి తెలుసుకొన్నారు. జాయింట్ కలెక్టర్ వెంట తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలి

**పొన్నూరు, జూన్ 27, ప్రభాతవార్త:** అన్ని మౌళిక వసతులతో పాటు నాణ్యమైన విద్యనందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను ప్రతి ఒక్కరూ ఆదరించాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ కోరారు. పట్టణంలోని నేతాజీనగర్ పాఠశాలలో మంగళవారం జరిగిన పేరెంట్స్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాలకు అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన జరుగుతుందన్నారు. ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఇతర సామాగ్రి అందజేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# శవ రాజకీయాలకు కేరాఫ్ వైకాపాయే

## - టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు

**పొన్నూరు, జూన్ 27, ప్రభాతవార్త:** శవ రాజకీయాలకు కేరాఫ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీయేనని, ఆ పార్టీ అసత్యాలను నీతులుగా చెప్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెస్ కట్టకుండా వెళ్తున్న లారీని వెంబడించిన నేపథ్యంలో దురుద్దేశపూర్వకం గానే షేక్ హుస్సేన్ బాషాపైకి ఎక్కించి ఆయన మృతికి కారణమయ్యారన్నారు. ఇది ముమ్మాటికి హత్యేనని ఎఎంసి సూపర్‌వైజర్ పోలీసులకు లిఖిత పూర్వకంగా తెలియజేసింది వాస్తవం కాదా? అని వైకాపా నాయకులను ప్రశ్నిస్తున్నామన్నారు. 16వ తేదీన హుస్సేన్ బాషా చనిపోతే ఇంత వరకు మృతుని కుటుంబాన్ని పరామర్శించని వైసిని నాయకులు నీతులు చెప్తున్నారన్నారు. ప్రింట్ మీడియాలో వచ్చిన వార్తలను టిడిపి వారు వ్రాయించారని తప్పుడు ఆరోపణలు చేయడం వాస్తవం కాదన్నారు. చేబ్రోలు వాసి తెనాలి ఎఎంసి ద్వారా అక్రమ వ్యాపారాలు చేస్తున్నారని, గత నెల రోజుల నుండి మాత్రమే పొన్నూరు ఎఎంసి నుండి వ్యాపారం చేస్తున్నారని మీరే ఒప్పుకున్నారు కదా..? మరి నెల రోజుల నుండి అతను ఇక్కడ అక్రమ వ్యాపారాలు చేస్తుంటే మీరు ఏం గాడిదలు కాస్తున్నారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నియోజకవర్గ పోల్ మేనేజిమెంట్ కోఆర్డినేటర్ మాదల వెంకటేశ్వరరావు, టిడిపి పట్టణాధ్యక్షుడు పఠాన్ అహ్మద్‌ఖాన్, నాయకులు చలంశెట్టి సీతారామయ్య, మైనార్టీ విభాగం అధికారప్రతినిధి షేక్ బాజిసాహెబ్, తాడికొండ లక్ష్మీనారాయణచౌదరి, షేక్ సిలార్ బాషా, సుబ్బారావు తదితరులున్నారు.



# టివిఎస్ 100 ధరల శ్రేణి

**విజయవాడ, జూన్ 27, ప్రభాతవార్త :** ప్రపంచంలోనే ప్రసిద్ది చెందిన ద్విచక్ర వాహనాలు త్రీ-వీలర్ల తయారీదార్లు అయిన టివిఎస్ మోటార్ కంపెనీ తమ అత్యంత ప్రాచుర్యం పొందిన టివిఎస్ ఎక్స్‌ఎల్100 కోసం అద్భుతమైన ధరల శ్రేణిని ప్రకటించింది. కిక్‌స్టార్ట్ వేరియెంట్ ఎక్స్ షోరూమ్‌లో లభించనుంది.

# ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో టాటా ఏఐఏ రాణింపు

**విజయవాడ, జూన్ 27, ప్రభాతవార్త:** టాటా ఏఐఏ లైఫ్ ఇన్స్యూరెన్స్ కో లిమిటెడ్ 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.7,093 కోట్లు ఇండివిడ్యువల్ వెయిటెడ్ న్యూ బిజినెస్ ప్రీమియం ఆదాయాన్ని నివేదించింది.. ఇది 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.4,445 కోట్ల కంటే 59శాతం పెరిగింది.. ఈ ప్రదర్శన ఐడబ్ల్యుఎన్బీపీ ఆదాయాల్లో ప్రైవేట్ జీవితబీమా సంస్థల్లో కంపెనీని మూడవ స్థానంలో నిలిపింది. ఆర్థిక సంవత్సరంలో మొత్తం ప్రీమియం ఆదాయం గత ఏఆది రూ.14,445 కోట్లతో పోలిస్తే, ఈ ఏడాదిలో 42శాతం పెరిగి రూ.20,503 కోట్లకు చేరుకుంది. ఈ ఏడాదిలో నికర లాభం నుంచి 2022 ఆర్థిక సంవత్సరంలో రూ.71కోట్ల నుంచి 615 శాతం పెరిగి రూ.506కోట్లకు చేరింది.

# సేవతోనే గుర్తింపు

**పొన్నూరు, జూన్ 27, ప్రభాతవార్త:** సేవతోనే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని, అందుకు నిదర్శనం ఎస్సీ, ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి దేవరకొండ గోపి అని పలువురు నాయకులు కొనియాడారు. హైదరాబాదులో జరిగిన ఆల్ ఇండియా ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవ చేసిన వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. దేవరకొండ గోపి తమ జాతివారికి అర్ధరాత్రి అనక, అపరాత్రి అనక అండగా ఉంటూ సంఘీయుల మన్ననలు పొందారన్నారు. దేవరకొండ గోపి రానున్న కాలంలో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎంప్లాయీస్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ పి.వి రమణ, చంటి, తుపాకుల అనీల్, సాలా ఆదిలక్ష్మి పాల్గొన్నారు.



# లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా వల్లంశెట్టి

**పొన్నూరు, జూన్ 27, ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా వల్లంశెట్టి శ్రీధర్‌ను క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కార్యదర్శిగా కొమ్మూరి దుర్గారాణి, కోశాధికారిగా జాలాది యానాదిరావులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నూతన క్లబ్ సభ్యులతో పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ యం.శ్రీనివాసరావు ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే రోశయ్య మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతుందని, క్లబ్ అందించే సేవలు పదిమందికి ఆసరాగా నిలిచాయన్నారు. నూతన క్లబ్ సభ్యులు కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి మంచి గుర్తింపు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ మేళం కృపానందం, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ కోట శ్రీనివాసరావు, స్వర్ణపురి మహిళ జోన్ ఛైర్మన్ పరాశరం రంగవల్లి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నపూర్ణ బియ్యం పంపిణీ పథకం, బాలాజి స్కూల్ వారికి మంచి నీళ్ల ట్యాంకు అందజేత, పేదలకు దుప్పట్ల పంపిణీ, స్కూల్ పిల్లలకు నోటు పుస్తకాల పంపిణీ, తదితర సేవా కార్యక్రమాలను నిర్వహించారు.



# ఈ స్టాంప్ వినియోగం వల్ల ఎక్కువ లాభాలు

## సబ్ రిజిస్ట్రార్ కె.బాలగురవయ్య

**తెనాలి, జూన్ 27, ప్రభాత వార్త :** రిజిస్ట్రేషన్ వ్యవహారాలకు సంబంధించి స్టాంపుల కొరతను నకిలీ స్టాంపుల విక్రయాలను అధిగమించేందుకు ఈస్టాంప్ వినియోగం చక్కని పరిష్కారమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఈ స్టాంప్ పేపర్ల వినియోగం పట్ల వినియోగదారులు ఆసక్తిని పెంచుకోవాలని తెనాలి పట్టణానికి చెందిన సబ్ రిజిస్ట్రార్లు కె.బాలగురవయ్య, కె.బాలాజీసింగ్‌లు పేర్కొన్నారు. మంగళవారం తెనాలి కొత్తపేటలోని సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో సిఎస్‌ఇ వాసవి డిజిటల్ సర్వీసెస్ నిర్వాహకులైన గుడివాడ వెంకటరత్నంకు లభించిన అనుమతుల మేరకు ఈస్టాంప్ విధానాన్ని ప్రారంభించారు. ఈ స్టాంపును శాఖమూరి రామమోహనరావుకు విక్రయించారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రారు బాల గురవయ్య మాట్లాడుతూ మార్కెట్‌లో స్టాంపుల కృత్రిమ కొరతను నివారించి ప్రజలందరికి అందుబాటులోకి తీసుకువచ్చిన ఈ స్టాంప్ విధానం సద్వినియోగం చేసుకోవాలన్నారు. అగ్రిమెంట్లు, బ్యాంకు లోను అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లకు సంబందించిన, నాన్ జ్యూడియల్ స్టాంపులను ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సబ్ రిజిస్ట్రార్ల కార్యాలయ సిబ్బంది, రైటర్లు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలపై ప్రత్యక్ష పోరాటాలు చేపడతాం

**తెనాలి, జూన్ 27, ప్రభాత వార్త :** ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకై ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ సంస్థలు ఉద్యమ స్ఫూర్తితో పోరాటాలు చేపడతామని ఆ సంస్థల జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్, ఎఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి పల్నాటి నాగరాజులు అన్నారు. రాజకీయంగా సైద్దాంతికంగా విద్యార్ధులను చైతన్య వంతులను చేయడానికి గుంటూరు విజ్ఞాన మందిరంలో జరుగుతున్న విద్యా, వైజ్ఞానిక, రాజకీయ సిద్ధాంత శిక్షణా తరగతులను మంగళవారం పాల్గొన్న తెనాలి ప్రాంత నాయకులు రాబోయే రోజుల్లో చేపట్టే కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఐ కార్యదర్శి మద్దినేని కిరణ్‌బాబు, తెనాలి పట్టణ ఎఐవైఎఫ్ కార్యదర్శి బిల్లా రాజేష్, ఎఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి చెన్నూరి సాయి, భాను, కోటయ్య, గోపి, కోలా శేఖర్, యార్లగడ్డ గోపి, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



# కాళ్ళకూరి నారాయణరావు రచనా సాహిత్యం అజరామరం

**తెనాలి, జూన్ 27, ప్రభాత వార్త :** మహాకవి కాళ్ళకూరి నారాయణరావు రచనా సాహిత్యం అజరామరమని పలువురు సాహితీ వేత్తలు ఘనంగా నివాళి అర్పించారు. స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో మంగళవారం ఉదయం మహాకవి కాళ్ళకూడి నారాయణరావు వర్ధంతి సభను కళల కాణాచి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రముఖ రంగస్థల నటీమణి బుర్రా జయలక్ష్మీ జ్యోతి ప్రకాశనతో ప్రారంభమైన వర్ధంతి సభకు కళల కాణాచి సంస్థ ప్రధాన కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు అధ్యక్షత వహించగా కాళ్ళకూడి వారి సాహిత్యంపై పలువురు సాహితీ వేత్తలు విశ్లేషణ పూర్వక ఉపన్యాసం చేశారు. ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ వాడ్రేవు సుందరరావు కాళ్ళకూరి వారి నాటకేతర సాహిత్యంపై ప్రసంగించగా ప్రముఖ పద్యనాటక దర్శకుడు డాక్టర్ నిభానుపూడి సుబ్బరాజు కాళ్ళకూరి వారి వరవిక్రయం నాటకాన్ని విశ్లేషించారు. ప్రముఖ సాహితీ వేత్త జోత్యుల కృష్ణబాబు కాళ్ళకూరి రచించిన మధుసేన నాటకాన్ని విశ్లేషించగా వాడవాడలా ప్రదర్శితమైన చింతామణి నాటకం ప్రాముఖ్యతను ప్రముఖ సాహితీవేత్త పిన్నమనేని మృత్యుంజయరావు విశ్లేషించారు. కళల కాణాచి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సాయిమాధవ్ మాట్లాడుతూ మరో 100సంవత్సరాలు గడచినా కాళ్ళకూరి వారి సాహిత్యం సజీవంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని, షేక్ అబ్దుల్ హకీంజాని, పలువురు సాహితీ వేత్తలు, కళాకారులు పాల్గొన్నారు. సాయంత్రం కార్యక్రమాల్లో కాళ్ళకూరి వారు రచించిన పద్యనాటకాన్ని మదిరకు చెందిన సుమిత్ర యూత్ అసోసియేషన్ వారు సందర్భోచిత సంభాషణలతో కాళ్ళకూరి వారి నాటక ప్రాధాన్యతను చాటుతూ పద్యాలను జోడించి పద్యనాటకంగా ప్రదర్శించడం ఒక ప్రయోగంగా ప్రేక్షకులు ఆస్వాదించారు. డాక్టర్ నిభానుపూడి సుబ్బరాజు దర్శకత్వం వహించిన వరవిక్రయం పద్యనాటకం ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. కళల కాణాచి సంస్థ కార్యవర్గ సభ్యులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



# తెనాలి డివిజన్‌లో విద్యుత్ ప్రమాదాలకు తావ్వికండి

**తెనాలి, జూన్ 27, ప్రభాత వార్త :** వేసవి కాలం ముగిసి ఈదురు గాలులు, వర్షాలు చోటు చేసుకున్న క్రమంలో తెనాలి డివిజన్‌లో పలు చోట్ల పొలాల్లో ఉన్న విద్యుత్ స్థంబాలు వరగడం, విద్యుత్ లైన్లు క్రిందకు జారడం వంటి సమస్యలు ఉత్పన్నమయ్యాయని వాటిని పరిష్కరించే దిశగా యుద్ధ ప్రాతిపధికన చర్యలు తీసుకోవడం జరిగిందని తెనాలి డివిజన్ డి.ఇ.వి.వి.చిరంజీవి పేర్కొన్నారు. మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెనాలిలో డివిజన్‌లోని తెనాలి, దుగ్గిరాల, కొల్లిపర, వేమూరు, కొల్లూరు, చుండూరు, అమర్తలూరు, భట్టిప్రోలు, చేబ్రోలు, రేపల్లె పట్టణాలు, మరియు మండలాల ప్రాంతాల్లో ఎక్కడైనా సరే విద్యుత్ స్థంబాలు ఒరిగినవి ఉన్నా, విద్యుత్ వైర్లు జారినా ఆ సమాచారాన్ని వెంటనే సంబంధిత విద్యుత్ స్టేషన్లలో పిర్యాదు చేసి విద్యుత్ ప్రమాదాలకు అవకాశం లేకుండా చూడాలని విద్యుత్ స్థంబాలను, లైన్లను సరిచేసే కార్యచరణ కొనసాగుతున్నందున ప్రజలు ఈ విషయాన్ని గ్రమనించి విద్యుత్ స్థంబాలకు సంబంధించి విద్యుత్ లైన్లకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్నా తక్షణమే తెలియజేసి విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా సహకరించాలని కోరారు.



# పురవీధుల్లో శోభను చాటిన ఇస్కాన్ శ్రీకృష్ణ రధయాత్ర

**తెనాలి, జూన్ 27, ప్రభాత వార్త :** స్థానిక నాజరుపేటలోని ఇస్కాన్ శ్రీ కృష్ణ మందిరం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ రధయాత్ర పట్టణ పురవీధుల్లో మంగళవారం విశేషంగా నిర్వహించారు. స్థానిక శివాజీచౌక్ సెంటర్ నుండి ప్రారంభమైన రధయాత్రలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆత్మీయ అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి రధయాత్రను ప్రారంభించారు. గాంధీచౌక్, రజక చెరువు, గంగానమ్మపేట, మెయిన్‌రోడ్డు, గాంధీచౌక్, బోసురోడ్డుల మీదగా శ్రీకృష్ణ రధయాత్ర కన్యాకపరమేశ్వరి ఆలయానికి చేరుకుంది. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు ఆధ్యాత్మిక ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రధానంగా రధయాత్రలో కొనసాగిన కోలాట భజనలు, విశిష్ట వేషధారణలను చూపరులను ఆకట్టుకున్నాయి. ఇస్కాన్ మందిర నిర్వాహకులు సింహగౌరీదాస్ రధయాత్ర సేవలను పర్యవేక్షించారు.



# నందివెలుగులో 2వ రోజు కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం

**తెనాలి, జూన్ 27, ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు ప్రతి శాసన సభ్యుడు తమ నియోజకవర్గంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల తీరు తెన్నులు తెలుసుకుంటూ ప్రజలకు మరింత చేరువయ్యే కార్యచరణలో భాగమైన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని నందివెలుగు గ్రామంలో 2వ రోజుగా కొనసాగించారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆధ్వర్యంలో గ్రామంలోని అగస్తేశ్వరస్వామి వారి దేవస్థానం ప్రాంగణం నుండి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ దూళిపాళ పవన్‌కుమారన, ఎంపిటిసి 2 షేక్ సిలార్‌జాని తదితర వైసిపి నాయకులు వెంట రాగా ఎమ్మెల్యే శివకుమార్ ప్రతి గడపకు వెళ్ళి ఆ కుటుంబంలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల తీరు తెన్నులను తెలుసుకోవడంతో పాటు గ్రామంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరిస్తూ సంబంధిత పనుల పర్యవేక్షణపై అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా విద్యా రంగంలో చిన్నారుల ప్రగతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న విద్యాదీవెన, అమ్మఒడి, ఫీజు రీయంబర్స్‌మెంట్ వంటి పథకాలు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల స్థాయి వైఎస్ఆర్‌సిపి నాయకులు, గ్రామంలోని వైసిపి నాయకులు, గ్రామ కార్యదర్శులు, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.



# వైద్యఆరోగ్యశాఖలో సువర్ణాధ్యాయం: మంత్రి రజనీ



**చిలకలూరిపేట, జూన్27, ప్రభాతవార్త:** ఆసుపత్రులకు మహర్దశ, వైద్యఆరోగ్యశాఖలో సువర్ణ అధ్యాయం అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. వైద్య ఆరోగ్యరంగానికి సంబంధించి ఏ ఒక్క అంశంలోకూడా రాజీలేకుండా అన్ని సమకూరుస్తూ సువర్ణ అద్యాయాన్ని ముఖ్యమంత్రి జగన్ సృష్టిస్తున్నారని మంత్రి విడదల రజిని తెలిపారు. గాజువాక నియోజకవర్గం కణితి గ్రామంలో రూ1.75కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మంత్రి విడదల రజిని మంగళవారం ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ 16,855కోట్ల రూపాయిలతో గ్రామస్థాయినుంచి రాష్ట్రస్థాయి వరకు మొత్తం అన్ని ఆసుపత్రులు అభివృద్ధి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని మంత్రి స్పష్టం చేశారు. స్దానిక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# మాచర్ల టిడిపి చైతన్య రథయాత్రకు జననీరాజనాలు

: 'ప్రత్తిపాటి'



**చిలకలూరిపేట, జూన్27, ప్రభాతవార్త:** పల్నాడుజిల్లాలో రెండవరోజు మాచర్ల నియోజకవర్గంలో జరిగిన టిడిపి భవిష్యత్‌కు గ్యారెంటీ చైతన్య రథయాత్రకు జనం నీరాజనాలు పలికారని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కారంపూడి మండలం పేటసన్నిగండ్ల వద్ద ప్రత్తిపాటి పుల్లారావు, టిడిపి నేతల బృందానికి మాచర్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. పేటసన్నిగండ్లలో ఆంజనేయస్వామి ఆలయంలో టిడిపి నేతలతో కలసి ప్రత్తిపాటి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్తిపాటి, టిడిపి నేతలు అక్కడ ఉన్న టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కారంపూడి పట్టణంలో నిర్వహించిన చైతన్య రథయాత్రకు టిడిపి కార్యకర్తలు, మహిళలు, యువకులు, చిన్నారులు బారులుతీరి జయజయనినాదాలు చేశారు.

# మాలల ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్లిన పేట నేతలు



**చిలకలూరిపేట, జూన్27, ప్రభాతవార్త:** మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరుగనున్న మాలల ఆత్మీయ సమ్మేళనానికి చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో 50 వాహనాలలో టిడిపి నాయకులు తరలివెళ్లారు. ఈ వాహనాలకు నియోజకవర్గ టిడిపి సమన్వయ కర్త నెల్లూరి సదాశివరావు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, చిలకలూరిపేట, యడ్లపాడు, నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్, ముద్దన నాగేశ్వరారవు, బండారుపల్లి సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సమ్మేళనానికి వెళ్లే ఎస్సి నాయకులు, కార్యకర్తలు మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావును కలిశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వైసిసి ప్రభుత్వ పాలనలో దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయని ప్రత్తిపాటి ఈ సందర్భంగా తెలిపారు.

# 'వార్డుల్లో టిడిపి భవిష్యత్ గ్యారెంటీ'




**చిలకలూరిపేట, జూన్27, ప్రభాతవార్త:** పట్టణంలో పలు వార్డులలో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. 36వ వార్డులో ఈ కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ రాయని హరిత, టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి షేక్ జరీనా సుల్తానా, నియోజకవర్గ టిడిపి మహిళ ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మి, టిడిపి నాయకులు ఈదర వెంకట్రావు, రాయని శ్రీనివాసరావు, అల్లా హనుమంతురావు, కొమ్మినేని హరిబాబు, నాగబైరు సుబ్బాయమ్మ, పొదిలి కాశియ్య, మానం అనిత తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా 10వ వార్డులో టిడిపి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆ వార్డు నాయకులు ఎస్‌ఎం కమాల్‌భాష, షేక్ అజారుద్దీన్, షేక్ దరియావలి, గణేషుని సాంబశివరావు, అమరా రమాదేవి, అరుణ, అయూబ్‌ఖాన్, షేక్ కరిముల్లా, షేక్ మజహరుద్దిన్, మహ్మద్ రఫీ, సయ్యద్ జానీ, రఫి, సాదిక్, హబీబ్‌లు నిర్వహించారు. నాదెండ్ల మండలం అమీన్‌సాహెబ్ పాలెం గ్రామంలో రెండవరోజు టిడిపి భవిష్కత్‌కు గ్యారెంటీ కార్య క్రమాన్ని రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, టిడిపి నాయకులు పూనాటి కోటేశ్వరరావు, గు ర్రం హరి, సుబ్బారావు, వై కోటేశ్వరరావు, మస్తాన్‌వలి, సాంబశివరావు, పుల్లారావులు నిర్వహించారు.

# అసిస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ




**చిలకలూరిపేట, జూన్27, ప్రభాతవార్త:** ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్ద అసిస్ట ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ రహదారి ప్రక్కన ఉన్న అసిస్ట్ కార్యాలయంలో గుంటూరు, ప్రకాశం జిల్లాలలోని పలు హైస్కూల్స్‌కు చెందిన 200మంది విద్యార్ధినిలకు ఉచితంగా సైకిళ్లు అందచేశారు. వీటిని అసిస్ట్ డైరక్టర్ జాష్టి రంగారావు, అసోసియేట్ డైరక్టర్లు జాష్టి కృష్ణ హరీష్, జాష్టి విష్ణుప్రియ, మూర్తి, సూర్యనారాయణ లు అందచేశారు. సైకిళ్లు అందుకున్నవారిలో పట్టణంలోని ఆర్‌విఎస్‌సివిఎస్ హైస్కూల్ విద్యార్ధినిలు, బిఆర్‌ఐజి హైస్కూల్, తిమ్మాపురం హైస్కూల్, పురుషోత్తమపట్నానికి చెందిన ఎస్‌పిటిఆర్‌కెఎం హైస్కూల్, ప్రకాశం జిల్లా కొండమంజు లూరుకు చెందిన హైస్కూల్ విద్యార్ధినిలకు ఈ సైకిళ్లను అందచేశారు. ఒక్కొక్క సైకిల్ విలువ రూ5వేలు కాగా మొత్తం 200 సైకిళ్లు రూ10లక్షలతో కొనుగోలు చేసి విద్యార్ధినిలకు ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ డిప్యూటి డైరక్టర్లు రామారావు, రవిబాబు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆర్థికసాయం




**చిలకలూరిపేట, జూన్ 27, ప్రభాతవార్త:** విద్యలో ప్రతిభకలిగి రాణించేవారికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ ప్రోత్సహిస్తుందని సంస్ద చైర్మన్ షేక్ జాన్‌సైదా అన్నారు. మంగళవారం పట్టణంలోని 30వ వార్డు పురుషోత్తమ పట్నంకు చెందిన షేక్ ఉమర్, షేక్ అబ్దుల్ భాషాలు 10వతరగతిలో 500కు పైగా మార్కులు తెచ్చుకున్నారు. కాగా వారిద్దరికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర మన్ షేక్ జాన్‌సైదా ఒక్కొక్క విద్యార్ధికి రూ10వేల వంతున రూ20వేలు అందచేశారు. అదేవిధంగా పట్టణంలోని 19వ వార్డు కావమ్మగుడి వీధిలో నివాసం ఉంటున్న సయ్యద్ మనీషసుహానాకు వైద్య ఖర్చుల నిమిత్తం జాన్‌సైదా రూ10వేలు ఆర్ధిక సహయం అందచేశారు. ఈ కార్యక్రమాలలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, పోతవరం సర్పంచ్ భాష, మానుకొండ శేషిరెడ్డి, సయ్యద్ జమీర్, పట్నం కరిముల్లా, లాలు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళకు ఆర్థికసాయం



**చిలకలూరిపేట, జూన్ 27, ప్రభాతవార్త:** మండలంలోని కోమటినేనివారిపాలెం గ్రామంలో నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన మండవ రమేష్‌బాబు కుమార్తె రేణుకకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ30వేలు ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్ సభ్యులు అందచేశారు. కోమటినేని శ్రీనివాసరావు, బొడ్డు అశోక్, పుల్లారావు, శివశంకరరావు, నాగమల్లేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సూరిబాబు, డి కోటేశ్వరరావు, కాటా శ్రీధర్, ఖాజావలి, పావులూరి శ్రీనివాసరావు, కొండ్రగుంట శ్రీనివాసరావు, కుర్రా అప్పారావు, టి శివశంకర్, సురేష్‌కుమార్, వసంత్, పి సునీల్, ఎన్ శ్రీరామ్మూర్తి, శ్రీరాములు, హరిబాబు, పోపూరి రాఘవయ్య, భక్తవత్సలం, బత్తినేని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# బస్సు యాత్ర అట్టర్‌ప్లాప్...అందులో చెప్పినవన్నీ అబద్దాలు

: ఎమ్మెల్యే గోపిరెడ్డి



**నరసరావుపేట, జూన్ 27 ప్రభాతవార్త :** బస్సు యాత్రలో టిడిపి నేతలు చెప్పినవన్నీ అబద్దాలేనని, ఆ కార్యక్రమం మొత్తం జనాలు లేక అట్టర్‌ప్లాప్ అయ్యిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం స్ధానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాస్తవాలు తెలిసినా అబద్దాలను నిజాలుగా ప్రచారం చేసుకోవడం టిడిపికి అలవాటుగా మారిందన్నారు. టిడిపి సర్వేలోనే నరసరావుపేట ఎలక్షన్ జరిగితే 20 వేల ఓట్లతో ఆ పార్టీ అభ్యర్థి ఓడిపోతాడని స్పష్టంగా తేలిందన్నారు. జెఎన్‌టియు కళాశాల నిర్మాణ పనులు రూ.150 కోట్లతో జరుగుతున్నాయన్నారు. 2014లో అప్పటి మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి అనుమతులు తీసుకువచ్చారని గుర్తు చేశారు. టిడిపి హయాంలో రూ.3 కోట్లతో ప్రహరీ గోడకు టెండర్ పిలిస్తే కాంట్రాక్టర్‌ను బ్లాక్‌మెయిల్ చేసి తరిమికొట్టారని గుర్తు చేశారు. అదే విధంగా టిడ్కో ఇళ్ళకు సంబంధించి నియోజకవర్గంలో లేనటువంటి వారిని, ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నవారు మొత్తం 300 మంది అర్హత లేని వారికి ఇళ్ళు కేటాయించే కుట్ర చేసి పేద ప్రజలకు దక్కకుండా ప్రయత్నించారన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సైతం కాంగ్రెస్ హయాంలోనే వచ్చిందన్నారు. టిడిపి హయాంలో కేవలం హడావుడిగా వైద్యశాలను ప్రారంభించి చేతులు దులుపుకున్నారని తెలిపారు. హాస్పటల్‌లో ఆక్సిజన్ ప్లాంట్, బాత్‌రూమ్‌లు, కాంపౌండ్ వాల్, వాటర్ ట్యాంక్, సెప్టిక్ ట్యాంక్ తదితర నిర్మాణాలు వైకాపా ప్రభుత్వమే చేసిందన్నారు. జగనన్న కాలనీకి, జెఎన్‌టియు కళాశాల రోడ్లు, ఇతర భవన నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్‌ను అన్ని ప్రభుత్వ అనుమతులతో తీసుకువస్తే అక్కడకు వెళ్ళి అక్రమ మైనింగ్ అంటూ గొడవ చేయడం టిడిపి దౌర్భాగ్యానికి నిదర్శనమని, వారి అబద్దపు హామీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఐసిఏఆర్ ఆధ్వర్యంలో విత్తన పంపిణీ



**నరసరావుపేట, జూన్ 27 ప్రభాతవార్త :** భారతీయ ఉద్యమ పరిశోధన సంస్థ వారి ఆధ్వర్యంలో విత్తనాల పంపిణీని మంగళవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తన పరిశోధకులు, హార్టి కల్చర్, వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. ఉచిత మిరప విత్తనాలను వినియోగించుకోవాలన్నారు. తమిళనాడు నుండి విత్తనాల పరిశోధకులు, సంస్థ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. మిరప పంటలో మెరుగైన వ్యవసాయ పద్ధతులను పాటించాలన్నారు. జిల్లాలో 50 నుంచి 70 వేల హెక్టార్లకు మిరప సాగు పెరిగిందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు రైతులను కోరారు.

# విత్తన షాపుల్లో తనిఖీలు

**నకరికల్లు, జూన్ 27 ప్రభాతవార్త :** నరసరావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు పి.మస్తానమ్మ ఆధ్వర్యంలో పట్టణంలోని విత్తన షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. వారి వెంట మండల వ్యవసాయ అధికారి వి.నరేంద్రబాబు ఉన్నారు. పట్టణంలోని విత్తనాల షాపులతో పాటు ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాలను తనిఖీ చేశారు. విత్తన డీలర్లు ఎవరైనా ఎంఆర్‌పి ధరలకు మించి అధిక ధరలకు అమ్మితే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు కనిపించే విధంగా విత్తనాల ధరలు తెలిపే బోర్డులను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డీలర్లకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో విఏఏలు బోస్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌కు రూ.57 కోట్లు మంజూరు



**నరసరావుపేట, జూన్ 27 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో రూ.57 కోట్లతో ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ భవనాలను నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఇప్పటికే 200 పడకల ఆసుపత్రి అందుబాటులో ఉండగా నాబార్డు నిధులతో 350 పడకలకు విస్తరించనున్నట్లు ఆయన తెలియజేశారు. మంగళవారం ఇందుకు సంబంధించి భూమిని అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత హాస్పటల్‌లో 25 మంది వైద్యులతో పాటు 15 మంది పిజీ వైద్య విద్యార్థులు, అదే స్థాయిలో సిబ్బంది వైద్యసేవలను అందిస్తున్నారని తెలియజేశారు. 700 ఉండే ఓపి 1500 లకు పెరిగిందన్నారు. 250 మంది ఇన్ పేషెంట్లు వైద్యసేవలను పొందుతున్నారని తెలిపారు. నూతనంగా నిర్మించబోయే సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో తల్లి పిల్లల ప్రత్యేక విభాగం, ఎంఆర్‌ఐ స్కానింగ్, సిటీ స్కానింగ్, అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి రానున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఓరుగంటి శేషిరెడ్డి, డాక్టర్ కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# అప్పుఖుల్లాకాలనీకి మౌలిక వసతులు కల్పించాలంటూ వినతి

**నరసరావుపేట టౌన్, జూన్ 27 ప్రభాతవార్త :** పట్టణ శివారులోని అప్పుఖుల్లాకాలనీకి మౌలిక వసతులు కల్పించాలంటూ వినతిపత్రాన్ని మున్సిపల్ అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వై.వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, రామకృష్ణ తదితరులు పాల్గొని మాట్లాడారు. కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరిన నేపథ్యంలో కమిషనర్ రామ్మోహన్‌రావు సానుకూలంగా స్పందించారని తెలిపారు. మౌలిక వసతుల ఏర్పాటుకు గడపగడపకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# టిడిపి ఆధ్వర్యంలో పల్లెనిద్ర



**నరసరావుపేట, జూన్ 27 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని జిల్లా పార్టీ అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ములకలూరు గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమానికి పట్టణం నుండి వాహనాలతో ర్యాలీగా పార్టీ నాయకులు వెళ్ళారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. టిడిపి హయాంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఏ విధంగా జరిగాయో తెలియజేసినట్లు వివరించారు. గడిచిన నాలుగేళ్ళ కాలంలో వైకాపా ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. అధిక ధరలు, వివిధ రకాల పన్నుల భారాలు ప్రజలపై మోపారని కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, డాక్టర్ అరవింద్‌బాబులు తెలియజేశారు.

# తొలి ఏకాదశికి కొండపై ప్రత్యేక పూజలు



**వినుకొండ, జూన్27, ప్రభాతవార్త:** 29న తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా కొండపై వేంచేసి ఉన్న రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద అఖండ జ్యోతి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు శాంతి ఆశ్రమ ట్రస్ట్ కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం ఈ మేరకు విలేకరులతో వివరాలు వెల్లడించారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు స్వామివారికి ప్రత్యేక, విశిష్ట పూజా కార్యక్రమాలు, అఖండ జ్యోతి ప్రజ్వలన తదితర కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. భక్తులు పాల్గొని స్వామివారి తీర్ధ ప్రసాదాలు, ఆశీస్సులు స్వీకరించాలని కోరారు.

# అంగన్‌వాడీ టీచర్ శారమ్మ సేవలు అభినందనీయం



**వినుకొండ, జూన్27, ప్రభాతవార్త:** వినుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఏ సెక్టార్ పరిధిలో అంగన్‌వాడీ టీచర్‌గా ఉత్తమ సేవలందించిన మాచర్ల శారమ్మ పదవి విరమణ అభినందన సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. సిడిపివో అనురాధ, సెక్టార్ పర్యవేక్షకురాలు డి. మరియకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శారమ్మ దంపతులను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో సెక్టార్ లీడర్ ఎస్.కె మున్ని, పద్మ, ప్రసన్నకుమారి, షహనాజ్, మరియమ్మ, షకీలా తదితరులు పాల్గొన్నారు.

# మాలల ఆత్మీయ సమ్మేళనంకు భారీగా తరలివెళ్లిన నాయకులు



**వినుకొండ, జూన్27, ప్రభాతవార్త:** తెదేపా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంకు వినుకొండ నియోజకవర్గం నుంచి భారీగా తరలివెళ్లారు. జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పిలుపు మేరకు ప్రత్యేక వాహనాల్లో వేలాదిగా బల్దేరారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నార్టీ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాలల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమని పలువురు నాయకులు అన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి షమీమ్‌ఖాన్ వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు.

# అక్రమ నిర్మాణాలు ఆపాలి



**వినుకొండ, జూన్27, ప్రభాతవార్త:** స్థానిక ఎన్‌ఎస్‌పి కాలనీలో జరుగుతున్న అక్రమ నిర్మాణ పనులు వెంటనే నిలుపుదల చేయాలని సీపీఎం నాయకులు కె. హనుమంతరెడ్డి, బొంకూరి వెంకటేశ్వర రావులు డిమాండ్ చేశారు. కొందరు వైకాపా నాయకులు అధికారుల అండతో ప్రభుత్వ భూమికి నకిలీ సర్టిఫికెట్ సృష్టించి అక్కడ 15 ఏళ్లుగా నివాసం ఉంటున్న షేక్. రంజాన్‌బి అనే మహిళపై దౌర్జన్యం చేశారని అక్రమ నిరా ్మణాలు చేపడుతున్నారని తెలిపారు. బాధిత మహిళకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# జనసేన మండల ఉపాధ్యక్షునిగా పసుపులేటి వెంకటస్వామి



**రాజుపాలెం, జూన్ 27 ప్రభాతవార్త :** జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షునిగా పసుపులేటి వెంకటస్వామి, అంచుల అనీష్‌కుమార్‌లు నియమితులయ్యారు. పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు వారికి నియామక పత్రాలను అందజేశారు. ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ జనసేనపార్టీని బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమ ంలో మండల ప్రధాన కార్యదర్శి కేదారి రమేష్, కార్యదర్శులుగా బిట్రగుంట సాంబశివరావు, తమ్మిశెట్టి మహేష్, కంభంపాటి వరప్రసాద్, సంయుక్త కార్యదర్శులు పసుపులేటి ఓబయ్య, జి.నాగేశ్వరరావు, దూదేకుల శ్రీను, బాషా, నాగేశ్వరరావు, డేవిడ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యం



**అచ్చంపేట, జూన్ 27 ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల కోసం అనుక్షణం పరితపించిన మహానేత తెదేపా వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ స్ఫూర్తితో పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేసి రానున్న ఎన్నిల్లో తెదేపాను అధికారంలోకి తీసుకురావాలని తెదేపా జాతీయ కార్యదర్శి నారా లోకేష్ సూచించారు. నెల్లూరు జిల్లా గూడూరు కు చేరుకున్న యువగళం పాదయాత్రలో పెదకూరపాడు నియోజకవర్గ తెదేపా నాయకులు వట్టికుంట శేషగిరిరావు కలిసి లోకేష్ పాదయాత్రలో కలిసి మంగళవారం నడిచారు. తెదేపా విజయమే లక్ష్యంగా ఎన్‌ఆర్‌ఐ సింగపూర్ ఫోరం పార్టీకి అండగా ఉంటుందని ఈ సందర్భంగా శేషగిరిరావు లోకేష్‌కి తెలిపారు. సింగపూర్‌లో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినందుకు పెదకూరపాడు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం సేవలందిస్తున్న శేషగిరిరావును ఈ సందర్భంగా లోకేష్ అభినందించారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా తీసుకెళ్ళాలని సూచించారు.

# దాతలకు ఎస్పీ సత్కారం



**నకరికల్లు, జూన్ 27 ప్రభాతవార్త :** జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు ప్రతి సోమవారం అన్నదానం నిర్వహిస్తున్న దాతలను కమిటీ అధ్యక్షులు ప్రవల్లిక సత్యాన్ని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి సత్కరించారు. అదే విధంగా కొత్తూరు గోపిని అభినందించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కె.వి.సుబ్బారావు, ఏఎస్‌పి రాజు, డిఎస్పీ ఆదినారాయణ, కె.వి.మహేష్‌లు అభినందించిన వారిలో ఉన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏవివి రామలింగారెడ్డి, డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. ప్రతి సోమవారం 250 మందికి అన్నదాన సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు ప్రవల్లిక సత్యం తెలియజేశారు.

# కోటప్పకొండలో హుండీ లెక్కింపులు



**నరసరావుపేట, జూన్ 27 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపులు మంగళవారం నిర్వహించారు. దేవస్థానం ఈవో గోలమారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అదే విధంగా అధికారులు ఆర్.వెంకటేశ్వరరావు లెక్కింపులను పర్యవేక్షించారు. హుండీల ద్వారా రూ.53 లక్షల 5 వేల 561లు వచ్చాయని తెలిపారు. గత ఏడాది ఆదాయంతో పోల్చితే ఈ ఏడాది రూ.8 లక్షల 42 వేల 366లు అదనంగా వచ్చాయన్నారు. బంగారం 24 గ్రాములు, వెండి 502 గ్రాములు భక్తులు విరాళాలుగా స్వామివారికి సమర్పించారని ఈవో గోలమారి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

# డిఫరెంట్ థ్రిల్లర్ 'సర్కిల్' ట్రైలర్

నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ నీలకంఠ రూపొందించిన కొత్త సినిమా సర్కిల్ , సాయిరోనక్, బాబాభాస్కర్ ఆర్షిణ్ మెహతా, రొచాపన్నై, నైనా కీలకపాత్రల్లో నటించారు.. ఆరా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎంవి శరత్‌చంద్ర, టి.సుమలత, అన్నిత్‌రెడ్డి, వేణుబాబు అడ్డగడ నిర్మించారు. సరికొత్త థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈసినిమా జూలై 7న విడుదల కానుంది. తాజాగా హైదరాబాద్‌లో ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు నీలకంఠ మాట్లాడుతూ, నా సినిఆమల్లో నాయిక పాత్రలకు మంచి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ఈసినిమాలో అరుంధతి పాత్రలోరిచా పనై కన్పిస్తుందన్నారు.. తనకు



నచ్చిన లైఫ్ స్టైల్‌లో జీవించే అమ్మాయి పాత్ర అన్నారు. స్వతంత్ర భావాలు గల యువతి పాత్రలో నటించిందన్నారు.. ఇందులో ఆమె కొత్తగా ఉంటుందన్నారు. సాయిరోనక్ తన కెరీర్‌లో బెస్ట్ పెర్ఫా మెన్స్ ఇచ్చాడని అన్నారు. ఈచిత్రం థ్రిల్లర్ జానర్‌లోఓమంచి అనుభూతిని పంచే సినిమా అవుతుం దన్నారు. కార్యక్రమంలో నటుడు బాబా భాస్కర్, హీరో సాయిరోనక్, హీరోయిన్లు రిచా పనై, అర్షణ్ మెహతా, నిర్మాత శరత చంద్ర తదితరులు మాట్లాడారు..

# రమేష్ ప్రసాద్‌చే 'ఎస్-99' మోషన్ టైటిల్

టెంపుల్ మీడియా పతాకంపై దర్శకుడు సి.జగన్మోహన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ఎస్-99.. యాక్షన్‌అండ్ థ్రిల్లర్ మూవీగా తెరకెక్కుతున్న ఈచిత్రాన్ని యతీష్ అండ్ నందిని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తునానరు.. తాజాగా ఈచిత్రంమోషన్ టైటిల్‌ను రమేష్ ప్రసాద్ ఆవిష్క రించారు.. అనంతరం యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. రమేష్ ప్రసాద్‌మాట్లాడుతూ, మా నాన్న



గారు సినిమాను చాలా ఇష్టపడేవారని అన్నారు. సినిమాల కోసం మా నాన్నగారు చాలా కష్టప డ్డారని అన్నారు. అదేనన్ను ఉత్సాహపరిచిందన్నారు.సినిమా కోసం పనిచేయాలని అనుకున్నా నని, అందుకే నేను మెకానికల్ ఇంజనీరింగ్ చదివినా, ప్రపంచ వ్యాప్తంగా ప్రసాద్ ల్యాబ్స్‌ను నిర్మించానని అన్నారు. సినిమా అంటే ఒక అద్భుతం కానీ ఇపుడు సినిమాలు థియేటర్లలో సరిగా ఆడటం లేదని అన్నారు.కానీ సినిమాల కోసం చాలా మంది కష్టపడి పనిచేస్తున్నారని అన్నారు. ఈచిత్రం టైటిల్ చాలా కొత్తగా అన్పిస్తోందని అన్నారు.ఈచిత్రాన్ని నిర్మించిన జగన్‌గారికి, ఈసినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అనానరు. త్వరలో ఈసినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోతెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# నాగశౌర్య 'రంగబలి' ట్రైలర్ రిలీజ్

యంగ్ డైనమిక్ హీరో నాగశౌర్య, కొత్త ద్శకుడు పవన్ బాసంశెట్టి దర్శకత్వం వహిస్తున్న కంప్లీట్ ఎంటర్‌టైనర్ రంగబలి..తో వస్తున్నారు. ఎస్‌ఎల్‌విసినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న చిత్రమిది. ఈచిత్రంలో యుక్తి తరేజ కథానాయకిగా నటిస్తోంది..ఈసినిమా టీజర్‌తోపాటు మొదటి రెండు పాటలకు మంచి స్పందన వచ్చింది..మంగళవారం ఈసినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. హీరో తన ఊరుపై తనకున్న అభిమానానికి గల కారణాలను చెప్పటంతో ట్రైలర్ ఆసక్తికరంగా ప్రారంభమవుతుంది. నాగశౌర్య మరోసారిఅద్భుతమైన నటన కనబర్చి కథను భుజానె



ఎత్తుకున్నారని అన్నారు. తన ఎనర్జిటిక్ పెర్ఫామెన్స్‌కు పేరుపొందినశౌర్య మరోసారి ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా నాగశౌర్య మాట్లాడారు. ఈసినిమాపై చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నామన్నారు. దర్శకుడు చెప్పింది చెప్పినట్టుగా తీశారన్నారు. యుక్తితరేజ చాలా బ్యూటిఫుల్‌గా ఉందన్నారు. తనకి చాలా మంచి భవిష్యత్ ఉంటుందనానరు. ఈసినిమా అందరికీ కనెక్ట్ అవుతుందన్నారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చిందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు పవన్, యుక్తి తరేజ మాట్లాడారు.

# ఇంద్ర ఫిలిమ్స్ 'ఉద్యమ కెరటాలు'



ఇంద్ర ఫిలిమ్స్ బ్యానర్ పిడమర్తి రవీంద్ర దర్శకత్వం వహిస్తూ నిర్మిస్తున్నచిత్రం ఉద్యమ కెర టాలు. ఈచిత్రంలో హీరోగా చందు, హీరోయిన్‌గా హాసిని, ప్రీతిసుందర్ నటిస్తున్నారు.. ఈచిత్రం పూజాకార్యక్రమం ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా జరిగింది.. ముఖ్యఅతిథిగా కాసర్ల శ్యామ్, యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. బోలే షావలి సంగీతం అందిస్తున్నారు. కాసర్ల శ్యామ్, గోరేటి వెంకన్న పాటలు రాశారు. కాసర్ల శ్యామ్ మాట్లాడుతూ,గోరేటి వెంకన్న గారితో కలిసి పాటలు రాయటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమలో హీరో చందు, దర్శకుడు పిడమర్తి రవీంద్ర మాట్లాడుతూ,ఈ జనరేషన్ యువతకు తెలంగాణ ఉద్యమ పోరాటాన్ని తెలియజేయటానికి ఈసినిమాను నిర్మిస్తున్నామని తెలిపారు.

# కెరీర్‌లో 31 వసంతాలు కంప్లీట్

ఈ ఏడాది ప్రారంభంలో పఠాన్‌వంటి బ్లాక్ బస్టర్‌తో బాక్సా ఫీసు రికార్డులను కొల్లగొట్టి తన సత్తా చాటారు. బాలీవుడ్ బాద్‌షా షారూక్ ఖాన్.. సెప్టెంబర్ 7న మరోసారి పాన్‌ఇండియా స్థాయిలో సందడి చేయటానికి ఆయన సిద్ధమవు తున్నారు. ఆసక్తిక రమైన విషయం ఏంటంటే.. ఈఏడాదితో ఆయన సినీ జర్నీతో 31 వసం తాలు పూర్తిచేసుకున్నారు.. ఈసందర్భంగా ఆయ న తన అభిమానులు, ఫాలోవర్స్‌తో 'అస్క్ ఎస్ఆర్‌కె' కార్యక్రమంలో పాల్గొన్నారు.

**కవల పిల్లలకు పేరు:**

ఓ మహిళా అభిమాని మాట్లాడుతూ, నేనిపుడు ప్రెగ్నెంట్‌గా ఉన్నాను. డాక్టర్ కవల పిల్లలని చెప్పారు. వారికి పఠాన్, జవాన్ అనే పేర్లు పెట్టాలనుకుంటున్నానని అన్నారు. దానికి షారూక్ స్పందిస్తూ ఇంకా మంచి పేర్లు పెట్టాలని షారూక్ సూచించారు.

**అలా కుదరదు:**

ఓ అభిమాని తన స్నేహితుడు కోసం జవాన్‌లో పాత్రను ఇవ్వాలని కోరాడు. దానికి షారూక్ బదులిస్తూ అలా చేయటం కుదరదని, ప్రేమతో మీ స్నేహితుడికి అర్థమయ్యేలా చెప్పండని అన్నారు

**థియేటర్‌లో ఎంజాయ్ చేయండి::**

జవాన్ సినిమాకు సంబంధించిన ఓప్రశ్నకు షారూక్ ఖాన్ బదులిస్తూ లేదు. బిడ్డా స్నేహి తులతోకలిసి థియేటర్‌లో ఎంజాయ్ చేయాల్సిందే అని అన్నారు.

**'జవాన్' టీజర్ రెడీ:**

జవాన్ టీజర్ గురించి ఓఅభిమాని అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ.. టీజర్ సిద్ధమవు తోంది.. అందరూ ఎంజాయ్ చేసేలా సిద్ధం చేసి చూపి స్తానని అన్నారు.

**జీవితంలో ఉపయోగపడింది:**

గ్రాడ్యుయేషన్ పూర్తయిందని చెప్పిన కొందరు నెటిజన్స్‌కు షారూక్‌సమాధానం ఇస్తూ ఆల్ ది బెస్ట్.. జీవితంలో మీరు నేర్చుకుంది ఉపయోగ పడుతుంది కొన్నిసార్లు అని సమాధానం ఇచ్చారు.





న్యూ ఫోటో షూట్ నికిత శర్మ

యంగ్ ప్రామిసింగ్ హీరో శ్రీవిష్ణు, రామ్ అబ్బరాజు దర్శకత్వంలో కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సామజవరగమన.. మూవీతో రాబోతున్నారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి రాజేష్ దండా నిర్మిస్తున్నారు. అనిల్ సుంకర సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం టీజర్ పాటలకు మంచి స్పందన వచ్చింది.. జూన్ 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో రాబోతోంది.. ఈ నేపథ్యంలో హీరో శ్రీవిష్ణు ఈచిత్రం విశేషాలను తెలిపారు.

# నాన్‌స్టాప్‌గా నవ్వుతూనే ఉంటారు



**ప్రివ్యూస్‌కి ఎలాంటి స్పందన వచ్చింది?**

చాలా పాజిటివ్ స్పందన వస్తోంది.. కేవలం నవ్వించాలనే ఉద్దేశ్యంతో తీసిన చిత్రమిది.. ఫ్యామిలీ, యూత్‌కు చాలా నచ్చు తుంది.. ప్రివ్యూస్ చూసిన ప్రేక్ష కులు నాన్‌స్టాప్‌గా నవ్వు తూనే ఉన్నారు. ఇది అవుట్ అండ్ అవుట్ క్లీన్ ఎంటర్‌టైనర్.. కడు పుబ్బా నవ్విస్తుంది.. చాలా రిలీఫ్‌గా ఉంటుంది.. ఇందులో మాటలు కూడ కొత్తగా ఉంటాయి.

**'సామజవరగమన' పాయింట్ ఏంటి?**

పాయింట్ విషయానికొస్తే తెలుగు సినిమాల్లో ఇప్పటి వరకూ రాని పాయింట్ చెబుతున్నాం.. చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. కొన్ని ఊహించని మలుపులు కూడ ఉంటాయి.. ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందనే నమ్మకం ఉంది.

**ఫ్యామిలీస్‌కి మూడు రోజుల ముందే చూపించారు కదా.. ఈ ఆలోచన ఎవరిది?**

టీం అంతా కలిసి చేసిన ఆలోచన.. ఈసినిమాకోసం ఆహ్వాన యాత్ర చేశాం.. ఆ సమయంలో ఫ్యామిలీస్‌ని కలిసినపుడు వారి కోసం ముందుగానే వేయాలని భావించాం...

**టీషర్ట్‌పై చిరంజీవి ఆటోగ్రాఫ్ తీసుకోవటం ఎలా అన్పించింది?**

చిరంజీవిగారిని ఇంతకుముందు దూరంగా చూశాను.. దగ్గర నుంచి చూడటం అదే మొదటిసారి.. బ్రోచేవారెవరురా.. రాజరాజ చోరచిత్రాలు ఆయన చూశారు. రాజరాజ చోర చూసి పిలిపించినపుడు కోవిడ్ కేసుల వలన కుదరలేదు.. అపుడు మిస్ అయ్యింది ఇపుడు కుదిరింది.

**హాస్య మూవీస్, ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌తోకలిసి పనిచేయటం ఎలా అన్పించింది?**

చాలా కంఫర్టబుల్‌గా పనిచేశాం.. చాలాక్రియేటివ్‌ఫ్రీడమ్ ఇస్తారు. అలాగే అనుకున్న దాని కంటే భారీగా తీశారు. నిర్మాతలు రాజీపడకుండా మస్కట్ తీసుకెళ్లి పాటలు షూట్ చేశారు.

**కొత్త ప్రాజెక్టులు?**

హుషారు' ఫేం హర్షతో యూవీలో ఒక సినిమా చేస్తున్నా.. రాజరాజ చోరకి సీక్వెల్ చేస్తున్నా.

# 'నారాయణ అండ్ కో' కంటెంట్ చాలా బావుంది: అనిల్ రావిపూడి

యంగ్ హీరో సుధాకర్ కోమాకుల హిలేరియస్ ఫ్యామిలీఎంటర్‌టైనర్ నారాయణ అండ్ కో.. చిన్నా పాపిశెట్టి దర్శకత్వం వహించారు. పాపిశెట్టి ఫిల్మ్ ప్రొడక్షన్స్, సుఖ మీడియా బ్యానర్లపై పాపిశెట్టి బ్రదర్స్‌తో కలిసి సుధాకర్ కూడ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, టీజర్, పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రం జూన్ 30న విడుదల కానుంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి, విజయ్ కనకమేడల, హీరో తిరువీర్, నిర్మాత రాజ్ కందుకూరి, ఆర్పీ పట్నాయన్ అతిథులుగా పాల్గొన్నారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో అనిల్ రావిపూడి మాట్లాడుతూ, టీంకు ఆల్‌ది బెస్ట్ అన్నారు. ట్రైలర్ చాలా బాగుందన్నారు. ఫన్ సినిమాలు ఎక్కువగాచేశాను కాబట్టి నాకు జడ్జిమెంట్



బావుందని అన్పించిందన్నారు. ఆడియెన్స్‌కి కూడ నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. టైటిల్ రోల్ చేస్తున్న దేవీ రపసాద్‌గారు, ఆమనీగారు, ఆర్తి, పూజా, టీం అందరికీ బెస్ట్ విషెస్ అన్నారు. హీరో సుధాకర్ కోమాకుల మాట్లాడుతూ, దర్శకుడు చెప్పినపుడు చాలా ఎంజాయ్ చేశానని అనానరు. చాలా మంచి ఫన్‌ఎంటర్‌టైనర్ అన్పించి మొదలు పెట్టామన్నారు. ఈసినిమా చేస్తున్న సమయంలో కొడుకు పుట్టాడని అన్నారు. నాన్నగారి ఆశీస్సులు ఉంటాయన్నారు. ఆర్పీపట్నాయక్ మాట్లాడుతూ, ఈ సినిమా పెద్ద విజయం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. రాజ్ కందుకూరి మాట్లాడుతూ, సుధాకర్ మంచి నటుడిని అన్నారు. అతని బ్రేక్ వస్తుందనే నమ్మకం ఉందన్నారు. పూజాకిరణ్, అర్తపొడి, విజయ్ కనకమేడల, సప్తగిరి, తిరువీర్, దర్శక,నిర్మాత చిన్నా,ఆమని, దేవి ప్రసాద్ మాట్లాడారు.

# 'లవ్ యు రామ్' డిఫరెంట్ లవ్‌స్టోరీ

దర్శకుడు కె.దశరధ్ నిర్మాతగా వ్యవహరిస్తూ కథ అందించిన చిత్రం లవ్‌యు రామ్.. ఈచిత్రానికి డివై చౌదరి దర్శకత్వం వహించటంతోపాటు నిర్మాతగా కూడ వ్యవహరించారు. రోహిత్ బెహల్, అపర్ణ జనారధనన్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈసినిమా టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. జూన్ 30న ఈచిత్రం విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో డివై చౌదరి మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే. ఇప్పటి దాకా చూసిన ప్రేమ కథలకు లవ్‌యు రామ్ చాలా భిన్నంగా ఉంటుంది. ప్రేమించటమే జీవితం అనే నమ్మే ఒక అమ్మాయి, నమ్మించటమే జీవితం



అనుకునే అబ్బాయి మధ్యలో జరిగే అందమైన ప్రేమకథ.. ఈసినిమాలో నిజమైన ప్రేమను చెప్పాం.. ప్రతి ఒక్కరూ ఏదో ఒకటి ఆశించి, కొన్ని అంచనాలతో ప్రేమిస్తారు. ఈక్రమంలో నుంచే మొదటి కన్నిఉ్తంది.. అయితే ఒకసారి ప్రయాణం మొదలైన తర్వాత తనలోని ఒకొ ్కక్క లేయర్ బయటికి వస్తే.. ప్రేమించిన అమ్మాయి ఎలా ఫీలవుతుంది.. అమ్మాయి ఆ ప్రేమని వదులుకుందా? లేదా అతనిలో మార్పుని తెచ్చిందా? అనేది చాలా అందంగా చూపించాం. నేను దశరధ్ చిన్నప్పటి నుంచి స్నేహితులం.. ఒకే ఊరు, స్కూల్. తను సినిమాల్లోకి వచ్చారు. నేను టివి సీరియల్స్ చేశాను.. గతంలో 16డేస్ అనే సినిమ కూడ చూశాం.. ఒక క్లీన్ ఎంటర్‌టైనర్ చేయాలని అనుకు న్నాం.. అపు డు ఈ కథ చెప్పారు.. చాలానచ్చింది.. యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ ఎన్నారైలకు బాగా నచ్చు తుంది. నాకు ప్రేమకథలు, ఫ్యా మిలీ డ్రామాలు ఇష్టం.. ఇద్దరం బాగా ట్యూన్ అయ్యాం.. ఇందులో కచ్చితంగా దశరథ్ బ్రాండ్ ఉంటుంది.. ఇందులో చిన్న బిట్స్‌గా నాలుగు ఇంగ్లీషు సాంగ్స్ వస్తాయి.. అలాగే ఒక హిందీ పాట కూడ ఉంది. పాటల పరంగా చాలా పెద్ద హిట్ అయ్యింది. వేద, దశరథ్ సొంత తమ్ముడు.. ఇంతకుముందు కొన్ని సినిమాలు చేశారు.. ఈచిత్రానికి చాలా అద్భుతమైన సంగీతం ఇచ్చారు. ఇందులో కథే హీరో.. ఈ కథకు ప్రేక్షకులు కనెక్ట్ కావాలంటే కొత్తవాళ్లతో చేయటమే కరెక్ట్ అన్పించింది..యుఎస్‌లో ప్రీమియర్ వేశాం. అద్భుతమైన స్పందన వచ్చింది. హరీష్‌శంకర్‌గారు, సినిమా చూసి చాలా ఇంప్రెస్ అయ్యారు.. రోహిత్ నాట్యం సినిమాఅలో చేశాడు.. తను మంచి డ్యాన్సర్. చాలా యీజ్ ఉంది.. ఈ పాత్రకు తను చక్కగా సరిపోయాడు.. హీరోయిన్ పక్కింటి అమ్మాయిలా ఉండాలి.. ఈ కథలో ఆమె పాత్ర చాలా కీలకం.. ఆ పాత్రలో అపర్ణ చాలా బాగా చేసింది.. హీరో,హీరోయిన్లు తెరపై చూడటానికి ముచ్చటగా ఉంటారు. కొత్త ప్రాజెక్టుల విషయానికొస్తే మూడు వెబ్‌సిరీస్‌లు రెడీ అవుతున్నాయి.. అలాగే దశరథ్ పెద్ద ప్రాజెక్టు చేయబోతున్నారు. త్వరలోనే అనౌన్స్ చేస్తారు.

# దీపావళిని సెలవు దినంగా ప్రకటించిన న్యూయార్క్

**వాషింగ్టన్, జూన్ 26:** దీపావళి అంటే వెలుగుల పండుగ. మనదేశంలో గొప్ప పండుగలలో ఇది ఒకటి. ఈ పండుగను అగ్రరాజ్యం అమెరికాలోనూ ఘనంగా నిర్వహిస్తారు. దీంతో న్యూయార్క్ ప్రభుత్వం దీపావళిని సెలవు దినంగా ప్రకటించి మన దేశ సంస్కృతికి మరిన్ని వెలుగులు నింపింది. దీపావళి పండుగను అమెరికాలో సెలవు దినంగా ప్రకటించాలని ప్రతిపాదిస్తూ గతంలో ఆ దేశ కాంగ్రెస్‌లో ఓ బిల్లును తీసుకొచ్చిన విషయం విదితమే. ఇప్పుడు దానిని న్యూయార్క్ స్టేట్ అసెంబ్లీ ఆమోదించింది. పాఠశాల సెలవుల క్యాలెండర్‌లోని 'బ్రూక్లిన్-క్వీన్స్ డే' స్థానంలో దీపావళిని చేర్చినట్లు న్యూయార్క్ మేయర్ ఎరిక్ ఆడమ్స్ సోమవారం ప్రకటించారు. చీకటిపై వెలుగు సాధించిన విజయాన్ని గుర్తు చేసుకోవడానికి వేలాది మంది న్యూయార్క్ వాసులు ప్రతి సంవత్సరం దీపావళిని నిర్వహించుకుంటారు. చట్టసభ్యులు ఇటీవల దీపావళి యాక్ట్ డే బిల్లును రూపొందించారు. ఇప్పుడు దీనికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మేయర్ ఎరిక్ ఆడమ్స్ ఇది అందరి విజయమని పేర్కొన్నారు. ఇది అందరికీ ముందుగా వచ్చిన శుభ్ దీపావళి అని మేయర్ ట్విట్టర్‌లో రాసుకొచ్చారు. బిల్లుపై గవర్నర్ కాథీ హెచుల్ సంతకం చేస్తారన్న నమ్మకం ఉందని మేయర్ తెలిపారు. దీనిని గవర్నర్ చట్టంగా రూపొందించాల్సి ఉంది.



# 'దేశద్రోహ'చట్టం కొనసాగాల్సిందే!

## లా కమిషన్‌చైర్మన్ రితురాజ్ అవస్థి



**న్యూఢిల్లీ,జూన్ 27:** ప్రస్తుతం దేశంలో ఉన్న పరిస్థితులను పరిగణన లోనికి తీసుకుంటే దేశద్రోహ చట్టం కొనసాగించాల్సిందేనని లాకమిషన్ ఛైర్మన్ జస్టిస్ రితురాజ్ అవస్థి వెల్లడించారు. విద్రోహ చట్టాలను రద్దు చేయాల్సిందేనన్న డిమాండ్లపై ఆయన స్పందించారు. జమ్ముకాశ్మీర్‌నుంచి కేరళవరకూ, పంజాబ్‌నుంచి ఈశాన్యం వరకూ కూడా ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను చూస్తే దేశద్రోహ చట్టం కొనసాగించాల్సిన అవసరం ఉందని లాకమిషన్‌ఛైర్మన్ పేర్కొన్నారు. ప్యానెల్ ఇచ్చిన సిఫారసులను ఆయన సమర్థించారు. సుప్రీంకోర్టు గత ఏడాది ఇచ్చిన మార్గదర్శకాలను అనుసరించి ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఈ చట్టం దుర్వినియోగం కాకుండా మరిన్ని నిబంధనలు రూపొందించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రత్యేక చట్టాలు అంటే ఉపిఏ చట్టం, ఎన్‌ఎస్‌ఏ చట్టం వంటివి ఇప్పటికే ఉన్నప్పటికీ విద్రోహక చట్టంతరహాలో లేవని, అందువల్లనే స్పష్టమైన దేశద్రోహచట్టం కొనసాగించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. దేశ సమగ్రత, సమైక్యతల పరిరక్షణకు ఈ చట్టం అవసరమవుతుందని ఆయన అన్నారు. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి అనేక దేశాలు ఈ బ్రిటిష్‌కాలం నాటి చట్టాన్ని రద్దుచేసాయన్న అంశంపై స్పందిస్తూ అందుకు అనుగుణంగా ఆదేశాలు కొత్తచట్టాలు రూపొందించుకున్నాయన్నారు. ఐపిసిలోని 124ఎఅధికరణం దేశద్రోహ కార్యకలాపాల నిరోధక సెక్షన్‌గా రూపొందించారు. అయితే ఈ చట్టాన్ని ప్రస్తుతపరిస్థితుల దృష్ట్యా కొనసాగించడమే మేలని అన్నారు. అసమ్మతిని అణగదొక్కేందుకు ఈచట్టాన్ని దుర్వినియోగంచేస్తున్నారని విపక్షాలు ఆరోపించాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో విపక్షాలకు ఇదొక ప్రధాన అస్త్రంగాకూడా మారే అవకాశం ఉందని అధికారపక్ష నేతలు ముందుగానే కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈచట్టం ఇన్‌స్పెక్టర్ ఆ పైస్థాయి అధికారి మాత్రమే ప్రాథమిక దర్యాప్తు చేయాలనినిర్దేశిస్తోందని అవస్థిచెప్పారు. విచారణకూడా ఏడురోజుల్లోపే పూర్తిచేయాలి. సంబంధిత పై అధికారికి నివేదిక అందచేయాలని, ఆ తర్వాత ఎఫ్ఐఆర్‌నమోదుకు అనుమతులు వస్తాయని లాకమిషన్ సూచించింది. ప్రాథమిక నివేదిక ఆధారంగా సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం సాక్ష్యాధారాలు ఉన్నాయని గుర్తిస్తే దేశద్రోహచట్టంకింద ఎఫ్ఐఆర్‌నమోదుచేస్తారు. అప్పుడే ఐపిసి సెక్షన్ 124ఎకింద కేసునమోదవుతుందని లాకమిషన్‌ఛైర్మన్ చెప్పారు. అయితే ఇందుకు అనేక మార్గదర్శకాలను కూడా కేంద్రానికి అందచేసినట్లు తెలిపారు. ఏపరిస్థితుల్లో ఈ నేరం జరిగిందన్నదికూడ ఆముఖ్యమని గుర్తించాలని కర్ణాటక మాజీ చీఫ్‌జస్టిస్ చేసిన సూచనలనుకూడా పరిగణనలోనికి తసీఉకున్నట్లు వివరించారు. అలాగే శిక్ష పొడిగింపును లాకమిషన్ సూచించలేదన్నారు. ఈ చట్టంపరిధిలో మూడేళ్ల వరకూ జైలుశిక్ష ఉంటుంది. జరిమానాతోకానీ లేకుండా కాని మూడేళ్లవరకూ మాత్రమే ఉంటుంది. అయితే అవసరమైతే శిక్షను జీవితఖైదుకు పొడిగించే అవకాశం ఉంటుంది. జరిమానా కూడా విధించే అవకాశం ఉందని సూచిస్తోంది. అయితే తాము ఈశిక్షా విధానంలో చాలా తేడా ఉన్నందున ప్రస్తుతం ఉన్న మూడేళ్లనుంచి ఏడేళ్లవరకూ మాత్రమే సిఫారసుచేసామని లాకమిషన్ ఛైర్మన్‌చెప్పారు. బ్రిటిష్‌కాలం నాటి చట్టం అని ఈ చట్టాన్ని రద్దుచేసేపరిస్థితులు ఇపుడు లేవని, కొనసాగాల్సిన అవసరం ఉందని చెప్పారు. బ్రిటన్‌లో ఈచట్టాన్ని రద్దుచేయాలని యుకె లాకమిషన్ 1977లోనే సిఫారసుచేసింది. అయితే 2009లో మాత్రమే రద్దుచేసింది.

# లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్

## 'యానిమేషన్ వీడియో'

## ఎన్నికల ఆన్‌లైన్ ప్రచారం షురూచేసిన 'హస్తం'



**న్యూఢిల్లీ, జూన్ 27:** దేశంలో వచ్చే ఏడాది రానున్న సార్వత్రిక ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ ఇప్పటినుంచే ప్రచారం ప్రారంబించింది. ఇందుకోసం పార్టీ ఇప్పటికే ఆన్‌లైన్ ప్రచారం ప్రారంబించింది. మరోపక్క బిజెపిసైతం ఆన్‌లైన్‌ప్రచారం ఇప్పటికే షురూచేయడంతో బిజెపి విభజన రాజకీయాలు చేస్తున్నదన్న ప్రచారాన్ని విమర్శిస్తూ మొహబ్బత్‌కి దుకాన్ పేరిట ఈ ఆన్‌లైన్ యానిమేషన్ విడియో ఇపుడు ప్రచారంలోకి వచ్చింది.

ఈ విడియోలు రాహుల్‌గాంధీని దేశాన్ని ఐకమత్యంతో ఉంచేందుకు కృషిచేస్తున్నారని, చెపుతూ భారత్‌జోడోయాత్రను ఉదాహరణగా చూపించింది. 1.43 నిమిషాల విడియోను కాంగ్రెస్ తన అధికారిక ట్విట్టర్‌లో విడుదలచేసింది. ఈ విడియోలో గాంధీ అన్ని జాతులను ఏకీకృతంచేసేందుకు కృషి చేస్తున్నారని, అందుకోసమే భారత్‌జోడో యాత్రను నిర్వహించారని చెపుతూ ఇందుకోసం ఒక కీలకమైన పాటను కూడా జోడించింది. కిసీకి ముస్కుహాతోంపే హో నిసార్ అనే రాజ్‌కపూర్ సినిమా అనారిలోని పాటను తెర వెనుక వినిపించింది. ఈ పాట చివరిలోనే ఈ విడియోలో సబ్‌కే వాస్తేహో జిస్కే దిల్‌మే ప్యార్ గాంధీ ఉసీకానామ్‌హై అని ముగించింది. అయితే బిజెపి అప్పటికే తన తొమ్మిదేళ్ల పాలనపై ఒక విడియోను విడుదల చేసింది. ఐదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థగా భారత్‌ను తీర్చిదిద్దేక్రమంలో భారత్ ప్రధాని మోడీ విశేషకృషి చేస్తున్నారంటూ తొమ్మిదేళ్ల కార్యాచరణను ఈ విడియోలో వివరించింది. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన యానిమేటెడ్ విడియోలో ప్రధాని మోడీ ఒక రథాన్ని నడుపుతున్నట్లు చూపించారు. ఆ రథంపై ప్రజాస్వామ్యం, మీడియా, అధికార యంత్రాంగం ఈ మూడింటినీ వాహనపైభాగంలో ప్రముఖంగా చూపించారు. అలాగే హోం మంత్రి అమిత్‌షా ఒక హిందూ ముస్లిం వ్యక్తుల మధ్య చిచ్చుపెడుతున్నట్లు కనిపిస్తే మధ్యలోకి రాహుల్‌గాంధీ వచ్చి వారిద్దరినీ ఏకంచేసే ప్రయత్నం చేస్తున్నట్లు విడియోలో చూపించారు. అలాగే మోడీ నడుపుతున్న రథంపై ఉన్న ప్రజాస్వామ్యం, మీడియా, అధికార యంత్రాంగాలను గొలుసులతో కట్టిపడేసినట్లు చూపించారు. రాహుల్‌గాంధీ ఒక ట్రక్కులో ప్రయాణిస్తూ నఫ్రత్‌కా బజార్ బోర్డుఉన్న ప్రాంతం మీదుగా వెళుతున్నట్లు కనిపించింది.

అది దాటుకువెళ్లిన వెను వెంటనే కాంగ్రెస్ మొహబ్బత్‌కి దుకాన్ అన్న బ్యానర్‌తో కనిపించింది. రాహుల్‌గాంధీ తన భారత్‌జోడో యాత్రలో విద్వేష బాజార్‌ల నుంచి ఇపుడు భారత్‌లో ప్రేమాభిమానాల దుకాణాలు తెరుచుకున్నాయని చేసిన వ్యాఖ్యలకు అర్థం వచ్చేలా ఈ ఆన్‌లైన్ యానిమేషన్ విడియోను రూపొందించారు.



# హిమాచల్ జలదిగ్బంధంలో 300 రోడ్లు

## నిలిచిన చార్‌ధామ్ యాత్ర

**న్యూఢిల్లీ, జూన్ 27:** నైరుతి రుతుపవనాల రాకతో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. హిమాచల్‌ప్రదేశ్‌లో వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు సంభవించాయి. వర్షాలు, వరదల కారణంగా 300కుపైగా రహదారులు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయని స్థానిక అధికారులు వెల్లడించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రానికి వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది.' కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న 350 సున్నిత ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది' అని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో వర్షాలు, వరదల కారణగా ఆరు మరణాలు సంభవించాయి. అదేవిధంగా కేదార్‌నాథ్, బద్రీనాథ్‌కు వెళ్లే మార్గంలో ప్రతికూల వాతావరణం కారణంగా చార్‌ధామ్ యాత్ర నిలిచిపోయింది. 'వేర్వేరు ప్రాంతాల్లో హిమపాతం, వర్షాలు, కొండచరియలు విరిగిపడిన ఘటనలు చోటు చేసుకున్నాయి. దాంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాతావరణ శాఖ అనుమతించిన తర్వాత పర్యాటకులు తమ ప్రయాణాన్ని కొనసాగించాలని కోరుతున్నాం' అని ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి మీడియాకు వెల్లడించారు. అలాగే ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ, చమోలీ, పితోరాగఢ్, రుద్రప్రయాగ, బాగేశ్వర్ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

# ఢిల్లీ సిఎం వసతి భవనం నిర్మాణంపై కాగ్ ప్రత్యేక దర్యాప్తు

## ఎల్జీ సిఫారసులపై కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ

**న్యూఢిల్లీ,జూన్ 27:** ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ బంగ్లాకు నిర్వహించిన మరమ్మతులకు అయిన వ్యయంపై కేంద్ర టాప్ ఆడిటర్‌తో దర్యాప్తుజరిపించాలని కేంద్రం నిర్ణయించింది. కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఈమేరకు ఆదేశాలు జారీచేసింది. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనా ఈ మరమ్మతుల వ్యయంలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నట్లు కేంద్రానికి లేఖరాసారు. కాగ్ దర్యాప్తుచేయాలని జారీచేసిన ఆదేశంపై ఆప్ తీవ్రంగాధ్వజమెత్తింది. ముఖ్యమంత్రి నివాసానికి జరిపిన మరమ్మతులపై కాగ్ ఆడిట్, దర్యాప్తునకు ఆదేశించడం బిజెపి కుట్రపూరిత రాజకీయాలకు నిదర్శనమని, నియంతృత్వానికి ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు. బిజెపి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్‌ను అప్రతిష్ట పాలుచేయాలనే ఈ కుట్రకు పాల్పడిందని, తెరవెనుక రాజకీయాలతో అధికారంలాక్కోవాలన్న కుట్రలుచేస్తోందని ఆప్ ప్రతినిధి విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో చోటుచేసుకున్న కుంభకోణాలపై ముందు దృష్టిసారించాలనికోరారు. సీఎం నివాసం ఆధునీకరణ వ్యయంపై తలెత్తిన అవకతవకలు, లోపాలపై కాగ్ ప్రత్యేక దర్యాప్తుచేస్తుందని హోంశాఖ ఆదేశించింది.



ఈ భవనం పునర్నిర్మాణంలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని, ఉత్తరఢిల్లీ సివిల్‌లైన్స్‌లో ఉన్న ఈ భవనం నిర్మాణంలో అవకతవకలు లోపాలున్నట్లు లెఫ్టినెంట్ గవర్నర్ కేంద్రానికి లేఖరాస్తూ ఆడిట్‌జరిపించాలనిసూచించారు. ఆధునీకరణ అంటే కొన్ని మార్పులు లేదా కొంత అదనపు జోడింపులు మాత్రమే ఉంటాయని, అలా కాకుండా పూర్తిస్థాయిలో పునరిర్మాణం జరిగిందని ప్రజాపనులశాఖ ఈభవనం నిర్మించిందన్నారు. ఈశాఖ ముందుగా ఈ పనిచేపట్టేందుకు అనుమతులు పొందలేదని, ప్రస్తుతభవనాన్ని కూల్చివేసేందుకు కూడా అనుమతులు లేవని గవర్నర్‌కు ఫిర్యాదులు అందాయి. 15-20 కోట్లు అయ్యే ఈ భవనం రానురాను 53కోట్లకుపెరిగిందని ఎల్జీ తన లేఖలోపేర్కొన్నారు. ఎల్జీలేఖపై ఆప్ ప్రతినిధి ఎంపి సంజయ్‌సింగ్‌మాట్లాడుతూ ప్రధానిమోడీ తాను ఒక సన్యాసినని చెప్పుకుంటూ 500 కోట్లతోకూడిన భవనం నిర్మించుకున్నారని, ఇపుడు ఆయన నివసిస్తున్న భవనం ఆధునీకరణపై 90 కోట్లు వ్యయంచేసారని సంజయ్‌సింగ్ గుర్తుచేసారు. కేంద్ర దర్యాప్తుసంస్థలు మధ్యప్రదేశ్‌లోని వ్యాపమ్ కుంభకోణం, అయోధ్యరామ్ మందిర్‌లోని చందా కుంభకోణం, అస్సాం ముఖ్యమంత్రి కుంభకోణం వంటి వాటిని ముందు దర్యాప్తుచేయాలని ఆప్ డిమాండ్‌చేసింది.


**ప్రకటన**

**బహనాగా బజార్ (బాలాసోర్) రైలు ప్రమాదంలో మరణించిన వారి బంధువులందరికీ/సమీప రక్తసంబంధీకులకు**

12841 షాలిమార్ - ఎమ్‌జిఆర్ చెన్నై సెంట్రల్ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ మరియు 12864 ఎస్ఎమ్‌విబి హౌరా ఎక్స్‌ప్రెస్ బహనాగా బజార్, జిల్లా-బాలాసోర్ (ఒడిశా) వద్ద ఇటీవల జరిగిన రైలు ప్రమాదంలో మరణించిన వారి బంధువులు/సమీప రక్తసంబంధీకులను భారతీయ రైల్వే ఇందుమూలంగా అభ్యర్థించడమేమనగా ఇంకా గుర్తించబడని మృతదేహాలను క్లెయిమ్ చేయడానికి మరణించిన వారితో వారి గుర్తింపు మరియు సంబంధాన్ని ధ్రువీకరించడానికి వారి DNA నమూనాలను ఇవ్వగలరు.

**వేదిక**

**అకడమిక్ బ్లాక్ (కమిటీ రూమ్), AIIMS, భువనేశ్వర్**

దయచేసి దిగువ తెలుపబడిన అధికారులను సంప్రదించగలరు.

**139**

**భారతీయ రైల్వే హెల్ప్‌లైన్**

శ్రీ దిగంబర్ పాధి, అసిస్టెంట్ పర్సనల్ ఆఫీసర్,
మొబైల్ - 8455887604
శ్రీ బిస్వనాథ్ పాధి, అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్,
మొబైల్ - 8455885967
శ్రీ బి. తపన్ కుమార్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్,
మొబైల్ - 8455885040
శ్రీ వికాస్ కుమార్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్,
మొబైల్ - 8455885041

భువనేశ్వర్ రైల్వే స్టేషన్‌లో సహాయం కొరకు: 0674-2534027
ఈస్ట్ కోస్ట్ రైల్వే కంట్రోల్ రూమ్ వద్ద సహాయం కొరకు, భువనేశ్వర్ 8455885999
మరియు ఖుర్దా రోడ్ వద్ద- 8455887999

PUB : 0694 A0972

**భారతీయ రైల్వేలు**


# 20 లక్షల కోట్ల కుంభకోణం గ్యారెంటీ

## ప్రతిపక్షాల భేటీపై ప్రధాని వ్యంగ్యాస్త్రాలు



**న్యూఢిల్లీ, జూన్27:** బీహార్‌లోని పాట్నాలో ఇటీవల జరిగిన ప్రతిపక్షాల భేటీపై ప్రధాని నరేంద్రమోడీ సెటైర్లు వేశారు. ఈ మధ్య గ్యారెంటీ అనే మాట ఎక్కువగా వినిపిస్తోంది. ఈ గ్యారంటీ అనేది అవినీతి గురించేనని ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఇప్పుడు బిజెపి కార్యకర్తలపై పడింది. ఇది లక్షల కోట్ల కుంభకోణానికి సంబంధించిన హామీ అని అన్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ప్రధాని మోడీ మాట్లాడుతూ కొన్ని రోజుల కిందట వాళ్ల ఫొటో షూట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. అందులో పాల్గొన్న వాళ్లను ఒకసారి గమనిస్తే ప్రతి ఒక్కరూ రూ.20 లక్షల కోట్ల కుంభకోణానికి గ్యారెంటీనే అని మీకు అర్థమైపోతుంది అని ఎద్దేవా చేశారు. ఒక్క కాంగ్రెస్ మాత్రమే లక్షల కోట్ల కుంభకోణాలు చేసిందని విమర్శించారు. కొంతమంది తమ పార్టీ కోసమే బతుకుతున్నారు. తమ పార్టీకి మాత్రమే లబ్ధి చేకూర్చాలని చూస్తారు. వారికి అవినీతిలో వాటా, కమిషన్ వస్తుంది. కష్టపడాల్సిన అవసరం ఉండదనే ఈ దారిని ఎంచుకున్నారు

# లిథియం అయాన్ బ్యాటరీ ఆద్యుడు గుడినెఫ్ కన్నుమూత



**న్యూఢిల్లీ, జూన్ 27:** ఈ రోజుల్లో స్మార్ట్‌ఫోన్ లేనిదే ఓ గంట గడవని పరిస్థితి. స్మార్ట్‌ఫోన్ నుంచే నిజ జీవితంలో ఎన్నో ముఖ్యమైన పనులను చక్కబెట్టుకుంటున్నాం. మరి స్మార్ట్‌ఫోన్ ఆవిష్కరణలో కీలకమైన లిథియం అయాన్ బ్యాటరీకి ఆద్యుడు, నోబెల్ పురస్కార గ్రహీత జాన్ బి గుడినెఫ్ తుది శ్వాస విడిచారు. నూరేళ్లు నిండిన ఆయన టెక్సాస్‌లోని ఆస్టిన్‌లో ఆదివారం మరణించినట్లు న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. నేడు స్మార్ట్ ఫోన్లనే కాదు, ల్యాప్ టాప్‌లు, టాబ్లెట్లు, ఎలక్ట్రిక్ వాహనాలకు లిథియం అయాన్ బ్యాటరీయే ఆధారంగా ఉండడం విదితమే. 1980లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో పనిచేసే సమయంలో గుడినెఫ్, లిథియం కోబాల్ట్ ఆక్సైడ్ క్యాథోడ్ బ్యాటరీని అభివృద్ధి చేశారు. బ్రిటిష్ కెమిస్ట్ డాక్టర్ విట్టింగ్ హమ్ అభివృద్ధి చేసిన డిజైన్‌ను ఈయన మరింత మెరుగుపరిచారు. అధిక ఇంధన నిల్వ సామర్థ్యం, భద్రతను మెరుగు పరిచారు. లిథియం అయాన్ బ్యాటరీ ఆవిష్కరణలో ముఖ్యపాత్ర పోషించినప్పటికీ తర్వాతి కాలంలో ఆయన రాయల్టీని పొందలేదు. బ్రిటిష్ ఆటోమిక్ ఎనర్జీ రీసెర్చ్ అసోసియేషన్‌తో బ్యాటరీ పరిశోధనపై హక్కులకు సంబంధించి సంతకం పెట్టేశారు. లిథియం అయాన్ బ్యాటరీ సామర్థ్యాలను గుర్తించిన స్విట్జర్లాండ్, జపాన్ శాస్త్రవేత్తలు వాటి పనితీరు పెంచడంపై దృష్టిపెట్టారు. లిథియంను గ్రాఫిటిక్ కార్బన్ లేయర్‌తో రూపొందించడం వల్ల వాటి పనితీరు మెరుగుపడుతుందని, సామర్థ్యం, భద్రత పెరుగుతుందని గుర్తించారు. చివరికి 1991లో సోనీ సంస్థ గుడినెఫ్ రూపొందించిన క్యాథోడ్, కార్బన్ అనోడ్‌తో కలిపి ప్రపంచంలో తొలి భద్రమైన లిథియం అయాన్ రీచార్జబుల్ బ్యాటరీ రూపొందించింది. 2019లో 97యేళ్ల వయసులో డాక్టర్ గుడినెఫ్ నోబెల్ పురస్కారం అందుకున్నారు. బ్యాటరీ టెక్నాలజీ అభివృద్ధిలో మరో ఇద్దరు శాస్త్రవేత్తలతో కలిసి ఈ పురస్కారానికి నోచుకున్నారు.

# మైనార్టీ హక్కులపై ప్రశ్నించిన విలేకరికి వేధింపులు

## స్పందించిన శ్వేతసౌధం

**వాషింగ్టన్, జూన్ 27:** భారత్‌లో మైనార్టీ హక్కులపై ప్రధాని నరేంద్రమోడీని ప్రశ్నించిన విలేకరిని ఆన్‌లైన్‌లో వేధింపులకు గురి చేయడాన్ని శ్వేతసౌధం సోమవారం ఖండించింది. వైట్‌హౌస్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వాల్ స్ట్రీట్ జర్నల్‌కు చెందిన జర్నలిస్టు ఒకరు జాతీయ భద్రతా మండలిలో వ్యూహాత్మక కమ్యూనికేషన్‌ల సమన్వయకర్త జాన్ కిర్బీని ప్రశ్నించారు. తమ సహోద్యోగి సబ్రినా సిద్ధిఖీ వేధింపులకు గురవుతున్నారని దీనిపై వైట్‌హౌస్ స్పందనను కోరారు. దీనికి కిర్బీ 'వేధింపుల గురించి మాకు సమాచారం అందింది. అది ఎంతమాత్రం ఆమోద యోగ్యం కాదు' అని బదులిచ్చారు. పాత్రికేయులు ఎలాంటి పరిస్థితుల్లో వేధింపులకు గురైనా వైట్‌హౌస్ ఖండిస్తుందన్నారు. పాత్రికేయులపై వేధింపులు ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని వైట్‌హౌస్ అధికారి ఒకరు తెలిపారు. ఇటీవల అమెరికాలో పర్యటించిన ప్రధాని మోడీ జూన్ 23న శ్వేత సౌధంలో జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

# మణిపూర్‌లో 'నో వర్క్ నో పే'

## ప్రభుత్వ ఉద్యోగులకు సిఎం ఆదేశాలు

**ఇంఫాల్, జూన్27:** అల్లర్లతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో చాలా మంది ప్రభుత్వ ఉద్యోగులు విధులకు హాజరుకావడంలేదు. ఎప్పుడు ఎక్కడ ఎవరు దాడి చేస్తారోనని భయంతో చాలామంది ఇంటికే పరిమితం అవుతున్నారు. రాష్ట్రంలో దాదాపు లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉండగా అందులో చాలామంది గైర్హాజరు అవుతున్నారని ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఈ విషయంపై తాజాగా ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ దృష్టి సారించారు. అల్లర్లను నియంత్రించే పని పోలీసులు, భద్రతా బలగాలు చూసుకుంటాయని, ఉద్యోగులు మాత్రం యథావిధిగా తమ విధులకు హాజరు కావాలని చెప్పారు. గైర్హాజరవుతున్నా ఉద్యోగులకు జీతంలో కోతలు తప్పవని, రాష్ట్రంలో 'నో వర్క్ నో పే' రూల్ అమలు చేస్తామని స్పష్టం చేశారు. అల్లర్లు మొదలైనప్పటి నుంచి అన్ని శాఖల అధిపతులకు తాజాగా ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర జనాభాలో సుమారు 53 శాతం ఉన్న మైతీలను ప్రభుత్వం షెడ్యూల్ ట్రైబ్ జాబితాలో చేర్చడంతో మొదలైన అల్లర్లు రోజులు గడుస్తున్నా ఆగడంలేదు. మైతీలు, కుకీలు పరస్పర దాడులతో రాష్ట్రం రావణకాష్టంలా రగులుతోంది.

ఇప్పటివరకు దాదాపు వందమందికి పైగా జనం చనిపోయారు. ఆస్తి నష్టం లెక్కలు ఇప్పట్లో తేలేలా లేవని అధికారులు చెబుతున్నారు. శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు మణిపూర్‌లో మోహరించిన భద్రతాబలగాలు అల్లరి మూకలపై కఠినంగా వ్యవహరిస్తున్నాయి. అల్లర్లను నియంత్రించేందుకు మణిపూర్ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ ఆర్మీ ట్వీట్ చేసింది.

# మణిపూర్ అల్లర్లకు మయన్మార్ నుంచి ఆయుధాలు

**ఇంఫాల్, జూన్ 27:** మణిపుర్‌లో దాదాపు 50 రోజులుగా జరుగుతున్న అల్లర్లకు మయన్మార్ నుంచి ఆజ్యం పోస్తున్నారు. పొరుగునే ఉన్న మయన్మార్ నుంచి మణిపుర్‌లోని అల్లరి మూకలకు ఆయుధ సరఫరా జరుగుతున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. తాజాగా అక్రమ ఆయుధ సరఫరా చేస్తున్న నలుగురు వ్యక్తులను భద్రతా దళాలు అరెస్టు చేశాయి. దీనిలో ఐఆర్‌బి దళానికి చెందిన సిబ్బంది ఒకరు ఉండడం విశేషం. ఇంఫాల్ తూర్పు జిల్లాలో ఆయుధ స్మగ్లింగ్ గ్యాంగ్ గురించి భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో ఇంఫాల్ ఇస్ట్ డిస్ట్రిక్ట్ కమాండో బృందం, హెయిన్‌గాంగ్ పోలీసు, 16వ జాట్ రెజిమెంట్ సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్లను మొదలుపెట్టాయి. ఈ క్రమంలో ఆయుధాలు, మందుగుండు, రూ.2.5 లక్షల నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు, రెండు కార్లను స్వాధీనం చేసుకొన్నాయి. అ ఆయుధాలను వేర్పాటువాద గ్రూపులు మూడు వాహనాల్లో వెళ్లి కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది.

# తిరుపతిలో రేపటినుంచి చతుర్వేద హవనం

## 35మంది రుత్విక్కులు వారంరోజులు కార్యక్రమం

**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** లోక శ్రేయస్సు కాంక్షిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం మైదానంలో 29వతేదీ గురువారంనుండి శ్రీనివాస చతుర్వేద హవనం నిర్వహిస్తోంది. ధార్మికసంస్థ ఆధ్వర్యంలో తొలిసారి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విజయవంతం చేసే దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. వారంరోజులు పాటు జరిగే ఈ చతుర్వేద హవనం సదస్సుకు దాదాపు 35మంది రుత్వికులు పాల్గొంటున్నారు.

ఈ వారంరోజుల కార్యక్ర మానికి హాజరవుతున్న 35మంది రుత్వికులకు వసతి, భోజన సదూపాయాలు ఎస్వీ వేదవిశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేయాలని సూచించారు. హోమం నిర్వహణకు అవసరమైన ద్రవ్యాలు ముం దుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. సాయంత్రంవేళ భక్తుల కోసం వేదప్రవచనాలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

# జులై 3న శ్రీమద్‌భాగవతం ప్రవచనం



**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల క్షేత్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం చేపట్టిన పారాయణ యజ్ఞంలో జులై 3వతేదీ తిరుమల నాదనీరాజన వేదికపై శ్రీమద్‌భాగవతం ప్రవచన కార్యక్రమం ప్రారంభం కానుంది. ప్రస్తుతం పారాయణం చేస్తున్న గరుడపురాణ పారాయణం జులై 2వతేదీతో ముగియనుంది. లోకక్షేమం కోరుతూ ఈ ఏడాది జనవరి 2న ప్రారంభమైన గరుడపురాణ పారా యణం ఎస్వీబిసి ద్వారా ప్రత్యక్షప్రసారం అవుతుంది. నాదనీరాజన వేదికపై సాయంత్రం 6గంటల నుంచి 7గంటల వరకు శ్రీమద్ భాగవతం పారాయణాన్ని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆచార్యులు కుప్పా విశ్వనాధశర్మ ప్రవచనం చేస్తారు.

# అలిపిరి ఘాట్‌లో గోడను ఆపై చెట్టును ఢీకొన్న కారు



**తిరుమల,జూన్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో వాహనాల డ్రైవర్లు తప్పిదం...నిర్లక్ష్యం....క్షణకాలం అజాగ్రత్త వెరసి వాహనాలు కొండలను, పిట్టగోడలను, రైలింగ్‌లను ఢీ కొని ప్రమాదాలకు గురవుతున్నాయి. వెరసి వాహనాల డ్రైవర్లు అజాగ్రత్త ప్రమాదాలకు కారణంగా మారాయి. తాజాగా మంగళవారం సాయంత్రం కర్నాటక బెంగుళూరుకు చెందిన వినయ్ యాత్రికుల కుటుంబం కారులో తిరుమలకు వచ్చారు. ఏడుకొండల వెంకన్న దర్శనానంతరం తిరుగుప్రయాణమయ్యారు. కారు మొదటిఘాట్‌లో చివర అలిపిరి వద్దకు చేరుకునే ముందు కారుడ్రైవర్ల అజాగ్రత్త నిద్రపోవడంతో అదుపుతప్పి రక్షణగోడను ఢీ కొని ముందు చెట్టుకు గుద్దింది. దీంతో కారులో ఎయిర్‌బ్యాగ్స్ తెరచుకోవడంతో ఉన్న నలుగురు ప్రాణాలతో బయటపడ్డారు. ఇద్దరు క్షతగాత్రులయ్యారు. ప్రమాదం జరగడంతో ఘాట్‌లో వాహనాలు ఆగిపోయాయి. సమాచారం అందుకున్న అలిపిరి ఏవిఎస్‌ఓ అల్లం సురేంద్ర సంఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను రుయాకు తరలించారు. వాహనాన్ని పక్కకు తప్పించారు. కారు డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతోనే అదుపుతప్పి ప్రమాదం జరిగిందని భక్తులు తెలిపారు.



# సిఎం జగన్‌ను కలుసుకున్న బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషనర్ షెల్లి సలేహిన్

**విజయవాడ,జూన్27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమీషనర్( చెన్నయి,సౌత ఇండియా) షెల్లి సలేహిన్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.సీఎం జగన్ వ్యక్తిగత కార్యాలయంలో ఆయనను కలుసుకున్న బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమీషనర్ షెల్లి సలేహిన్ కొద్ది సేపు ఆయనతో బేటీ అయ్యారు. ఏపీలో వ్యవసాయం. విద్య,వైద్యం, మౌలిక సదుపాయాల కల్పన, టెక్నాలజీ వంటి కీలకాంశాలపై సీఎం జగన్‌తో బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమీషనర్ షెల్లి సలేహిన్ చర్చించారు.ఆయా రంగాల్లో ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ముఖ్యం, విద్య,వైద్యం, వ్యవసాయం రంగాల్లో అమలు చేస్తున్న కార్యక్రమాలు బాగున్నాయని బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషనర్ షెల్లి సలేహిన్ సీఎం జగన్‌తో వ్యాఖ్యా నించారు.ఇవన్నీ స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు.పేదరిక నిరూ ్మలన దిశలో ఏపీ వేస్తున్న అడుగులు ఆదర్శనీయమన్నారు.పేదలకు చదువు అత్యావసరమని గ్రహించి, ప్రభుత్వ పాఠశాల్లోనే ప్రపంచ స్థాయి విద్యను అందించడం దూర దృష్టితో తీసుకున్న నిర్ణయమన్నారు.తమ ప్రభుత్వం సైతం ఈ విధానాలపై అధ్యయనం చేస్తోందన్నారు.బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమీషనర్ షెల్లి సలేహిన్ సీఎం జగన్ బేటీ అనంతరం ఘనంగా సత్కరించారు.ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం తరపున జ్ఞాపికను అందజేసారు.ఈ సమావేశంలో సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య,బంగ్లాదేశ్ డిప్యూటి హైకమిషనర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి శవ రాజకీయాలు మానుకోవాలి

**పొన్నూరు,జూన్ 27,ప్రభాతవార్త:** టిడిపి నాయకులు అధికారాన్ని కోల్పోయినప్పటి నుంచి ఫ్రస్టేషన్‌లో ఉండి వారి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ శవ రాజకీయాలు చేస్తున్నారని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు విమర్శించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. శవరాజకీయాలతో లబ్ది పొందాలని టిడిపి నాయకులు చూస్తున్నారని, ప్రజలు వారి ఆలోచనలను గమనిస్తున్నారని, ఇకనైనా టిడిపి ఇలాంటి నీచ సంస్కృతిని మానుకోవాలన్నారు. ఈ నెల 16వ తేదీన వ్యవసాయ మార్కెట్ యార్డుకు సంబందించిన ఉద్యోగి షేక్ హుస్సేన్ బాషా విధి నిర్వహణలో ఉండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారన్నారు. అయితే ఈ సంఘటనను కూడా టిడిపి నాయకులు తమ రాజకీయ లబ్ది కోసం ఉపయోగించుకోవడం హేయమైన చర్య అని చెప్పారు. రోడ్డు ప్రమాదాన్ని హత్య సృష్టించేందుకు టిడిపి నాయకులు ఎమ్మెల్యేపై దుమ్మెత్తిపోయడం దురదృష్టకరమన్నారు. టిడిపి నాయకులు వారికి అనుకూల మీడియాతో ఉన్నది లేనట్లుగా సృష్టించడం వారి నీచ సంస్కృతికి నిదర్శనమన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హుస్సేన్ బాషా మృతి హత్య అంటూ మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరే ంద్రకుమార్ ఆరోపించడం, ఆ పార్టీ నాయకులు ధర్నాలు, నిరసనలు తెలపడాన్ని బట్టి టిడిపి ఎలాంటి సంస్కృతిని ప్రోత్సహిస్తుందో తెలుస్తుందన్నారు. రోడ్డు ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్, ఓనరు టిడిపికి సానుభూతిపరులేనన్నారు. చేబ్రోలుకు చెందిన బడా రేషన్ వ్యాపారి అక్రమాలపై వార్త ప్రచురించారని, అతని అక్రమాల ద్వారా అధికారపార్టీ నాయకులు, అధికారులు లబ్ది పొందుతున్నట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదన్నారు. హుస్సేన్ బాషా మృతిపై పోలీసులు పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు. ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్న వాటిలో సాక్షాలు ఉంటే పోలీస్ స్టేషన్లో అందజేయాలన్నారు.



# జగనన్న సురక్ష పథకాన్ని విజయవంతం చేయాలి

**పొన్నూరు,జూన్ 27,ప్రభాతవార్త:** వచ్చే నెల ఒకటో తేదీ నుంచి నిర్వహించతలపెట్టిన జగనన్న సురక్షా పథకాన్ని విజయవంతం చేసే విధంగా అధికారులంతా సమన్వయ ంతో పనిచేయాలని మండల పరిషత్ అధ్యక్షురాలు(ఎంపిపి) భవనం పద్మలీల కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండలంలోని అన్నిశాఖల అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. అర్హులైనవారు ఎవరూ పథకాలకు దూరంగా ఉండకూడదనే ఉద్దేశంతోనే జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఏ చిన్న కారణంతోనైనా అర్హులకు పథకాలు అందకపోతే వాటిని సరిచేసి పథకాలను అందజేయాలన్నారు. అదే విధంగా 13రకాల సేవలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందజేయాలన్నారు. ఆయా కుటుంబాలకు అవసరమైన కుల, ఆదాయ, నివాస, తదితర సర్టిఫికెట్లను ఉచితంగా అందజేయాలన్నారు. అధికారులు చిత్తశుద్దితో పనిచేసినప్పుడే పథకాలు అర్హులకు అందుతాయన్నారు. అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. అధికారులు ప్రభుత్వంలో భాగస్వాములన్న విషయాన్ని గుర్తించాలన్నారు. తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, ఎంపిడిఓ అడిగోపుల శ్రీనివాసరావు జగనన్న సురక్ష కార్యక్రమంపై కింది స్థాయి సిబ్బందికి సూచనలు, సలహాలు చేశారు.

# నేడు ఆపదోద్దారక కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

**-భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమాలు-రామనామంతో మార్మోగుతున్న తక్కెళ్ళపాడు**





**పొన్నూరు,జూన్ 27,ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా, జె.పంగులూరు మండలం, తూర్పుతక్కెళ్ళపాడు గ్రామంలో శ్రీ సీతా లక్ష్మణ హనుమత్సమేత శ్రీ ఆపదుద్దారక కోదండరామ స్వామి వారి నూతన శిలామయ, లోహమయ, జీవధ్వజ, విమానకలశ, ద్వారపాలక ప్రతిష్ఠా మహోత్సవాలు శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. పంచాహ్నికముగా నిర్వహించే ఈ కార్యక్రమాలను పరుచూరి అనంత నారాయణాచార్యులు శిష్య పరమాణువు బృందావనం ఆదిత్య నృశింహాచార్యులు ఆధ్వర్యంలో, శ్రీమత్ అద్దంకి తిరుమల శ్రీనివాస నృసింహ తాతాచార్యులయ్యవార్లంగారి పర్యవేక్షణలో ప్రతి నిత్యం కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ నెల 28వ తేదీ 11.37నిముషల నుండి 12.07నిముషముల మధ్యకాలంలో నిర్వహించేందుకు సుముహూర్తము నిర్ణయించారు. 24వ తేదీ ఉదయం గోపూజ, భగవత్ ప్రార్ధన, విష్వక్సేనారాధన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల ప్రారంభం రోజున శ్రీమత్ అద్దంకి తిరుమల శ్రీనివాస నృసింహ తాతాచార్యులయ్యవార్ల దంపతుల చేతుల మీదుగా తొలిరోజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. 25వ తేదీన నిత్యవిధితోపాటు బింబములు, కలశముల గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవాల ప్రారంభం సందర్భంగా గ్రామంలో దీప స్తంభాన్ని ఊరేగిస్తూ గ్రామ సంకీర్తన నిర్వహించారు. ముందు తరాలకు శ్రీరామ తత్వాన్ని అందించడం, ప్రతి ఒక్కరూ రామ కథను తెలుసుకోవాలని చెప్పడం, ఆదర్శపురుషుడు శ్రీరాముడు, ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించడం ఈ దీప స్తంభ ఉత్సవం యొక్క ప్రధానోద్దేశంగా శాస్త్రాలు చెప్పబడుతున్నాయి. 12కుండలములతో ఏర్పాటు చేసిన యజ్ఞ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అగ్ని దేవునికి నవధాన్యములను సమర్పించి భక్తితత్వాన్ని చాటుతున్నారు. గ్రామంలో వేదాశీర్వచనం, ప్రవచనాలతో గ్రామం ఆధ్యాత్మికతను సంతరించుకుంది. 28వ తేదీన ప్రతిష్ఠామహోత్సవాల సందర్భంగా పెద్ద ఎత్తున అన్న సంతర్పణ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు చెప్పారు. దేవాలయ నిర్మాణాన్ని అపురూపంగా తీర్చిదిద్దారు. ఈ ప్రాంతం అంతా రాబోయే రోజుల్లో ఆధ్యాత్మిక తీర్థంగా భాసిల్లుతుందనడంలో ఎలాంటి సందేహం లేదని ఆధ్యాత్మిక వేత్తలు చెప్తున్నారు. శ్రీరామాలయ ట్రస్ట్ సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# నాణ్యతకు పాతర

**-ప్యాచ్ వర్కుల్లో పాటించని నాణ్యతా ప్రమాణాలు-ఎమ్మెల్యే మాటలను ఖాతరు చేయని అధికారులు**

**పొన్నూరు,జూన్ 27,ప్రభాతవార్త:** అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, సంక్షేమ పథకాల్లో అవినీతికి తావులేకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పదే పదే ఆదేశిస్తున్నా అధికారుల్లో మాత్రం మార్పు రావడం లేదని పలువురు వాపోతున్నారు. అధికారులు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా, సీఎం జగన్మోహనరెడ్డి ఖ్యాతి పెరిగే విధంగా చూడాలని ఎమ్మెల్యే పలు సమావేశాల్లో, పలు కార్యక్రమాల సందర్భంగా హెచ ్చరిస్తున్నా అధికారులు మాత్రం పెడచెవిన పెడుతున్నారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. అందుకు నిదర్శనమే ఇటీవల నిడుబ్రోలుకు వెళ్ళే ఓవర్ బ్రిడ్జిపై చేసిన మరమ్మత్తు పనులే నిదర్శనమని పలువురు చెప్తున్నారు. నిడుబ్రోలు ఓవర్ బ్రిడ్జి గుంతలు, సిమెంట్ అక్కడక్కడా లేచి పోవడంతో తారుతో వారం రోజుల క్రితం బ్రిడ్జిపై మరమ్మత్తులు చేపట్టారు. అయితే ఇటీవల కురిసిన వర్షానికి బ్రిడ్జిపై తారుతో వేసిన లేయర్ కొట్టుకుపోయింది. అదే విధంగా ఎఎస్ఎం కళాశాల వైపు నుంచి తహశీల్దార్ కార్యాలయం వైపు వరకు వేసిన సిమెంట్ ఒడ్డులో కూడా నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో సిమెంట్ మొత్తం కొట్టుకుపోయి, కంకర బయటకు దర్శనమిస్తుంది. సుమారు దశాబ్దంపాటు మన్నికగా ఉండాల్సిన రోడ్లు రోజుల్లోనే పాడైపోవడాన్ని పలువురు తప్పుపడుతున్నారు. సంబంధిత కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకుండా అతనితోనే మళ్ళీ రోడ్డు సక్రమంగా వేయించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు. ఎమ్మెల్యే నాణ్యతతో అభివృద్ధి పనులు చేయమని చెప్తున్నప్పటికీ పెడచెవిన పెడుతున్న అధికారులు, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజానీకం కోరుతున్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే కూడా చొరవ చూపాలని కోరుతున్నారు.



# విజ్ఞాన్స్‌లో ముగిసిన ఎన్‌సీసీ క్యాంపు

**పొన్నూరు,జూన్ 27,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఐదు రాష్ట్రాల నుంచి ఏక్ భారత్...శ్రేష్ట భారత్ ఎన్‌సీసీ శిబిరం నిర్వహణలో భాగంగా 600మంది ఎన్‌సీసీ క్యాడెట్ విద్యార్థులకు ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరం ఘనంగా ముగిసింది. ఆంధ్రప్రదేశ్, పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, చత్తీస్‌ఘడ్‌ల నుంచి హాజరైన ఎన్‌సీసీ విద్యార్థులకు 12రోజులపాటు సాంస్కృతిక శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. గుంటూరు ఎన్‌సీసీ గ్రూప్, క్యాంపు కమాండర్ కల్నల్ ఎస్ఎమ్ చ ంద్రశేఖర్ మాట్లాడుతూ ఏక్ భారత్...శ్రేష్ట భారత్‌లో భాగంగా నిర్వహించిన శిక్షణా శిబిరంలో విద్యార్థులు వారి రాష్ట్రాలకు చెందిన సంస్కృతి, సంప్రదాయాలను ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు వివిధ ప్రదర్శనల ద్వారా తెలియజేయడమే ఈ క్యాంపు ముఖ్య ఉద్దేశమన్నారు. 12 రోజుల క్యాంపులో భాగంగా విద్యార్థులతో కొండవీడు కోటకు వెళ్ళి ట్రెజర్ హంట్ కండక్ట్ చేశామన్నారు. విజయవాడ కనకదుర్గమ్మ గుడి, ఉండవల్లి గుహలు, అమరావతి బుద్ధ విగ్రహం, మ్యూజియం, సూర్యలంక, ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లను సందర్శించామన్నారు. ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వీసీ, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ ఎన్‌సీసీ వల్ల విద్యార్థులకు క్రమశిక్షణ, సమయపాలన, సానుకూల దృక్పథం, సమాజంలో ఇతరులతో ఎలా మెలగాలో నేర్చుకుంటారని తెలిపారు. రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ మాట్లాడుతూ ఎన్‌సీసీ వల్ల క్రమశిక్షణతోపాటు, కలిసి మెలసి ఉండడం, ప్రజలకు సామాజిక సేవ చేసే అవకాశం దొరుకుతుందన్నారు. విద్యార్థులందరూ ఎన్‌సీసీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. శిక్షణా శిబిరాన్ని పురస్కరించుకొని వివిధ పోటీలు నిర్వహించారు. సత్తాచాటిన విద్యార్థులకు మెడల్స్‌తోపాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో 25ఏ బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ సిద్ధు, ఆయా విభాగాల డీన్లు, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.




# మోడేకుర్రులో జూనియర్ ఎన్టీఆర్ అభిమాని ఆత్మహత్య

**కొత్తపేట, జూన్ 27 ప్రభాతవార్త:** కొత్తపేట మండలం మోడేకుర్రు శివారు కదలి వారి పాలెంలో మేడిశెట్టి శ్యామ్ మణికంఠ (21) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మణికంఠ జూనియర్ ఎన్టీఆర్ అభిమానిగా గుర్తింపు తెచ్చుకోవడంతో ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. ఆత్మహత్యకు పాల్పడే ముందు సెల్ఫీ వీడియో తీసుకుని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చి వైరల్‌గా మారింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.. ఇతని స్వగ్రామం కాట్రేనికోన మండలం కుప్పిగుంట కాగా తల్లిదండ్రులు కొన్ని సంవత్సరాల క్రితమే బ్రతుకు తెరువు కోసం తిరుపతి పట్టణానికి వలస వెళ్లారు. ఇదిలా ఉంటే పది రోజుల కిందట శ్యామ్ మణికంఠ తన తల్లి గారి ఊరైన కొత్తపేట మండలం మోడేకుర్రు వచ్చి ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో ఈనెల 24వ తేదీ శనివారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వారి బంధువులు అందరూ కూడా తిరుపతిలో ఉండటంతో అతను ఒక్కడే ఇంట్లో ఉన్నాడు. శ్యామ్ మణికంఠ ప్రముఖ సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్‌కు వీరాభిమాని. అయితే అతను ఉరి వేసుకుని ఉన్నట్టు కనిపిస్తున్నా అతని మృతిపై పలు సందేహాలు వ్యక్త ం అవుతున్నాయి. కాళ్ళు నేలకు తాకుతూ ఉండటం, ఒంటిపై గాయాలు ఉండటంతో పోలీసులు సమగ్ర దర్యాప్తు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**యువకుడి మృతిపై సందేహాలు ఉంటే చెప్పండి: కొత్తపేట డిఎస్పీ కెవి రమణ:** ఎన్టీఆర్ వీరాభిమాని మేడిశెట్టి శ్యామ్ మణికంఠ మృతిపై, సందేహాలు, సమాచారం ఉంటే తమను సంప్రదించాలని కొత్తపేట డిఎస్పి కెవి రమణ సూచించారు. కొత్తపేట మండలం మోడేకుర్రు శివారు కదలివారి పాలెంలో ఈనెల 25వ తేదీ ఉదయం మేడిశెట్టి శ్యామ్ మణికంఠ అనే యువకుడు ఉరి వేసుకుని చనిపోయి ఉండగా తమ సిబ్బంది గుర్తించారని డిఎస్పి రమణ విలేఖరులకు తెలిపారు. మృతదేహాన్ని పరిశీలిస్తే జేబులో బ్లేడు, ఫోను ఉన్నాయన్నారు. బ్లేడుతో చేయి మణికట్టును కోసుకున్నట్లుగా ఉందన్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టంకు పంపించామన్నారు. మృతుని వివరాలు సేకరిస్తే కాట్రేనికోన మండలం కుప్పిగుంటకు చెందిన వాడిగా తెలిసిందన్నారు.పదేళ్లుగా అతడి తల్లి దండ్రులు మేడిశెట్టి శ్రీనివాస్ దంపతులు కుటుంబంతో సహా ఉపాధి నిమిత్తం తిరుపతిలో ఉంటూ కూలీ పని చేసుకుంటున్నారని చెప్పారు.



మృతుడు మేడి శెట్టి శ్యామ్ మణికంఠ(ఫైల్)

అయితే యువకుడి మృతిపై ఎవరికైనా సందేహాలు ఉన్నా, సమాచారం ఉన్న తమకు తెలియజేయాలన్నారు. ఏదైనా సమాచారం ఇస్తే నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తామని వెల్లడించారు.

**శ్యామ్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి: -సినిహీరో జూనియర్ ఎన్టీఆర్:** తన అభిమాని శ్యామ్ మృతిపై జూనియర్ ఎన్టీఆర్ స్పందించారు. ప్రెస్‌నోట్ విడుదలచేశారు. శ్యామ్ మరణం అత్యంత బాధాకరమైన సంఘటన అని అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో ఎలా చనిపోయి ఉంటాడో తెలియకపోవడం మనసును కలచి వేస్తుందని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన ప్రభుత్వ అధికారులు ఈవిషయంపై తక్షణమే దర్యాప్తు జరపాలని కోరారు.గతంలో శ్యామ్ జూనియర్ ఎన్టీఆర్‌పై అభిమానంతో ఓ కార్యక్రమంలో సెక్యూరిటీని దాటుకుని ఎన్టీఆర్ వద్దకు వెళ్ళి ఫోటో దిగిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సమయంలో సెక్యూరిటీ అతడిని అడ్డుకుంటుంటే ఎన్టీఆర్‌శ్యామ్‌ను పిలిచి ఆలింగనం చేసుకుని ఫోటోదిగారు.శ్యామ్ స్నేహితులు ఆఘటనను గుర్తుచేసుకుని కన్నీటి పర్యంతం అవుతున్నారు.

**కంటతడి పెట్టిస్తున్న సెల్ఫీ వీడియో:** చనిపోయే ముందు శ్యామ్ తీసుకున్న సెల్ఫీ వీడియో అందర్నీ కంటతడి పెట్టిస్తోంది. తల్లిదండ్రులకు ఐలవ్‌యు మమ్మీ డాడి అని పదే పదే చెప్పిన శ్యామ్ తనకు జాబ్ ఇంట్రెస్ట్ లేదని, తన వల్ల కాని జాబ్ చేయ లేనని చెప్పాడు. మళ్లీ జన్మంటూ ఉంటే మీ కొడుకుగా పుడతానని ఆఖరి మాటలు చెప్పాడు.



# కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్‌ను ఆమె కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసిన రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి. అనంతరం జ్ఞాపికను ఆమెకు అందజేశారు.

# వర్షాకాలంలో రైల్వే ముందస్తు జాగ్రత్త చర్యలు

## ఇంజినీరింగ్ విభాగం భద్రతా సదస్సులో డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి

**గుంతకల్లు రైల్వే, జూన్ 27 ప్రభాతవార్త:** ప్రస్తుతం నైరుతీ రుతుపవనాల ప్రవేశంతో వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున, రైలు మార్గాల నిర్వహణ విభాగం నిత్యం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ కె.వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. వర్షాకాలంలో రైల్వే ముందస్తు జాగ్రత్తలు.. అంశంపై గుంతకల్లు ఇంజినీరింగ్ విభాగం మంగళవారం స్థానిక రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో ప్రత్యేకంగా భద్రతా సదస్సును నిర్వహించింది. ఈ సదస్సులో డిఆర్ఎం రమణారెడ్డితోపాటు అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ, యు.సుధాకర్, సీనియర్ డిఇఎన్-సమన్వయం ఉన్న అక్కిరెడ్డిలు మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో ప్రభావిత మయ్యే విభాగాలు, వంతెనలు, సొరంగాల పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అత్యవసర పరికరాల లభ్యత, ఇసుక బస్తాలను, బండరాళ్లు, పైపులు వంటి అతి ముఖ్యమైన ఈ సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. భారీ వర్షాల సమయంలో ప్రమాదాలకు గురయ్యే వంతెనలు, ట్యాంక్ బండ్‌ల వద్ద నిత్యం రేయింబవళ్లూ 24 గంటలు ప్రత్యేక మాన్‌సూన్ ప్యాట్రోలింగ్ సిబ్బందిచే పర్యవేక్షించాలన్నారు. భారీ వర్షాల, వరదనీరు రైలు మార్గాలపై ప్రవహించకుండా తగు చర్యలు తీసుకుంటూ రైళ్ల సాఫీగా తిరిగేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రైలు మార్గాల నిర్వహణకు సంబంధించి వ్యక్తిగత కౌన్సిలింగ్, గ్రూప్ సమావేశాలు నిర్వహిస్తూ, క్రమం తప్పకుండా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సదస్సులో ఇంజి నీరింగ్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు సంజీవ్‌కుమార్, కౌశల్ ఫొండే, రామస్వామి, డివిజన్ పరిధిలోని ఎడిఇఎన్‌లు, ఎస్ఎస్ఈలు, అధిక సంఖ్యలో రైల్వే కీమెన్‌లు, ట్రాక్‌మెన్‌లు, సీనియర్ డిఇఎన్- కోఆర్డినేషన్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న డిఆర్ఎం రమణారెడ్డి

# పరిశ్రమల స్థాపనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి: ఎంఎస్ఎఇడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్

**విశాఖపట్నం, జూన్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అధికారులతో పాటు డైరెక్టర్లు అంతా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ చిన్న మధ్య తరహా ఎంటర్‌ప్రైజెస్ డెవప్మెంట్ కార్పొరే షన్ (ఎపి ఎంఎస్ఎంఇడిసి) చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. ఎపి ఎంఎస్ఎంఇడిసి సమీక్ష సమావేశం మంగళవారం ముత్యాలంపాడులోని కార్యాలయంలో జరిగింది. దీనికి సిఇఒ ప్రవీణ్‌కుమార్ ఆన్‌లైన్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమలు ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధి కారులను ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలో ఉద్యో గుల కొరత ఉందనే విషయాన్ని అధికారులు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ప్రభుత్వానికి నివే దిక తయారు చేయాలని పేర్కొన్నారు. బ్యాంకులు ద్వారా రాయితీతో కూడిన చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుకు ప్రతిజిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహించాలని చెప్పారు. అనంతరం సమావేశ అజెండాలోని అంశాలను కులంకుశంగా పరిశీలించి అధికారులు, డైరెక్టర్లతో చర్చించి ఆమోదించారు. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతం అవ్వడంతో అందరికి చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ప్రత్యేకంగా అభినందించి సమ్మిట్ బహుమ తులు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఇడి గోపాలకృష్ణ, ఎస్ఇడి అనిల్ కుమార్, ఎడి ఎం.శ్రీనివాసరెడ్డి, ఎపిఎంఎస్ఎం ఇడిసి ఆయా జిల్లాల డైరెక్టర్లు పాల్గొన్నారు.





మంగళవారం జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్‌తో భేటీ అయిన ఒమన్ విదేశాంగమంత్రి అల్బుసైది

# పిల్లల ఆరోగ్యానికి ప్రాధాన్యం

≫ దరికి వ్యాక్సినేషన్ జరిగిందా!,లేదా అనే అంశంపై పర్యవేక్షణ జరగాలన్నారు.పాఠశాలలు తెరిచినందున అక్కడ కోవిడ్ నిబంధనలు సమర్ధంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన వైద య,ఆరోగ్యశాఖాధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.ఏయే వ్యాధులు ప్రాణాంతకమో ప్రపంచ ఆరోగ్యసంస్థ గుర్తించింది.వీటిని నియంత్రించేందుకు పిల్లలకు వ్యాక్సిన్‌లను క్రమ పద్ధతిలో అందజేస్తోంది.ఇందులో భాగంగా పిల్లల్లో న్యూమోనియా ప్రాణాంతక సమస్య మారుతున్నట్లు గుర్తించారు.అందుకే ఈ సమస్యను చిన న్తతనంలోనే నియంత్రిం చేందుకు 10 వ్యాక్సిన్‌గా న్యూమోకోకల్ కాంజ్యుగట్ వ్యాక్సిన్‌ను అందిస్తోంది. ప్రభుత్వం వద్ద ఔషధ కంపెనీల రిజిస్ట్రేషన్ అంశాన్ని కూడా పరిశీలించాలన్నారు. సమర్ధవంతమైన ఔషధ నియంత్రణ, పరిపాలన కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్ నిర్వాహణపై సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలని సీఎం సూచించారు.పాఠశాలల్లో కరోనా నిర్ధారణ పరీక్షల నిర్వహణకు చర్యలు చేపట్టాల న్నారు. ఇక ఆస్పత్రుల్లో సమర్ధవంతమైన ఔషధ నియంత్రణ కోసం,పరిపాలన కోసం రెండు కొత్త వెబ్‌సైట్లను అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధిగా ఆక్సిజన్ కాన్‌సన్‌ట్రేటర్లు అందుబాటులో ఉంచాలన్నారు. పభుత్వాస్పత్రుల్లో వినియోగించే మందుల నాణ్యత ప్రమాణాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో పారదర్శకతను విధానాలను అవలంభిస్తోంది.నాణ్యత కలిగిన ఔషదాలే ప్రజలకు అందుబాటులో ఉండాలనే పలు చర్యలు చేపట్టింది.ఈ క్రమంలో భాగంగానే క్షేత్ర స్థాయి నుంచి ఆస్పత్రులపై తరచుగా విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించింది.ఈ విషయంలో అవినీతి,అవకతవకలకు అవకాశం లేకుండా తనిఖీ అది. కారులు వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఆ మేరకు ఆయన విలేజ్‌క్లినిక్కులు,ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు,సీహెచ్‌సీలు.ఎహెచ్‌సీలు,జీజీహెచ్‌లు,టీచింగ్ హస్ప టిళ్ళకు ఆదేశాలు జారీ చేసారు.ఎప్పటికప్పుడు మందుల ప్రామాణికత,నాణ్యతపై నివేదికలుండాలని అధికారులను సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.శిశు మరణాలు నియంత్రణ ఏపీకి ఒక కీలక లక్ష్యం కావాలన్నారు.పౌష్టికాహారలోపంతో పుట్టిన బిడ్డలకు ఆ దిశలో వైద్యసేవలు,అవసరమైన విటమిన్‌లు, ఇతర మందులు అందించాలన్నారు.

# ఆలయ పాలనలో సంస్కరణలు

≫యణ వ్యాఖ్యానించారు.వైకాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ "వారాహి" యాత్రకు స్పందన లేదన్నారు.దీంతో పవన్ ఏం మాట్లాడాలో తెలియని స్థితిలో యువతను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నాడన్నారు.చంద్రబాబు డైరెక్షన్‌లో నటిస్తున్న పవన్ ఆయన రాసిన డైలాగులు చదువుతున్నాయన్నారు.పవన్ మానసిక స్థితి బాగోలేదన్నారు.ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదన్నారు. ద్వారంపూడి తనపై పోటీ చేయాలని సవాల్ చేస్తే పవన్ తోక ముడిచారన్నారు.పవన్ కల్యాణ్ ద్వారా గోదావరి జిల్లాల్లో కాపుల ఓట్లు చీల్చాలనుకున్న చంద్రబాబు పాచికలు పారలేదన్నారు.

# రెండు చట్టాలతో ఒకదేశం నడవదు

**న్యూఢిల్లీ,జూన్ 27:** ఉమ్మడిపౌరస్మృతిపై ప్రధాని మోడీ మాట్లాడుతూ ఒకదేశం రెండుచట్టాలతో నడవలేదని, ఒక కుటుంబంలోని విభిన్న వ్యక్తులకు విభిన్న నిబంధనలు అమలుచేయడం వీలుకాదని ఆయన అన్నారు. అందుకే ఉమ్మడి శిక్షాస్మృతిని అమలుకు తీసుకురావాలన్న నిర్ణయంతో బిజెపి ఉందని ప్రధాని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లో బిజెపి కార్యకర్తలనుద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ ఏడాది డిసెంబరులో రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్ ప్రచారాన్ని మోడీ ప్రారంభించారు. మోడీ మాట్లాడుతూ ఎవరైతే ఉమ్మడి శిక్షాస్మృతిని వ్యతిరేకిస్తున్నారో వారే దేశంలో వారి స్వార్ధ ప్రయోజనాలకోసం పోరాడుతున్నారని విమర్శించారు. భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులకోసం ప్రవచిస్తోందని, ఉమ్మడిశిక్షాస్మృతిని అమలుచేయాలని సుప్రీంకోర్టుకూడా కోరిందని ప్రధాని అన్నారు. బిజెపిపై నిందలు వేసేవారు నిజంగా ముస్లిం శ్రేయోభిలాషులైతే సమాజంలోని చాలా కుటుంబాలు విద్య, ఉపాధిలో వెనుకబడి ఉండేవి కావని, కష్టాలతో జీవితాన్ని గడపాల్సిన దుస్థితి ఉండేది కాదని మోడీ ధ్వజమెత్తారు. ఇదే సమయంలో పాట్నాలో ఇటీవలజరిగిన విపక్ష పార్టీల సమావేశంపైకూడా మోడీ విరుచుకుపడ్డారు. అలాగే ట్రిపుల్ తలాక్‌పై మాట్లాడుతూ ఇస్లాం నుంచి ఈ వ్యవస్థను విడదీయలేనిది అయితే ఈజిప్టు, ఇండోనేసియా, ఖతార్ జోర్డాన్, సిరియా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ వంటిముస్లిం మెజార్టీ దేశాల్లో ఎందుకు పాటించడంలేదని మోడీ ప్రశ్నించారు. ఉమ్మడి శిక్షాస్మృతికి సంబంధించి ఒకే కుటుంబంలోనిసభ్యులకు వేరువేరు నిబంధనలు అవసరమా అని ఒకదేశం రెండుచట్టాలపై నడవదని అన్నారు. 90శాతం సున్నీ ముస్లిలు ఉన్న ఈజిప్టు దాదాపు 90 ఏళ్లక్రితమే ట్రిపుల్ తలాక్‌ను రద్దుచేసిందని ఆయన గుర్తుచేసారు. ట్రిపుల్‌తలాక్‌ను సమర్థించేవారు ఓటుబ్యాంకు కోసం ఆకలితో ఉన్నవాళ్ల ముస్లిం మహిలలకు తీవ్ర అన్యాయంచేస్తున్నారని ప్రధాని విమర్శించారు. ట్రిపుల్‌తలాక్‌కేవలం మహిళలకు సంబంధించినది కాదని, మొత్తం కుటుంబాలను నాశనం చేస్తుందని అన్నారు. ఓ కుటుంబంలోని వ్యక్తిని ఎన్నో ఆశలతో పెళ్లిచేసుకున్న మహిళను ట్రిపుల్ తలాక్‌చెప్పి వెనక్కిపంపించడం వల్ల ఆమె తల్లితండ్రులు,సోదరులు ఆమెభవిష్యత్తుపై ఆందోళనకు గురవుతారని మోడీ అన్నారు. ట్రిపుల్ తలాక్‌తో ముస్లిం కుమార్తెల స్వేచ్ఛను అణిచివేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అందుకే ముస్లిం సోదరీమణులు, కుమార్తెలు తాను ఎక్కడికివెళ్లినా బిజెపికి, మోడీకి అండగా నిలుస్తున్నారని అన్నారు. 2024 ఎన్నికల్లో బిజెపి గెలుస్తుంది కాబట్టి విపక్షాలు సమావేశాలతో కలిసివస్తున్నారని, కాంగ్రెస్ కేవలం కోట్లరూపాయలు అవినీతిమాత్రమేచేస్తే ఆర్జేడీ, టిఎంసి, ఎన్సీపిల కుంభకోణాల జాబితా చాలా ఉందని మోడీ విమర్శించారు. ఉమ్మడిశిక్షాస్మృతిపై ఇటీవలే లాకమిషన్ సంప్రదింపుల పత్రం విడుదలచేసింది. వివిధ వర్గాలనుంచి ప్రజల నుంచి గుర్తింపు పొందిన విభిన్న మత సంస్థల నుంచి అభిప్రాయాలు కోరింది. ఉమ్మడిశిక్షాస్మృతి అంటేనే దేశంలోని అన్ని కులాలు అన్ని మతాల ప్రజలకు ఒకే చట్టం ఉండేవిధంగా రూపొందించే వ్యవస్థ. మతాల ఆధారంగా కాకుండా సమానత్వంతో కూడిన ఒకే చట్టం ఉండాలనిసూచిస్తోంది. ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలు తమ ప్రాంతంలో వారి ఏకీకృత శిక్షాస్మృతిని రూపొందిస్తున్నాయి. ఉమ్మడి శిక్షాస్మృతి అంటేనే దేశ ప్రజలందరికీ ఒకే నిబంధనలు, ఒకే చట్టం అని రాజ్యాంగం సూచిస్తుంటే ప్రతిపక్షాలు మాత్రం తమ ఓటుబ్యాంకు కోసం భూతద్దంలో చూపిస్తున్నాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కూడా విమర్శలు చేసారు.

# యేడాది పొడిగింపు

≫ ఐదు రోజుల పని విధానాలు వర్తిస్థాయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కుడా ముఖ్యమంత్రి నిర్ణయంతో హర్షం వ్యక్తం చేసారు.ఆయనకు ధన్యవాదాలు తెలుపుతూ ప్రకటన చేసారు.ఇదే సందర్భంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి నెలా మూడో శుక్రవారం ఫిర్యాదుల పరిష్కారం దినం(గ్రీవెన్స్) డే నిర్వహించాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసారు.జిల్లా కలెక్టర్లు,ఆయా విభాగాధినతులు(హెచ్‌వోడిలు), ఉదో యగులు ఇచ్చే పిర్యాదులు,వినతులను "జగనన్నకు చెబుదాం" పోర్టల్‌లో నమోదు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించారు.

# కెసిఆర్ కుమార్తె కోసం బిఆర్ఎస్‌కు ప్రజలు బాగు కోసం బిజెపికి ఓటువేయండి

## 'మేరాబూత్ సబ్‌సే మజ్‌బూత్'లో ప్రధాని మోడీ

| SINGAM KUIL GREEN TUESDAY DrawDate on:27/06/23 | | ROSA DEAR SUPER TUESDAY DrawDate on:27/06/23 | |
|---|---|---|---|
| DAY - SINGAM SERIES Dr No:193 | DAY - KUIL SERIES Dr No:193 | DAY - ROSA SERIES Dr No:193 | DAY - DEAR SERIES Dr No:193 |
| 1st Prize Rs.100000/- 527136 | 1st Prize Rs.100000/- 126245 | 1st Prize Rs.100000/- 687255 | 1st Prize Rs.100000/- 256471 |
| 2nd Prize Rs.7000/- 56734 | 2nd Prize Rs.7000/- 62012 | 2nd Prize Rs.7000/- 45003 | 2nd Prize Rs.7000/- 08667 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08770 09659 24861 34212 36014 | 12838 24086 24825 32052 35183 | 03283 18765 21586 22614 29499 | 05083 06647 07326 08059 08390 |
| 49542 52602 66329 71728 90822 | 41595 53197 77456 85556 87876 | 31417 55738 71397 79699 82110 | 30993 51877 58338 93381 95169 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1072 1353 1646 1962 4623 5178 6632 | 0284 2315 3054 3283 5485 5970 7144 | 0304 2550 3483 6335 6411 6709 6976 | 0896 1544 4093 4375 4428 5191 5350 |
| 7155 8460 9086 | 8328 8718 8846 | 8288 8304 9708 | 5857 6188 6753 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1061 1377 1470 1638 2895 4915 5030 | 0786 2121 2345 3943 4456 5037 5432 | 0222 0246 0655 2981 4219 6341 6440 | 0205 0267 0752 1039 2996 3781 5117 |
| 6021 6246 8559 | 9157 9214 9613 | 6583 8902 9773 | 5450 6041 9211 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0103 2234 3272 4476 6020 7942 8432 | 0058 2529 3862 5489 6771 7931 8774 | 0034 1809 3149 4858 6616 7561 8689 | 0112 1520 2833 4538 5650 7614 9285 |
| 0164 2250 3310 4642 6081 7560 8569 | 0159 2536 3923 5729 6781 7961 8921 | 0104 1845 3250 4929 6649 7602 8706 | 0258 1690 2896 4581 5784 7713 9336 |
| 0246 2367 3354 4774 6203 7604 8738 | 0194 2702 4163 5747 7045 7963 9064 | 0400 1944 3373 5262 6809 7690 9029 | 0289 1710 2900 4711 5938 7745 9339 |
| 0339 2430 3445 4942 6250 7614 8840 | 0417 2758 4409 5830 7145 8078 9499 | 0404 2074 3431 5274 6834 7759 9040 | 0404 1724 2990 4839 5954 7818 9505 |
| 0354 2462 3482 5062 6307 7733 9319 | 0595 2773 4450 5968 7160 8081 9555 | 0566 2215 3750 5558 6919 7784 9309 | 0623 2011 3298 4889 6151 7991 9512 |
| 0380 2551 3559 5064 6579 7750 9393 | 0819 2857 4547 5976 7196 8106 9773 | 0585 2329 3773 5712 6953 7853 9435 | 0657 2035 3315 4905 6268 8024 9725 |
| 0716 2639 3582 5116 6641 7973 9416 | 0915 3090 4551 6000 7312 8189 9824 | 0667 2495 3910 5728 7091 7855 9492 | 0658 2089 3515 4907 6417 8105 9788 |
| 0781 2875 3642 5159 6671 7991 9565 | 1004 3169 4691 6081 7404 8326 9882 | 0959 2508 3930 5780 7096 7882 9543 | 0659 2174 3621 4983 6670 8165 9795 |
| 0827 2962 3645 5169 6731 8021 9569 | 1061 3260 4694 6165 7428 8424 9912 | 0992 2526 3993 5801 7153 7901 9611 | 0834 2178 3789 5011 6921 8172 9947 |
| 1045 2999 3678 5200 7183 8028 9611 | 1104 3308 4967 6186 7445 8536 9990 | 1042 2576 4036 5808 7191 7923 9674 | 0886 2265 3847 5014 6933 8384 9954 |
| 1099 3053 3886 5310 7198 8056 | 1335 3355 5018 6273 7481 8560 | 1084 2725 4078 6004 7230 7985 | 1023 2276 3893 5039 6957 8489 |
| 1154 3087 4057 5710 7248 8105 | 1386 3404 5127 6283 7670 8568 | 1640 2814 4100 6095 7266 8147 | 1073 2459 4018 5172 7042 8705 |
| 1349 3162 4301 5713 7266 8134 | 1795 3592 5150 6442 7706 8606 | 1667 2835 4184 6163 7303 8440 | 1177 2644 4124 5400 7060 8915 |
| 1726 3243 4321 5725 7388 8215 | 1881 3744 5293 6601 7788 8661 | 1732 2883 4491 6372 7310 8584 | 1230 2764 4444 5465 7361 9006 |
| 1920 3252 4469 5904 7403 8404 | 2503 3764 5309 6622 7900 8675 | 1736 2918 4685 6458 7423 8672 | 1470 2824 4537 5613 7556 9089 |

| THANGAM VAIRAM CHANCE TUESDAY DrawDate on:27/06/23 | | NALLANERAM MANI CHANCE TUESDAY DrawDate on:27/06/23 | |
|---|---|---|---|
| DAY - THANGAM SERIES Dr No:193 | DAY - VAIRAM SERIES Dr No:52 | DAY - NALLANERAM SERIES Dr No:193 | DAY - MANI SERIES Dr No:52 |
| 1st Prize Rs.100000/- 764283 | 1st Prize Rs.50000/- 728859 | 1st Prize Rs.50000/- 638892 | 1st Prize Rs.50000/- 847645 |
| 2nd Prize Rs.7000/- 15413 | 2nd Prize Rs.7000/- 38337 | 2nd Prize Rs.7000/- 46476 | 2nd Prize Rs.7000/- 69391 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03967 24749 41625 47337 54284 | 16880 34382 35624 40774 41378 | 12647 15349 18076 57793 60260 | 00260 03374 03748 03800 07153 |
| 64122 77604 84484 97128 97988 | 57886 65121 76455 78480 83641 | 69177 69675 72719 73785 87862 | 08857 24723 26308 68900 73607 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1339 1791 2606 3414 5028 5079 5966 | 1696 2066 2836 4078 4472 5310 7970 | 0857 0897 1261 1611 6941 8433 8521 | 0302 0925 4164 5338 6265 6532 7263 |
| 7065 8624 9880 | 8112 8517 9849 | 8532 9221 9893 | 8008 9347 9954 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1753 1970 2486 3106 4205 5447 7430 | 1159 2398 2492 3828 3935 4955 6226 | 0573 1358 2616 3070 5023 6007 7387 | 3898 4414 5738 5840 6542 6658 6941 |
| 7702 7883 9047 | 7312 8428 8873 | 8602 9181 9882 | 7884 8659 8821 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0067 1754 2978 4055 5626 7296 9337 | 0038 1557 2953 4337 5963 8100 9284 | 0188 1873 3174 4578 5990 7491 9099 | 0005 1836 2432 3526 4907 6871 9040 |
| 0243 1810 3042 4061 5657 7346 9463 | 0244 1565 3154 4440 6078 8137 9301 | 0296 2137 3277 4596 6063 7497 9241 | 0052 1856 2442 3584 4933 7276 9045 |
| 0413 1842 3101 4329 5952 7598 9542 | 0248 1613 3181 4750 6170 8271 9367 | 0362 2139 3296 4597 6224 7889 9257 | 0113 1887 2625 3726 5033 7418 9127 |
| 0463 2102 3125 4337 5953 7650 9663 | 0286 1713 3204 4752 6276 8287 9435 | 0369 2151 3370 4665 6327 8139 9318 | 0303 1979 2627 3730 5059 7530 9387 |
| 0621 2128 3181 4423 6064 7719 9786 | 0331 1729 3273 4791 6583 8348 9447 | 0500 2369 3500 4722 6422 8299 9479 | 0530 2064 2704 3776 5216 7589 9483 |
| 0769 2195 3211 4540 6152 7723 9813 | 0442 1781 3470 4796 6629 8409 9494 | 0501 2423 3502 4755 6644 8301 9542 | 0594 2124 2717 3941 5601 7610 9506 |
| 0774 2205 3286 4609 6185 7760 9893 | 0694 1953 3646 4877 6816 8438 9524 | 0630 2561 3618 5009 6650 8303 9757 | 0624 2190 2834 4054 5698 7638 9542 |
| 0833 2227 3295 4646 6226 7930 9911 | 0981 2110 3724 5044 7037 8474 9629 | 0700 2646 3666 5156 6830 8548 9878 | 0961 2200 2939 4069 5822 7676 9607 |
| 0989 2232 3393 4701 6298 7949 9959 | 0985 2189 3738 5161 7256 8597 9632 | 0729 2703 3672 5243 6857 8553 9909 | 0971 2219 3021 4264 6053 7703 9771 |
| 0991 2334 3486 4707 6380 8264 9989 | 0993 2494 3756 5295 7405 8700 9936 | 0886 2716 3959 5334 6872 8624 9956 | 0972 2249 3116 4310 6101 7856 9924 |
| 1253 2567 3517 4715 6508 8702 | 1026 2678 3825 5406 7483 8775 | 0946 2915 4006 5342 6878 8751 | 1268 2346 3199 4383 6195 8056 |
| 1278 2694 3523 4732 6958 8868 | 1125 2732 3831 5424 7717 9006 | 1086 3020 4047 5448 7168 8914 | 1336 2358 3232 4609 6325 8161 |
| 1536 2716 3794 5029 6997 8992 | 1164 2786 3837 5584 7842 9012 | 1267 3045 4240 5756 7305 8968 | 1492 2359 3368 4709 6454 8265 |
| 1700 2767 3915 5036 7287 9258 | 1196 2800 4010 5663 7866 9127 | 1357 3056 4530 5819 7380 9024 | 1599 2370 3370 4748 6643 8507 |
| 1711 2800 4006 5197 7291 9328 | 1415 2917 4038 5781 7955 9237 | 1463 3104 4561 5913 7456 9067 | 1697 2372 3380 4848 6827 8768 |

| KUMARAN VISHNU MOON TUESDAY DrawDate on:27/06/23 | | SWARNALAXMI LION CORAL TUESDAY DrawDate on:27/06/23 | |
|---|---|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:193 | DAY - VISHNU SERIES Dr No:193 | SWARNALAXMI SERIES Dr No:193 | DAY - LION SERIES Dr No:52 |
| 1st Prize Rs.50000/- 483303 | 1st Prize Rs.50000/- 936301 | 1st Prize Rs.50000/- 546718 | 1st Prize Rs.50000/- 434531 |
| 2nd Prize Rs.7000/- 77409 | 2nd Prize Rs.7000/- 42465 | 2nd Prize Rs.7000/- 81106 | 2nd Prize Rs.7000/- 45966 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 21987 49220 50236 55917 63243 | 06607 14290 34128 37476 79240 | 13723 24135 24857 35901 46235 | 12249 23541 34924 45480 56448 |
| 65810 68572 79782 83501 90821 | 83217 83256 86520 91658 91779 | 57688 68377 79502 81911 92496 | 67236 78342 89459 91521 91818 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0998 1180 3508 4698 4875 5136 6031 | 0759 3184 3568 4071 4276 4805 4912 | 0625 1373 2684 3067 3688 4352 7440 | 2462 4056 4255 4641 5025 6101 6104 |
| 6976 7380 9374 | 6508 6580 8152 | 7751 8072 9850 | 7554 7644 7991 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0587 0785 1650 3172 3221 3621 3647 | 2626 2697 3486 4891 5311 6202 6231 | 0655 0686 1049 1172 2599 4106 5070 | 1111 1429 1532 4082 4925 5325 5752 |
| 5930 6401 9248 | 6572 7177 9287 | 8564 9053 9318 | 6129 6178 6374 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0036 1209 2672 4491 5692 7459 8737 | 0038 1274 2702 4272 6293 7446 8943 | 0224 1672 3354 4697 6016 7126 8912 | 0115 1746 3077 4438 5703 7655 8722 |
| 0041 1485 2796 4506 5857 7566 8787 | 0056 1278 2744 4460 6389 7629 9068 | 0290 1828 3424 4809 6062 7628 8924 | 0121 1758 3097 4471 6052 7670 8797 |
| 0059 1563 2876 4548 6028 7614 8863 | 0135 1375 2776 4474 6499 7670 9096 | 0363 2016 3426 5062 6068 7671 8965 | 0182 1785 3223 4532 6282 7687 8832 |
| 0146 1718 2977 4669 6346 7719 9285 | 0153 1540 2790 4633 6525 7806 9198 | 0370 2025 3572 5104 6113 7842 9054 | 0361 1793 3305 4768 6290 7697 8886 |
| 0200 1860 3007 4763 6416 7780 9437 | 0224 1565 2998 4649 6573 7957 9383 | 0514 2308 3715 5366 6151 7933 9215 | 0580 1822 3503 4821 6327 7715 8887 |
| 0336 1926 3198 4847 6530 7904 9501 | 0238 1595 3078 4862 6581 8260 9394 | 0674 2314 3761 5392 6189 7979 9306 | 0818 1936 3601 4891 6567 7718 9027 |
| 0389 2035 3257 4899 6568 8046 9607 | 0331 1765 3302 5034 6647 8295 9423 | 0680 2576 3777 5414 6232 8022 9447 | 0864 1942 3639 4941 6651 7729 9241 |
| 0443 2043 3678 4914 6767 8115 9692 | 0334 1849 3376 5039 6651 8318 9525 | 0993 2658 4036 5499 6275 8062 9630 | 1038 1993 3821 4950 6747 7749 9441 |
| 0453 2128 3763 5184 6861 8374 9826 | 0555 1853 3383 5211 6715 8431 9739 | 1071 2759 4221 5504 6512 8095 9795 | 1058 2247 3837 4956 6823 7802 9571 |
| 0460 2221 3796 5248 7051 8384 9865 | 0739 1943 3637 5419 6757 8510 9830 | 1176 2778 4249 5571 6532 8168 9852 | 1061 2402 4049 5096 7036 8015 9781 |
| 0493 2245 3880 5256 7167 8390 | 0949 2073 3864 5500 6811 8555 | 1224 2934 4377 5641 6562 8196 | 1125 2473 4103 5287 7159 8068 |
| 0779 2330 4073 5297 7272 8418 | 0977 2360 3991 5636 6864 8628 | 1277 2989 4562 5750 6622 8264 | 1308 2639 4164 5292 7163 8104 |
| 0827 2500 4133 5554 7304 8631 | 1097 2482 4006 5884 6917 8727 | 1354 3068 4611 5844 6956 8579 | 1522 2915 4320 5338 7303 8244 |
| 0918 2510 4460 5670 7342 8653 | 1156 2501 4088 5976 7207 8873 | 1426 3118 4648 5898 6983 8699 | 1535 2941 4329 5497 7348 8464 |
| 1021 2577 4486 5681 7420 8735 | 1196 2616 4188 6015 7317 8932 | 1612 3260 4667 5972 6985 8869 | 1626 3040 4435 5561 7615 8566 |

**భోపాల్,జూన్ 27:** తెలంగాణముఖ్యమంత్రి కెసిఆర్ కుమార్తె బాగుండాలంటే బిఆర్ఎస్‌కు ఓటువేయాలని, ప్రజలు బాగుండాలంటే మాత్రం బిజెపికి ఓటువేయాలని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అన్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లోనిర్వహించిన మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్ కార్యక్రమంలో ప్రధానిమోడీ పాల్గొన్ని దేశవ్యాప్తంగా ఎంపికచేసిన పార్టీ కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. కుటుంబ పార్టీలపై మాట్లాడుతూ తెలంగాణ సిఎం కెసిఆర్ కుటుంబంపై విమర్శలు గుప్పించారు. అలాగే విపక్షాల భేటీపైనా ధ్వజమెత్తారు. అవినీతిపై చర్యలు తీసుకోవడంతోపాటు 2024 ఎన్నికల్లో బిజెపి గెలుస్తుందన్న భయంతోనే ప్రతిపక్షాలన్నీ ఒకచోటకు చేరాయని, ఆపార్టీలన్నీ అవినీతి కుంభకోణాలకు హామీ ఇస్తాయన్నారు. తాను మాత్రం అవినీతిపరులను వదిలిపెట్టేప్రశ్నేలేదని హామీ ఇస్తున్నట్లు ప్రధాని పేర్కొన్నారు. బిజెపికి కార్యకర్తలే అతిపెద్ద బలమని మోడీ అన్నారు. తాము ఎసి గదుల్లో కూర్చుని ఆదేశాలు జారీచేయబోమని, ప్రజలతో మమేకం అయ్యేందుకు కఠిన వాతావరణపరిస్థి తులను ఎదుర్కొంటామని తెలిపారు. బుజ్జగింపులు, ఓటుబ్యాంకు రాజకీయాలు చేయకూడదని బిజెపి నిర్ణయించిందని మోడీ అన్నారు.



మంగళవారం నోయిడాలో రైతులతో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించిన టికాయత్

# నల్లమల సాగర్‌కు త్వరలో నీళ్లు

≫వెలిగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేసి సాధ్యమైనంత త్వరలో నల్లమల సాగర్ రిజర్వాయర్‌కు జలాశయం నింపేందుకు కృషిచేస్తున్నారని అన్నారు. నాలుగు లక్షల 50 ఎకరాలకు సాగునీరు అందుతుందని, అందుకే ఈ ప్రాజెక్టు ఎంతో ప్రతిష్ఠాత్మకమైందని వివరించారు. వెలిగొండ ప్రాజెక్టు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కల, ఆయన ఆశయం నెరవేర్చేందుకు వైకాపా ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా సాధ్యమైనంత త్వరలో నల్లమల సాగర్‌కు నీళ్లు అందించుటకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. మొదటి సొరంగం పూర్తి చేసుకుందని, రెండో సొరంగం 1.3 కిలోమీటర్లు మాత్రమే మిగిలి ఉందని, రెండో సొరంగం కూడా మూడు నాలుగు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. తద్వారా రెండు టన్నల్ నుంచి కృష్ణానది నుండి నిరభ్యంతరంగా నీరు నల్లమల సాగర్ జలాశయంకు నింపేందుకు అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి రైతు కలలు సాకారం చేసేందుకు చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. వీలైనంత తొందరలో పూర్తి చేయుటకు సొరంగాలను తాము కూడా స్వయంగా పరిశీలించటం జరుగుతుందన్నారు. ఫీడర్ ఛానల్‌కు సంబంధించి చిన్న చిన్న పనులు పెండింగ్లో ఉంటే వాటిని కూడా త్వరగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నిర్వాసితులకు ఇవ్వాల్సిన కాంపెన్సేషన్ ఇచ్చాకనే నల్లమల సాగర్‌కు నీళ్లు నింపడం జరుగుతుందన్నారు. నిత్యం కరువు కాటకాలతో ఉన్న ప్రకాశం నెల్లూరు, కడప జిల్లాల దుర్భిక్ష ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. రూ.4లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు, 15 లక్షల మందికి తాగునీరు వెలుగొండ ప్రాజెక్టు ద్వారా ప్రయోజనం ఉంటుందన్నారు. సాధ్యమైనంత త్వరలోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. మంత్రి సురేష్ కొన్ని సమస్యలు తమ దృష్టికి తెచ్చారని సాధ్యమైనంత త్వరలో వాటిని పరిష్కరించి వెలిగొండ ప్రాజెక్టు సాధ్యమైనంత త్వరలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మంత్రి అంబటి రాంబాబుతో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఆయన తనయుడు ఆదిమూలపు విశాల్, ఈఈ అబుతాలిం, ఇంజనీరింగ్ అధికారులు, మెగా సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులు ఉన్నారు.

# వైఎస్సార్సీ సర్కార్‌కు చరమాంకం

≫ చేసి రాష్ట్రానికి పట్టిన శనిని వదిలిద్దామని అన్నారు. యుగగళం పాదయాత్రకు జగన్ ఎన్నిఅడ్డంకులు సృష్టించినా లోకేష్ 1800 కిమి.ఈ విజయవంతంగా పూర్తిచేశారన్నారు.. దీనికి కారణం దళిత యువతే అన్నారు. జాతిలో ఎవరికి అన్యాయం జరిగినా జాతి అంతా ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.. కానీ సాటి వ్యక్తికి అన్యాయం జరిగిగే దళిత సంఘాలు, మేధావులు నోరుమెదపకపోవటం బాధాకరమని అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను జగన్ నిర్వీర్యం చేశారని అన్నారు. నాలుగేళ్లపై దళితులపై జరిగిన దమనకాండ గతంలో ఎన్నడూ జరగలేదన్నారు. ఇసుక మాఫియాను ప్రశ్నించినందుకు దళిత యువకుడికి శిరోముండనం చేశారని విమర్శించారు. మాస్క్‌లు అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ని పిచ్చోడిని చేసి హతమార్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కానీ వీటిపై తెదేపా నేతలు తప్పా ఎవరైనా మాట్లాడారా? అని అన్నారు. దళితులకు జరుగుతున్న అన్యాయం మంత్రులకు కన్పించటం లేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రం ఏమైనా జగన్ జాగీరా? అని ప్రశ్నించారు. వైకాపా పాలన పట్ల అన్నివర్గాల్లో వ్యతిరేకత ఉందన్నారు. వైకాపాను గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలోని మాలపల్లెలన్నీ తిరిగి మన జాతిని చైతన్యం చేయాలన్నారు. మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ, జగన్ అధికారం చేపట్టిన తర్వాత అనిన కులాలు దగాపడ్డాయన్నారు. అందులో మాలలు ఎక్కువగా దగాపడ్డారని చెప్పారు. రాష్ట్రంలో 80లక్షలమంది దళిత ఓటర్లు ఉన్నారని, దళితుల్లో మాలలు 58శాతం ఉన్నారని తెలిపారు. దళితుల్లో సింగిల్ లార్జెస్ట్ కమ్యూనిటీగా మాల సామాజిక వర్గం ఉందన్నారు.14శాతం ఎస్సీ రిజర్వేషన్లను 15శాతంకు పెంచిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. జగన్‌రెడ్డి దళిత అధికారుల భుజాలపై తుపాకీలు పెట్టి రాజకీయ ప్రత్యర్థులను అణచివేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో శాసన సభ మాజీ స్పీకర్ ప్రతిభాభారతి, ఎమె మ్మెల్యే డోల బాల వీరాంజనేయస్వామి, మాజీ ఎమ్మెల్యే, గుంటూరు పార్లమెంట్ పార్టీ అధ క్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్, మాజీ మంత్రులు గొల్లపల్లి సూర్యారావు, కొండ్రు మురళీ,పీతల సుజాత, పరసా రత్నం,మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, అమలాపురం పార్లమెంట్ పార్టీ ఇన్‌చార్జి గంటి హరీష్ బాలయోగి, సంతనూతలపాడు తెదేపా ఇన్‌చార్జి విజయ్‌కుమార్, పూతలపట్టు ఇన్‌చార్జి కలికిరి మురళీమోహన్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ కూచిపూడి విజయ, పార్టీ అధికార ప్రతినిధి మహాసేన రాజేష్, పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పంతంగాని నరసింహప్రసాద్, జడ్పీమాజీ చైర్మన్ జయరాజ్, క్రిస్టియన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యాని తదితరులు ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున మాలలు, పార్టీనేతలు, కార్యకర్తలు హాజరయ్యారు.

## వారం - వర్జ్యం

**28-6-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర
దశమి రా.10-44; చిత్త మ.12-20
వర్జ్యం సా.06-06 ల 07-45
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్మహూర్తం ఉ.11-36 ల 12-24 వ

# ఎమ్మెల్యే ఈటలలకు కేంద్ర వై కేటగిరీ భద్రత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్27:** హుజురాబాద్ ఎమ్మెల్యే,బిజెపి నేత ఈటల రాజేందర్‌కు కేంద్ర భద్రత కల్పించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆయనకు కేంద్ర హోం శాఖ వై కేటగిరీ భద్రతను కల్పించనున్నట్లుగా తెలుస్తోంది. ఈ మేరకు ప్రతిపాదనలు కేంద్రానికి చేరాయని సమాచారం. ఒకటి రెండు రోజుల్లో ఉత్తర్వులు వెలువడే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఈటల రాజేందర్ హత్యకు కుట్ర జరుగుతోందని ఆయన భార్య జమున మంగళవారం సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. రూ.20 కోట్లు ఇచ్చి ఈటలను చంపిస్తానంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి అన్నట్లు తెలిసిందని ఆమె మీడియాకు వెల్లడించారు.

# కావలి ఉద్రిక్తం

≫ జిల్లాలో తీవ్రసంచలనం సృష్టించిన ఈ దాడుల వివరాలు ఇలా ఉన్నాయి. కావలి మున్సిపాలిటి పరిధిలోని వెంగయ్యగారిపాలెంలో బెల్ట్‌షాపులు అమ్మకాలకు అభ్యంతరాలు చెప్పిన టిడిపి అనుయాయులపై వైసిపి నేతలు కళ్లల్లో కారంకొట్టి కత్తులు, రాడ్లు, సుత్తులతో దాడులు చేశారు. ఈ దాడుల్లో ఎక్కువ మందికి తలకాయలు పగిలాయి. బాధితుల కథనం మేరకు అధికారపార్టీకి చెందిన మాతిన నాగరాజు, ఆయన కుమారుడు మల్లికార్జున్ ప్రతి నిత్యం అర్థరాత్రి వరకు వెంగయ్యగారిపాలెంలో బెల్ట్‌షాపులు నిర్వహించడంతో ఈ ప్రాంతంలో ప్రశాంతత కరువైందన్నారు. ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు వెంగయ్యగారిపాలెంలో రాములోరి తిరునాళ్ల జరిగింది. తిరునాళ్లలో మద్యం అమ్మకాలు చేస్తామని, ఆలయానికి డబ్బులు ఇస్తామని అధికారపార్టీకి చెందిన బెల్ట్‌షాపు నిర్వాహకులు చెప్పడం, టిడిపి అనుయాయులు అందుకు ఒప్పుకోకపోవడం జరిగింది. దీంతో బెల్ట్‌షాపు నిర్వాహకులు మండిపడుతూ దాడులకు పథకం పన్నారు. సోమవారం రాత్రి పోలేరమ్మ అరుగువద్దకు టిడిపి అనుయాయులను పిలిపించారు. దీంతో మాతిన పెద్దవెంకయ్య, జంపాని ముసలయ్య, మాతిన సుజాత, జంపాని అరుణ మరికొంతమంది పోలేరమ్మ అరుగువద్దకు వెళ్లారు. పథకం ప్రకారం మాతిన నాగరాజు తదితరులు టిడిపి అనుయాయులపై ఉన్నపళంగా కళ్లల్లో కారంచల్లారు. ఈ ఆకస్మిక పరిణామానికి టిడిపి అనుయాయులు ఖంగుతిన్నారు. వైసిపికి చెందిన మాతిన నాగరాజు ఆయన కుమారుడు మల్లికార్జున్, శీనయ్య, శ్రీహరి, రామసుబ్బయ్య తదితరులు రాడ్లు, సుత్తులు, కత్తులతో దాడులు చేసినట్లు బాధితులు తెలిపారు. గాయపడ్డవారందరిని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డ జంపాని ముసలయ్య, మాతిన సుజాతలను మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. ఈ దాడుల్లో వైసిపికి చెందిన నాగరాజు, శీనయ్య, రామసుబ్బయ్యలు కూడా గాయపడ్డారు. అయితే వారే తప్పుడు కేసులు పెట్టేందుకు వారికి వారే గాయపర్చుకున్నారని టిడిపి అనుయాయులు ఆరోపించారు. కావలి ఏరియా వైద్యశాలలో గాయపడ్డ వారిని కావలి వన్‌టౌన్ సిఐ శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు టిడిపి నేతలతో హుటాహుటిన కావలి ఏరియా వైద్యశాలు వెళ్లారు. ఒక్కసారిగా ఇంతమంది తీవ్రంగా గాయపడడంతో మాలేపాటి స్పందించారు. బాధితులకు అండగా ఉంటూ మెరుగైన వైద్యసహాయాన్ని అందించారు. ఈ దాడుల సంఘటనకు కావలి ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది. వ్యాపారులకు సామాన్యం.

**వృషభం:** సామాన్య ధన లాభం. విద్యార్థులకు శుభ యోగం.

**మిథునం:** ఉద్యోగులకు స్థాన చలనం. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**కర్కాటకం:** ఆర్థిక ఇబ్బందులను అధగమిస్తారు. శుభ వార్తలు వింటారు.

**సింహం:** స్త్రీలకు సమస్యలుంటాయి. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. వ్యాపారులకు సమస్యలు.

**తుల:** ప్రయత్నాలు ఫలిస్తాయి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**వృశ్చికం:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. ఆకస్మిక ధన లాభం.

**ధనస్సు:** వృత్తి వ్యాపారులకు రుణాలు లభిస్తాయి. విద్యార్థులకు శుభ యోగం.

**మకరం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కుంభం:** క్రయ-విక్రయాలు యథాతథం. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**మీనం:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్




# ఐసిసి వన్డే వరల్డ్‌కప్ షెడ్యూల్ విడుదల!

**దుబాయి:** క్రికెట్ అభిమానులు ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్న ప్రపంచకప్ వన్డే షెడ్యూలును ఐసిసి విడుదలచేసింది. అక్టోబరు ఐదవ తేదీనుంచి 19వరకూ ఈ మ్యాచ్‌లు జరుగుతాయి. అక్టోబరు 8న ఆస్ట్రేలియాతో భారత్ తన తొలిమ్యాచ్ ఆడుతుంది. దేశంలోని పది స్టేడియాల్లో ఈమ్యాచ్‌లు జరుగుతాయి.
మొత్తం 46 రోజులుపాటు మెగా టోర్నీ క్రికెట్ ఫ్యాన్స్‌కు మజా ఇస్తుంది. టోర్నీ మొత్తంభారత్‌లోనే జరుగుతుంది. ప్రపంచకప్‌కు తొలిసారి భారత్ పూర్తిస్థాయిలో ఆతిథ్యం ఇస్తోంది. వరల్డ్‌కప్ షెడ్యూలును బిసిసిఐ తొలుత ఐసిసితో పంచుకుంది. తర్వాత మిగిలిన దేశాలకు పంపించి వారి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నాక ప్రపంచకప్ ఫైనల్ షెడ్యూలును ఐసిసి ప్రకటించింది.ఇ మొత్తం పదిజట్లు పాల్గొనే ఈ మెగా టోర్నీలో ఇప్పటికే 8జట్లు నేరుగా అర్హత సాధించాయి. ప్రస్తుతం జింబాబ్వే వేదికగాజరుగుతున్న క్వాలిఫయర్స్‌లో తొలిరెండు స్థానాల్లో నిలిచిన జట్లు కూడా టోర్నీకి అర్హత సాధిస్తాయి. ఐసిసి విడుదలచేసిన షెడ్యూలుప్రకారం వన్డే వరల్డ్‌కప్ 2019ఫైనల్‌లో ఆడినజట్లమధ్య మ్యాచ్‌తో అక్టోబరు ఐదున ప్రారంభం అవుతుంది.
అక్టోబరు ఐదున డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లండ్ రన్నరప్ జట్టు న్యూజిలాండ్ ఈమ్యాచ్‌లో ఆడతాయి. ఈమ్యాచ్తఓపాటు నవంబరు 19న జరిగే ఫైనల్‌మ్యాచ్‌కు కూడా అహ్మదాబాద్ ఆతిథ్యం ఇస్తోంది. సెమిఫైనల్ మ్యాచ్‌లు ముంబై కోల్‌కత్తా వేదికగాజరుగుతాయి.
టోర్నీ మొత్తంరౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో ఉంటుంది. ఒకజట్టు మిగతా తొమ్మిది టీమ్‌లతో లీగ్‌దశలో తలపడుతుంది.లీగ్‌దశ మ ఉగిసేసరికి టాప్ ఫోర్‌లోనిఇచిన జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. గ్రూప్‌దశలో చివరిమ్యాచ్‌నవంబరు 12న ఇంగ్లండ్, పాకిస్థాన్‌జట్లమధ్య ఉంటుంది. ప్రపంచకప్‌లో మూడు మ్యాచ్లకు హైదరాబాద్ ఉప్పల్‌స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. అక్టోబరు 8న ఆస్ట్రేలియాతో చెన్నై వేదికగా తొలిమ్యాచ్ ద్వారా భారత జట్టు కప్ వేటను ప్రారంభించనుది. చిరకాలప్రత్యర్థి పాకిస్థాన్‌తో అక్టోబరు 15న టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగానే ఈమ్యాచ్‌జరుగుతుంది.




## స్పెషల్ ఒలింపిక్స్‌లో భారత్‌కు 202 పతకాలు

**బెర్లిన్:** స్పెషల్ ఒలింపిక్స్ వరల్డ్‌గేమ్స్‌లో భారత్‌జట్టు ఏకంగా 202 పతకాలతో ముగించింది. వీటిలో 76 స్వర్ణపతకాలు, 75 రజత పతకాలు, 51 కాంస్యపతకాలున్నాయి. బుద్ధిమాంద్యంతోబాధపడుతున్నవారిని ప్రోత్సహించేందుకు స్పెషల్ ఒలింపిక్స్ పేరిట క్రీడలు నిర్వహిస్తారు. ఓవరాల్‌గా భారత్ నుంచి 198 మంది క్రీడాకారులు బరిలోకి దిగారు. ఆంధ్రప్రదేశ్‌నుంచి గుజ్జల అలివేలమ్మ, మహిళల టేబుల్‌టెన్నిస్ డి3 కేటగిరీ సింగిలన్సలోను, డి02 డబుల్స్‌లో స్వర్ణపతకాలుసాధించింది. బ్యాడ్మింటన్ సింగిల్స్ డబ్ల్యు-7కేగిరీలో దూదేకుల షమీలా కాంస్యపతకం సాధించింది.

## ధోనీని కలవడమే నాకు మధురక్షణాలు: యశస్వీజైస్వాల్

**ముంబయి:** టీమిండియా మాజీ కెప్టెన్ ధోనీకి ఉన్న క్రేజ్ ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. కుదిరితే జీవితంలో ఆతడితో ఒక్కసారయినా ఫోటో దిగాలని ఎంతోమంది అభిమానులు కోరుకుంటారు. అభిమానులేకాకుండా చాలామంది యువక్రికెటర్లుకూడా ఇలాగే అనుకుంటారని అన్నాడు. ఐపిఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరపున యశస్వీజైస్వాల్‌కూడా ఈ కోవకే చెందుతాడు. ధోనీని తొలిసారి కలిసినపుడు ప్రత్యేక అనుభూతిని పొందానని, ఆయనను కలవడం తన జీవితంలో ఒక మధుర క్షణమని యశస్వీజైస్వాల్ అన్నారు. ధోనీని కలవడం నాజీవితంలో ఒక గొప్ప మధురక్షణమని ఆయనను అంత దగ్గరనుంచి చూడటం అదే తొలిసారి అన్నాడు. క్రికెట్ షాట్లు ఆడుతూనే ఉండాలని,మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలని చెప్పాడని, మనపై మనకు నమ్మకం ఉండాలన్నాడు. ఇవిసాధారణ విషయాలే అయితే నిజజీవితంలో అమలుచేయడం చాలా కష్టం. చాలా ఓపిక కావాలి. ఏంచేయాలో దానిగురించి మాత్రమే ఆలోచిస్తానని ఇతర విషయాలగురించి పెద్దగా ఆలోచించనని అన్నాడు.

# భారత్ ఆడే వన్డేమ్యాచ్‌లు ఇవే!



**న్యూఢిల్లీ:** ప్రపంచ క్రికెట్ అభిమానుల ఎదురుచూపులకు తెరదించుతూ భారత్ వేదికగాజరగనున్న వన్డే వరల్డ్‌కప్‌షెడ్యూలును ఐసిసి విడుదలచేసింది. ఈమేరకు అక్టోబరు ఐదునుంచి నవంబరు 19వరకూ మెగా టోర్నీ జరగనుంది. పదిజట్లు పాల్గొనే ఈ టోర్నీలో ఒక్కోజట్టు తొమ్మిది టీమ్‌లతో తలపడుతుంది. అక్టోబరు 8న ఆస్ట్రేలియాతో జరిగే మ్యాచ్‌తో టీమిండియా ప్రపంచకప్ వేటనుప్రారంభించనుంది. చెన్నైలోని ఎంఎ చిదంబరం స్టేడియం వేదికగా మ్యాచ్ జరగనుంది. ఇక భారత్ చిరకాలప్రత్యర్థి పాకిస్థాన్‌తో మ్యాచ్ అక్టోబరు 15న జరుగుతుంది. భారత్ ఆడే అన్ని మ్యాచ్లఉ మధ్యాహ్నం రెండు గంటలకుప్రారంభం అవుతాయి. అక్టోబరు 8న ఆస్ట్రేలియాతో చేపాక్ స్టేడియంలోను11న ఆఫ్ఘనిస్థాన్‌తో ఢిల్లీ అరున్‌జైట్లీ స్టేడియంలోను, 15న భారత్ పాకిస్థాన్ మ్యాచ్ అహ్మదాబాద్‌లోను జరుగుతుంది. ఇక 19న బంగ్లాదేశ్‌తో పూణెలోను, 22న న్యూజిలాండ్‌తో ధర్మశాలతోను, 29న ఇంగ్లండ్‌తో లక్నోలోని ఏకనా క్రికెట్‌స్టేడియంలోను, నవంబరు2న క్వాలిఫయర్2 జట్టుతో ముంబయి వాంఖడే స్టేడియంలోను జరుగుతాయి. నవంబరు ఐదున భారత్ దక్షిణాఫ్రికాతో కోల్‌కత్తా ఈడెన్‌గార్డెన్స్‌లో మ్యాచ్ ఆడుతుంది. అలాగే క్వాలిఫయర్‌వన్ టీమ్‌తో చిన్నస్వామిస్టేడియం బెంగళూరులోను జరుగుతుందని బిసిసిఐ వెల్లడించింది.

## పాక్ కెప్టెన్ పుట్టినరోజునే భారత్‌పాక్ మ్యాచ్

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో భారత్ ఆడే మ్యాచ్‌కు ఒక ప్రత్యేకత కూడా ఉంది. అహ్మదాబాద్ మోడీ స్టేడియంలో దాయాదిని ఢీకొట్టేందకు టీమిండియా సిద్ధం అవుతోంది. అక్టోబరు 15వ తేదీ ఈమ్యాచ్‌జరుగుతుంది. అదేరోజు పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ పుట్టినరోజు. ఆరోజుజరిగే మ్యాచ్ ఎలాగైనా గెలిచి తమ కెప్టెన్‌కు బర్త్‌డే గిఫ్ట్ ఇవ్వాలని పాకిస్థాన్ టీమ్ మొత్తం భావిస్తుందనడంలో సందేహంలేదు. దానికితోడు మోడీ స్టేడియం ఎక్కువగా బ్యాటర్లకు పేసర్లకు అనుకూలంగా ఉంటుంది. పాక్‌పేస్ బ్యాటర్‌గురించి ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. షాహీన్ ఆఫ్రిది, నసీమ్‌షా, హారీస్ రవూఫ్ వంటి పేసర్లతో పాక్‌బౌలింగ్‌యూనిట్ బలంగా ఉంది. అహ్మదాబాద్‌లో ఎదుర్కొనడం అంత సులువేమీ కాదు. అహ్మదాబాద్‌లో పాక్‌రికార్డుకూడా మెరుగ్గా ఉంది. ఇక్కడ పాక్‌జట్టు కేవలం ఒకే ఒక్కమ్యాచ్ ఆడింది. 2005 ఏప్రిల్ 12న ఈ మ్యాచ్లఓభారత జట్టు భారీ స్కోరుచేసినా గెలవలేకపోయింది. ఈమ్యాచ్‌ను 48ఓవర్లకు కుదిస్తే భారత్‌తొలుత బ్యాటింగ్ చేసింది. సచిన్ టెండూల్కర్ 123పరుగులుచేసాడు. దీనితో భారత్ జట్టు 315 పరుగులు చేసింది. అయితే పాక్‌జట్టులో టాపార్డర్‌తోపాటు కెప్టెన్ ఇంజమామ్ ఉల్‌హక్ అద్భుతంగా రాణించాడు. అందరూ సమిష్టిగా బ్యాటింగ్‌చేయడంతో ఈ మ్యాచ్‌పాక్ మూడు వికెట్ల తేడాతో గెలిచింది.

# క్వాలిఫయర్ మ్యాచ్‌లకే ఉప్పల్ పరిమితం!

### టీమిండియా మ్యాచ్‌లేకపోవడంపై ఫ్యాన్స్ ఆగ్రహం




**హైదరాబాద్:** ఐసిసివన్డే వరల్డ్‌కప్ పోటీలు పది స్టేడియంలు ఎంపిక చేసినా హైదరాబాద్‌లోని ఉప్పల్‌స్టేడియంలో ఒక్కమ్యాచ్‌ను కూడా ఆడించకపోవడంపై స్థానిక ఫ్యాన్స్ గుర్రుగా ఉన్నారు. హైదరాబాద్ మినహాయించి దేశంలోని అన్ని స్టేడియాల్లో టీమిండియా మ్యాచ్లకు అవకాశాలు కల్పించిన బిసిసిఐ ఉప్పల్‌స్టేడియాన్ని మాత్రం విస్మరించిందిజ. మొత్తం పది స్టేడియాలు ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇస్తున్నాయి. అహ్మదాబాద్, ధర్మశాల, ఢిల్లీ, చెన్నై, లక్నో, పూణె, బెంగళూరు, ముంబయి, కోల్‌కత్తాలుంటే వీటిలో హైదరాబాద్‌మినహా ప్రతిస్టేడియంలో టీమిండియా మ్యాచ్ ఉంది. ఒక్కోస్టేడియంలో నాలుగుమ్యాచ్‌లు జరగుతాయి. కొన్నింటిలో అంతకంటే ఎక్కువే జరగనున్నాయి. హైదరాబాద్‌లోమాత్రంమూడు మ్యాచ్లఏ నిర్వహిస్తారు. అవికూడా క్వాలిఫయర్స్ టీమ్‌తోనే. అక్టోబరు ఐదునుంచి 19వరకూ టోర్నీ జరుగుతున్నది. హైదరాబాద్‌లో అక్టోబరు ఆరున పాకిస్థాన్‌టీమ్ క్వాలిఫయర్‌వన్‌తో తలపుడుతుంది. 12న పాకిస్థాన్ క్వాలిఫయర్2తోను, తొమ్మిదిన న్యూజిలాండ్ జట్టు క్వాలిఫయర్‌వన్‌తోను జరుగుతాయి. ఉప్పల్‌స్టేడియంలోజరిగే మ్యాచ్‌లు కేవలం క్వాలిఫయర్ టీమ్సవే. అనామక మ్యాచ్‌లన్నింటినీ ఉప్పల్‌కు తరలించి కీలకమ్యాచ్‌లు ఇతరస్టేడియంలో ఆడించడంపై బిసిసిఐపై హైదరాబాద్ ఫ్యాన్స్ ధ్వజమెత్తుతున్నారు. మొత్తం 45 లీగ్‌మ్యాచ్‌లు, రెండు సెమీఫైనల్, ఒక ఫైనల్‌మ్యాచ్ ఉంటే హైదరాబాద్‌కుకేవలం మూడు క్వాలిఫయర్‌మ్యాచ్‌లు ఇవ్వడంపై ఫ్యాన్స్ ఆగ్రహంతోఉన్నారు. టీమిండియా ఆడే మ్యాచ్‌లు ఉప్పల్‌కు కేటాయించకపోవడంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అటు మొహాలిస్టేడియంలోమ్యాచ్‌లు లేకపోవడంపై పంజాబ్‌క్రీడామంత్రి గుర్మీత్‌సింగ్ ఆగ్రహం వ్యక్తంచేసారు. రాజకీయంగానే మొహాలిస్టేడియంను విస్మరించారని ఆయన ఆరోపించారు.

# స్వార్థ ప్రయోజనాల కోసమే హిండెన్‌బర్గ్ నివేదిక: అదానీ

**న్యూఢిల్లీ, జూన్ 27:** అదానీ గ్రూప్ సంస్థలపై అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ సంస్థ హిండెన్‌బర్గ్ ఐదు నెలల కిందట వెలువరించిన నివేదిక సంచలనం సృష్టించిన విషయం విదితమే. మోసపూరిత లావాదేవీలు, స్టాక్ ధరల తారుమారు వంటి అవకతవకలకు అదానీ గ్రూప్ సంస్థలు పాల్పడ్డాయంటూ అందులో ఆ సంస్థ ఆరోపించింది. దీంతో అదానీ గ్రూప్ సంస్థల షేర్లు భారీగా పతనం అవ్వడమే కాకుండా రాజకీయంగానూ దుమారం రేగింది. ఈ నేపథ్యంలో హిండెన్‌బర్గ్ నివేదికపై గౌతమ్ అదానీ తాజాగా స్పందించారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం సంస్థ ప్రతిష్ఠను దెబ్బ తీయడానికి తప్పుడు సమాచారాన్ని హిండెన్‌బర్గ్ నివేదించిందని దుయ్యబట్టారు. ఈ మేరకు వాటాదారులకు ఇచ్చిన సందేశంలో పేర్కొన్నారు. 'దేశంలోనే అతిపెద్ద ఫాలో ఆన్ పబ్లిక్ (ఎఫ్‌పిఒ)కు వెళుతున్న వేళ అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ సంస్థ నివేదిక వెలువరించింది. సంస్థను అప్రతిష్ట పాల్జేసేందుకు తప్పుడు, చౌకబారు ఆరోపణలు చేసింది. ఈ నివేదికతో అదానీ గ్రూప్ కంపెనీ స్టాక్ ధరలు ప్రభావితం అయ్యాయి. ఎఫ్‌పిఒను అర్థాంతరంగా ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. ఇన్వెస్టర్లకు సొమ్మును తిరిగిచ్చేశాం. షార్ట్ సెల్లర్ నివేదికతో కంపెనీ అనేక ప్రతికూల పరిణామాలూ ఎదుర్కోవాల్సి వచ్చింది' అని వార్షిక నివేదికలో అదానీ పేర్కొన్నారు. అయితే వ్యక్తిగత ప్రయోజనాల కోసం షార్ట్ సెల్లర్ చేసిన ఆరోపణలను కంపెనీ సమర్థంగా తిప్పికొట్టింది. సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల కమిటీ కూడా గ్రూప్ కంపెనీలు ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని తేల్చింది. కమిటీ సమర్పించిన నివేదిక ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపడానికి దోహదపడింది. కంపెనీ వెల్లడించిన వివరాల్లోగానీ, నియంత్రణ పరమైన లోపాలుగానీ లేవని వెల్లడించిందని అదానీ పేర్కొన్నారు. మరో నెల రోజుల్లో సెబి నివేదికను సమర్పించబోతోందని, ఈ విషయంలోనూ పూర్తి విశ్వాసంతో ఉన్నామని పేర్కొన్నారు. జనవరి 24న హిండెన్‌బర్గ్ నివేదిక వెలువడిన తర్వాత అదానీ గ్రూప్ కంపెనీలు తీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్న విషయం విదితమే. ఆతర్వాత కోలుకున్నప్పటికీ, మును పటి మార్కెట్ విలువను ఇప్పటికీ అందుకోలేకపోయాయి. తాజాగా అదానీ గ్రూప్‌లో భారీగా పెట్టుబడులు పెట్టిన అమెరికాకు చెందిన సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి ఆ దేశ నియంత్రణ సంస్థలు సమాచారాన్ని కోరాయన్న వార్తలతో గత వారం అదానీ గ్రూప్ స్టాక్స్ మరోసారి నష్టాలు చవి చూశాయి.



## జులై 1న హెచ్‌డిఎఫ్‌సి ట్విన్స్ విలీనం

**న్యూఢిల్లీ, జూన్ 27:** ప్రైవేట్ రంగానికి చెందిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో మార్టిగేజ్ సంస్థ హెచ్‌డిఎఫ్‌సి విలీనానికి తేదీ ఖరారైంది. జులై 1 నుంచి ఈ విలీనం అమల్లోకి రానుందని హెచ్‌డిఎఫ్‌సి చైర్మన్ దీపక్ పరేఖ్ తెలిపారు. జూన్ 30న ఇరు సంస్థల బోర్డులు సమావేశమై విలీనానికి ఆమోదం తెలపనున్నట్లు పరేఖ్ తెలిపారు. అలాగే హెచ్‌డిఎఫ్‌సి స్టాక్ డీలిస్టింగ్ ప్రక్రియ జులై 13 నుంచి ప్రారంభమవుతుందని హెచ్‌డిఎఫ్‌సి వైస్ చైర్మన్, సిఇఒ కెకె మిస్త్రీ విలేకరులకు వెల్లడించారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో హెచ్‌డిఎఫ్‌సి విలీనానికి గతేడాది ఏప్రిల్ 4న బీజం పడింది. తర్వాత ఈ విలీనానికి సెబి, సిసిఐ, ఆర్‌బిఐ సహా ఇతర నియంత్రణ సంస్థలు ఆమోదం తెలిపాయి. కార్పొరేట్ చరిత్రలో అతిపెద్ద విలీనం అయిన దీని విలువ 40 బిలియన్ డాలర్లు. విలీన అనంతరం ఇరు సంస్థల ఆస్తుల విలువ రూ.18 లక్షల కోట్లకు చేరనుంది. విలీనం అనంతరం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో హెచ్‌డిఎఫ్‌సికి




41 శాతం వాటా ఉంటుంది. హెచ్‌డి ఎఫ్‌సికి చెందిన ప్రతి 25 షేర్లకు గానూ హెచ్‌డి ఎఫ్‌సి షేర్‌హోల్డర్లకు 42 షేర్లు చొప్పున లభిస్తాయి. విలీన సంస్థ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుగా కొనసాగుతుంది.

## యాక్సిస్ నుంచి నిఫ్టీ ఐటి ఇండెక్స్ ఫండ్

**ముంబై, జూన్ 27:** యాక్సిస్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ తాజాగా నిఫ్టీ ఐటి ఇండెక్స్ ఫండ్‌ను ఆవిష్కరించింది. ఇది జూన్ 27న ప్రారంభమై జులై 11తో ముగుస్తుంది. కనీసం రూ.5వేలు నుంచి ఇందులో ఇన్వెస్ట్ చేయొచ్చని సంస్థ సిఇఒ బి.గోప్‌కుమార్ తెలిపారు. నిఫ్టీ ఐటి టిఆర్ఐ దీనికి ప్రామాణికంగా ఉంటుందని వివరించారు. ఈ ఫండ్ ద్వారా సేకరించే నిధులను ఐటి సూచీలోని స్టాక్స్‌లో దాదాపు అదే నిష్పత్తి కింద ఇన్వెస్ట్ చేయనున్నట్లు చెప్పారు. తదనుగుణంగా ఇందులో సిప్, ఎస్‌టిపి, ఏకమొత్తంగా ఇన్వెస్ట్ చేయొచ్చని చెప్పారు. అన్ని




వ్యాపారాల్లోనూ టెక్నాలజీ కీలకంగా మారుతున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో ఐటి రంగానికి మరింత డిమాండ్ ఉండగలదని, తదనుగుణంగా మరింత మెరుగైన రాబడులు అందుకోవడానికి ఆస్కారం ఉందని గోప్‌కుమార్ తెలిపారు.

## చిన్న సంస్థల కోసం వినూత్న బీమా పథకాలు

**ముంబై, జూన్ 27:** జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ ఐసిఐసిఐ లాంబార్డ్ తాజాగా చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్ఎంఇ) కోసం మూడు వినూత్న బీమా పథకాలను ప్రవేశపెట్టింది. ఎంఎస్ఎంఇ సురక్షా కవచ్ పాలసీ, ప్రాపర్టీ ఆల్ రిస్క్ (పిఎఆర్) పాలసీ, ఐ-సెలెక్ట్ లయబిలిటీ పాలసీ వీటిలో ఉన్నాయి. అంత ర్జాతీయ ఎంఎస్ఎంఇ దినోత్సవం సందర్భంగా వీటిని ప్రవేశ పెట్టినట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజీవ్ మంత్రి తెలిపారు. సురక్షా కవచ్ పాలసీ, విపత్తుల నుంచి వాటిల్లే ఆస్తి నష్టాన్ని భర్తీ చేస్తుందని, ప్రమాదాల వల్ల జరిగే ఆస్తి నష్టాల కోసం పిఎఆర్ కవరేజీ ఉపయోగపడుతుందని వివరించారు. ఆభరణాల వంటి విలువైన వాటికి ఐ-సెలెక్ట్ లయబిలిటీతో అదనపు కవరేజీ పొందవచ్చని పేర్కొన్నారు.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, చివరి వరకు అంతకంతకూ పెరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా బ్యాంకు స్టాక్స్‌కు కొనుగోళ్ల మద్దతు లభించింది. హెచ్‌డిఎఫ్‌సి విలీనం జులై 1 నుంచి అమల్లోకి వస్తుందన్న ప్రకటన దీనికి కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 446.03 పాయింట్లు పుంజుకొని 63,416.03 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 126.20 పాయింట్లు పెరిగి 18,817.40 పాయింట్ల వద్ద నిలిచింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకి, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# వాణిజ్యం

## టాటా టెక్నాలజీస్ ఐపిఒకు లైన్ క్లియర్..

**ముంబై, జూన్ 27:** దాదాపు 20యేళ్ల తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్లోకి టాటా గ్రూప్ తన కంపెనీని ఐపిఒ ఫ్లోటింగ్ కోసం తీసుకొస్తోంది. దీంతో ఈ కంపెనీ షేర్ల కోసం అనేక మంది ఇన్వెస్టర్లు చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. టాటా టెక్నాలజీస్ ఐపిఒకు మార్కెట్ రెగ్యులేటర్ సెబి ఆమోదం తెలపడంతో ఇన్వెస్టర్ల ఎదురుచూపులకు బ్రేక్ పడింది. రెండు దశాబ్దాల తర్వాత టాటా గ్రూప్ నుంచి వస్తున్న మొదటి పబ్లిక్ ఇష్యూ కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ప్రమోటర్లుగా ఉన్న టాటా మోటార్స్ తన 81.13 మిలియన్ షేర్లను, ఆల్ఫా టిసి హోల్డింగ్స్ తన 9.72 మిలియన్ల షేర్లతో పాటు టాటా కేపిటల్‌కు చెందిన 4.86 మిలియన్ల షేర్లను విక్రయిస్తున్నాయి. ఐపిఒ ద్వారా మొత్తం 95.71 మిలియన్ షేర్ల విక్రయం ఒఎఫ్ఎస్ రూపంలో జరుగుతోంది. ఇందులో మెజారిటీ వాటా అంటే 74.69 శాతాన్ని టాటా మోటార్స్ హోల్డ్ చేస్తోంది. ఈ ఐపిఒకు జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, బఫ్ఎ సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. ఇదే సమయంలో సెబి మరో రెండు కంపెనీల ఐపిఒలకు కూడా ఆమోదం తెలిపింది. ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్, గాంధార్ ఆయిల్ రిఫైనరీ లిమిటెడ్ కూడా తమ ఐపిఒలను మార్కెట్లోకి ప్రవేశపెట్టడానికి అనుమతి లభించింది. ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ మార్చిలో సెబీకి డ్రాఫ్ట్ డాక్యుమెంట్లను రీఫైల్ చేసింది. ఈ క్రమంలో తన ఐపిఒ నిధుల సమీకరణ లక్ష్యాన్ని రూ.1,600 కోట్ల నుంచి రూ.1,200 కోట్లకు తగ్గించింది. ఇందులో రూ.750 కోట్ల తాజా




ఇష్యూ ఉంటుండగా, 450 కోట్ల రూపాయలు ఆఫర్ ఫర్ సేల్ ఉంటుందని వెల్లడించింది.

## అధిక పెన్షన్ దరఖాస్తుకు మరోసారి గడువు పెంపు

**న్యూఢిల్లీ, జూన్ 27:** అధిక పెన్షన్ ఎంచుకునేందుకు దరఖాస్తు గడువును రిటైర్‌మెంట్ ఫండ్ బాడీ ఇపిఎఫ్ఒ మరోసారి పొడిగించింది. గతంలో మే 3 నుంచి జూన్ 26 వరకు సమయం ఇవ్వగా, ఇప్పుడు జులై 11 వరకు అవకాశం కల్పించింది. ఇలా జరగడం ఇది రెండోసారి కావడంతో, మరో దఫా పొడిగింపు ఉండకపోవచ్చని భావిస్తున్నారు. అర్హులైన పింఛన్ దారులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వాటిని పరిష్కరించుకునేందుకు 15 రోజుల పాటు చివరి అవకాశం ఇస్తున్నట్లు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్‌గా నిర్ణయించింది. కెవైసి అప్‌డేషన్‌లో సమస్య కారణంగా ఆప్షన్-జాయింట్ ఆప్షన్ ధృవీకరణలో ఇబ్బంది తలెత్తితే ఏమి చేయాలో ఇపిఎఫ్ఒ సంస్థ వెల్లడించింది. అర్హతగల బాధిత పెన్షనర్ పరిష్కారం కోసం వెంటనే ఇపిఎఫ్ఐజిఎంలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపింది. అనంతరం కంప్లైంట్‌కు సంబంధించి రికార్డు నమోదవుతుందని ప్రకటించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14